ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 329, పేజీలు : 12 వెల : 6.50

ఉత్తర ప్రదేశ్‌లో ఐదుగురు సజీవ దహనం 9వ

టిక్‌టాక్ యాప్‌పై అమెరికా నిషేధం

# బాబు సభలో తొక్కిసలాట



బుధవారం కందుకూరు రోడ్‌షోలో తొక్కిసలాట దృశ్యం

## కందుకూరులో అపశ్రుతి

### ప్రాణాలు కోల్పోయిన 8 మంది

### పలువురి పరిస్థితి విషమం

### రోడ్‌షో ప్రాంతంలో మిన్నుముట్టిన ఆక్రందనలు

### బాధిత కుటుంబాలకు రూ. 10లక్షల పరిహారం, చదువు సాయం ప్రకటించిన చంద్రబాబు



**కందుకూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో బుధవారం రాత్రి అపశృతి చోటు చేసుకుంది. చంద్రబాబు సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఒక్కసారిగా జరిగిన తోపులాటలో 7మంది మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరికొందరికి ఊపిరి ఆడకపోవడం నడ్డిరోడ్డుపై అపస్మారక స్థితిలో పడిపోవడంతో పక్కనే ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్నారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే పెద్దఎత్తున జనాలు తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ప్రసంగాన్నివీక్షించే నేపథ్యంలో ఒకరినొకరు తోపులాటలో ఈ దుర్ఘటన జరిగింది. ≫2

# త్వరలోనే కొత్త ఐటి పాలసీ

### యాంకర్ ఐటి కంపెనీలను విశాఖకు తీసుకువస్తాం

### ఫిబ్రవరిలో ఐటి ఇన్సెంటివ్‌ల విడుదలకు చర్యలు

### రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఐటీ పాలసీని తీసుకురానుందని రాష్ట్ర పరిశ్రమల ఐటీమంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 16,17 తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ టెక్ సమ్మిట్ ఏర్పాట్లు తదితర అంశాలపై పల్సస్ గ్రూప్ లిమిటెడ్ సిఇఒ గేదెల శ్రీనుబాబు నేతృత్వంలో బుధవారం ఒక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సామావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఐటీ రంగంలో హైదరాబాద్, బెంగళూరు వంటి నగ ≫2

## సామాజిక పెన్షన్లు ఎందుకు తొలగించారు?

### సిఎం జగన్‌కు పవన్ లేఖ

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సామాజిక పింఛన్లు తొలిగింపు విషయంలో ప్రభుత్వం చెబుతున్న కారణాలు సరిగ్గా లేవని జెఎస్పీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆరోపించారు. సహేతుకంగా లేని కారణాలను పెన్షన్లు తొలిగించడం ఏమీటని? ప్రశ్నించారు. పెన్షన్ మొత్తాన్నిపెంచి మరో పక్క ఈ ఘాతుకానికి పాల్పడతారా! అని ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఆయన లేఖ రాసారు. వృద్ధులు, వితంతువు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ప్రతి నెలా ≫2




బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కలిసి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం జగన్

# 'హోదా' ఇవ్వండి

- ప్రధాని మోడీని కలిసి మళ్లీ విన్నవించిన సిఎం జగన్
- పోలవరం నిర్వాసితులకు డిబిటి ద్వారా నష్టపరిహారం అందజేయండి
- కడప స్టీల్ ప్లాంట్‌కు సహకరించండి

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పనపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు. రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతి తీవ్రంగా దెబ్బతిందని వ్యాఖ్యానించారు. విభజన వలన ఏపీకి కలిగిన నష్టాన్ని, రాష్ట్రం ఆయా రంగాల్లో ఎదు ర్కోంటున్న ఇబ్బందులను ఆయన ప్రధాని నరేంద్ర మోడీకి వివరించారు. ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వడం ద్వారా రాష్ట్ర అభ్యున్నతికి సహకరించాల న్నారు. అనేక సమస్య లకు ప్రత్యేకహోదా శాశ్వత పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తరు వాత వాటి సంఖ్య 26కు చేరిందని, కొత్త మంజూరు చేసిన మూడు వైద్యకళాశాలలతో కలిపి ఇప్పటికి 14 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయ న్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఒక్కొకటి మెడి కల్ కళాశాల వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. ఇప్పటికే అనుమతి లభించిన కాలేజీల నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ఆహార భద్రత, కడప స్టీల్ ప్లాంట్, తెలంగాణా డిస్కంల నుంచి రాష్ట్రానికి చెల్లించాల్సిన ≫10



*Black glass on the vehicle is due to lighting effect. Creative visualization. Terms and condition apply.
**VIJAYAWADA:** VARUN MOTORS: 9885701729 | MITHRA AUTO AGENCY: 8886063544 **ENIKEPADU:** VARUN MOTORS: 9885104222 **KANURU:** SANTOSH AUTO: 7799787944, 7799787956 | 7799787967 **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 9500164999 **NELLORE:** BHARGAVI AUTOMOBILES: 9248788999 | VISHNU CARS: 7995088876 **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి భూపేంద్రయాదవ్‌కు జ్ఞాపికను అందిస్తున్న సిఎం జగన్

## కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అవసరమైన పర్యావరణ అనుమతుల విషయంలో కేంద్రం పరిపూర్ణ సహకారం అందిస్తోందని కేంద్ర అటవీ.పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ తెలిపారు.రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి పర్యావరణ అనుమతుల జాప్యం వలన కలుగుతున్న ఇబ్బందులన్నింటి పరిష్కరిస్తామన్నారు.బుధవారం ఢిల్లీ పర్యటనల్లో భాగంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్‌ను కలుసుకున్నారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం తరఫున సత్కరించి,శ్రీవెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహూకరించారు.కేంద్రమంత్రితో భేటీలో రాష్ట్రంలో సీమ ప్రాంతానికి మంచినీరందించేందుకు, సేద్యపు నీటి కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టుల గురించి వివరించారు.కొన్ని ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతుల గురించి ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు సంబంధించి పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని సీఎం జగన్ కోరారు.కరువుతో అల్లాడే ఈ ప్రాంతానికి మంచి,సాగునీరు అందించడానికి ఈ పథకం అత్యంత కీలకమైందని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న శ్రీశైలం.నాగార్జున సాగర్ రిజర్వాయర్లకు సంబంధించి పలు అంశాలను సీఎం జగన్ కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టుల విషయంలో తెలంగాణా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు.కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్‌బోర్డ్ యొక్క అన్ని ఆపరేషనల్ ప్రోటోకాల్స్‌ను, ఒప్పందాలను,ఆదేశాలను ఉల్లంఘిస్తోందన్నారు. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తనకు కృష్ణానదిపై తనకున్న వాటా హక్కులను కోల్పోవాల్సి వస్తోందని సీఎం జగన్ తెలిపారు. 2021-22,2022-23 సంవత్సరాలలో తెలంగాణా రాష్ట్రం సీజన్ ప్రారంభమైన తొలిరోజు నుంచి అంటే జూన్1వ తేదీ నుంచే విద్యుత్తు ఉత్పత్తికోసం నీటిని వినియోగించడం ప్రారంభించిందని సీఎం జగన్ వివరించారు.,శ్రీశైలం జలాశయంలో కనీస నీటి స్థాయి 834 అడుగుల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, తెలంగాణా ప్రభుత్వం విద్యుత్తు ఉత్పత్తి నీటి విడుదల చేయడంతో పాటు,కెఆర్ఎంబీ ముందు కనీసం ఇండెంట్‌కూడా లేకుండానే,ఏకపక్షంగా నాగార్జునసాగర్, కృష్ణాడెల్టాకు అవసరంలేకున్నప్పటికీ నీటిని విడుదల చేసిందని సీఎం జగన్ తెలిపారు. విద్యుత్తు ఉత్పత్తి కోసం తెలంగాణా ప్రభుత్వం ప్రతి ఏటా 796 అడుగుల వరకు నీటిని దిగువకు విడుదల చేయడం వల్ల శైలం రిజర్వాయరులో కనీస నీటిమట్టం నిర్వహణకు సహకరించడంలేదన్నారు,దీని వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఇబ్బందిని తాను గతంలో కేంద్రం దృష్టిలోకి తీసుకుని వచ్చారు.సీఎం జగన్ చెప్పినవిషయాలనువిన్న కేంద్రమంత్రి భూపేంద్రయాదవ్ మాట్లాడుతూ ఏపీలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు అన్ని విధాలుగా సహకరిస్తామని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సీఎం జగన్‌కు వాగ్దానం చేసారు.గిరి,మైదాన ప్రాంతాల్లో అడవుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి సీఎం జగన్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకునివెళ్లారు.ఆవిషయంలో ఆంధ్రప్రదేశ్ కృషి అభినందనీయ మన్నారు. కేంద్ర మంత్రిని కలుసుకున్న అనంతరం సిఎం జగన్‌ను ఆయనబసలో ఒడిశాముఖ్యమంత్రి కలుసు కున్నారు. ఉభయ రాష్ట్రాల సాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు,పలు సమస్యలపై వారి మధ్య చర్చ జరిగింది.



బుధవారం సాయంత్రం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానంతరం ఆలయం లో చైర్మన్, ఇఒలతో జస్టిస్ చంద్రచూడ్ దంపతులు

## అమ్మవారి సేవలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**తిరుచానూరు,డిసెంబరు 28 ప్రభాతవార్త:** బుధవారం సాయంత్రం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై.చంద్రచూడ్ కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు.వీరికి ఆలయం వద్ద టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి,ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌లు ఘన స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు.ధ్వజస్థంభానికి మొక్కుకున్న అనంతరం జస్టిస్ చంద్రచూడ్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు.అర్చకులు అమ్మవారి శేషవస్త్రంతో సన్మానించి,వేద ఆశీర్వాదం చేశారు.అనంతరం ఆశీర్వాద మండపంలో సిజెఐకి చైర్మన్,ఈఓ అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేసి వస్త్రంతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి వీర్రాజు,టిటిడి సివిఎస్వో నరసింహ కిషోర్,డిప్యూటీ ఈఓ శాంతి,విజిఓ మనోహర్, అదనపు ఎస్పీ కులశేఖర్,డిఎస్పీ మురళీ కృష్ణ, ఆలయ ఏఈఓప్రభాకర్‌రెడ్డి,ఏవిఎస్ఓ శైలేంద్రబాబు, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే కొత్త ఐటి పాలసీ

రాలతో విశాఖ పోటీపడుతోందని చెబుతూ వచ్చే ఏడాది కాలంలో విశాఖ నగరానికి పలు ఐటీ దిగ్గజ కంపెనీలు రాబోతున్నాయని వివరించారు. విశాఖను బీచ్ ఐటీ డెస్టినీగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించుకుని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయలు ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ కంపెనీలకు తెలియజేసే ఉద్దేశంతోనే జనవరి నుంచి ఏప్రిల్ వరకు పలు జాతీయ అంతర్జాతీయ సదసు ్సలతోపాటు గ్లోబల్ టెక్ సదస్సునుకూడా విశాఖలో నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. జనవరి 6, 7, 8 తేదీలలో ఇన్ఫినిటీ ఐటీ సదస్సు జరుగుతుందని ఆయన చెప్పారు. ఫిబ్రవరి మూడు నాలుగు తేదీలలో జి 20 సదుస్సు మార్చి మూడు, నాలుగు తేదీలలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు విశాఖలోనే నిర్వహిస్తున్నామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. ఈ సదస్సు వల్ల విశాఖ నగరం అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందని చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు, గ్లోబల్ టెక్ సమ్మిట్ దార్వరా పెద్దఎత్తున ఐటీ పరిశ్రమలు, భారీ పరిశ్రమలు విశాఖకు వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఒకటి, రెండు నెలల్లో ఇన్ఫోసిస్ కార్యలాపాలు ప్రారంభిస్తుందని ఆమోజాన్ త్వరలోనే విశాఖలో అడుగుపెట్టబోతుందని అలాగే హెచ్ సిఎల్ విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ, గుంటూరులలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిందని ఆయనచెప్పారు. ఐబీఎంనుకూడా విశాఖ తీసుకొచ్చేందుకు చర్యలు జరుపుతున్నామని వివరించారు. ఐటీ రంగానికి చెందిన యాంకర్ యూనిట్లు విశాఖకు వస్తే ఐటీ హబ్‌లుగా పేరొందిన వివిధ నగరాల సరసన విశాఖ కూడా నిలుస్తుందని అమర్నాథ్ చెప్పారు.

వివిధ దేశాలలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులలో 14 శాతం మంది తెలుగు వారే ఉన్నారని ఇందులో తొమ్మిది శాతం మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే కావడం గమనార్హం అని మంత్రి చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సులో కూడా ఫుడ్ ప్రాసెసెఇంగ్ టూరిజం, ఏరోస్పేస్, డిఫెన్స్, తదితర రంగాలకకు చెందిన పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి విశాఖలో ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు తెలియజేస్తామని ఆయన చెప్పారు. కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎంఎస్ఎంఈలతోపాటు ఐటీ ఇన్సెంటివ్‌లను కూడా విడుదల చేస్తామని మంత్రి అమర్నాథ్ ఈ సందర్భంగా చెప్పారు. పల్సస్ గ్రూప్ లిమిటెడ్ సిఇఒ గేదెల శ్రీనుబాబు మాట్లాడుతూ గ్లోబల్ టెక్ సమిట్‌కు సుమారు వేయి మంది ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఈ సమ్మిట్‌కు సంబంధించి ఇప్పటికే భువనేశ్వర్, ఢిల్లీ, హైదరాబాద్‌లో రోడ్ షోలు నిర్వహించామని చెప్పారు. అదేవిధంగా జి 20 దేశాలలో కూడా ఈ సదస్సు ప్రాధాన్యత వివరించి ఐటీ రంగానికి చెందిన పారిశ్రామిక వేత్తలను సదస్సుకు ఆహ్వానించనున్నామని ఆయన చెప్పారు. ప్రతి ఏడాది మన రాష్ట్రంలో 40 నుంచి 50 వేల మంది ఐటీ ప్రొఫెషనల్స్ ఇక్కడ ఉద్యోగాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారని, విశాఖను ఐటీ డెస్టినీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి సఫలీకళ్ళతమైతే ఈ ప్రాంతానికి చెందిన ఐటీ ప్రొఫెషనల్స్‌కు ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయని ఆయన సభ వ్యక్తం చేశారు.

## ముంచేస్తున్న మంచు

### అమెరికాలో 66మంది మృతి

**న్యూయార్క్, డిసెంబర్ 28:** అమెరికాలో మంచు తుఫాన్ విలయం కొనసాగుతోంది. బాంబు సైక్లోన్ ప్రారంభమైనప్పటి నుంచి అత్యంత ప్రతికూల వాతావరణం ఏర్పడటంతో దాదాపు 20 వేల జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయ్యాయి. మంగళవారం ఉదయం వరకు 66 మంది మరణించారు. ఒక్క బఫెలో నగరంలోనే 34మంది చనిపోయారు. బఫెలో నగరం మంచులో కూరుకుపోయింది. దాంతో మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.

## బాబు సభలో తొక్కిసలాట

రాత్రి సమయం కావడంతో ఒక్కసారి చోటు చేసుకున్న తోపులాటలో కొంతమంది మురుగు కాలువలో పడిపోవడం, మరోకొందరు తొక్కిసలాటలో పడిపోవడంతో అగస్మాత్తుగా జరిగిన జరిగిన ఈ సంఘటనతో ఎక్కడ ఏమిజరుగుతుందోనని ప్రజలు బీతిల్లిపోయారు. చంద్రబాబు తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపివేసి జరిగిన సంఘటనపై ఆరాతీసేలోపే ఘోరప్రమాదం చోటుచేసుకుంది. రోడ్‌షోలో ప్రజలు కిక్కిరిసిపోవడంతో జరిగిన ఈ ఘటన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున తరలివచ్చిన



ఆసుపత్రిలో బాధితుల కుటుంబాలను పరామర్శిస్తున్న చంద్రబాబు

టిడిపి శ్రేణులలో జోష్ నింపే చంద్రబాబు పర్యటనలో చోటుచేసుకున్న అపస్మృతితతో పలు కుటుంబాల్లో విషాదం నింపింది. ఊహించని విధంగా ప్రజలు తరలిరావడం రోడ్డుషోకు ఇరు వైపుల ఇరుకైన ప్రాంతం కావడం ఏర్పాటు అవస మేర చేయక పోవడం వంటి కారణాలతోనే జరిగిన ఈ దుర్ఘటనలో ఇంతమంది ప్రాణాలు కోల్పోయారు. రాత్రి సమయం అయినప్పటికి చంద్రబాబును చూసేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలి రావడం జరిగింది. ఒక్కసారిగా జరిగిన ఈ ఘోరప్రమా దంతో రోడ్డు షోలో ఆర్తనాదాలు మిన్నంటాయి. అర్ధగంట సేపు ఎవరు చనిపోయారో, ఎవరు గాయపడ్డారో తెలుసుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేయాల్సి వచ్చింది. కుటుంబసభ్యులను కోల్పోయిన వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. తీవ్రంగా గాయపడిన వారిని వైద్యులు బతికించడానికి డాక్టర్లు ప్రయత్నం చేసినప్పటికి ఆకుటుంబాల్లో విషాదం మిగిలింది. ఆ కుటుంబాల్లో పెద్దదిక్కును కోల్పోవడమే కాకుండా, ఇరువురు మహిళలుకూడా ప్రాణాలుకోల్పోయారు. వైద్యశాలలోచికిత్స పొందుతున్న వారుకూడా అప్పస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన సేవలు అందించడంలో అధికార యంత్రాంగం శ్రమిస్తుంది. ఈ ఘోరప్రమాదాన్ని కన్నులార చూసిన చంద్రబాబుసైతం విషాదవదనంతో బాధితకుటుంబాలను ఆదుకోవడానికి నడుం బిగించారు. బాధిత కటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమేకుండా, అండగా నిలుస్తానన్న చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మృతులకు అంత్యక్రియలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఎనిమిదికి చేరిన మృతులసంఖ్య:**

ఒక్కసారిగా జరిగిన ఈ దుర్ఘటనతో సభాప్రాంగణంలో అందరూ భీతిల్లిపోయ్యారు. ర్యాలీలో తోపులాట జరగడంతో ఈ పరిస్థితి జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. ఈ ఘటనలో గుడ్లూరు మండలం అమ్మవారిపాలెంకు చెందిన చిన్న కొండయ్య, కందుకూరు పట్టణం గుర్రంవారి పాలెంకు చెందిన కాకుమాను రాజా, ఆత్మకూరుకు చెందిన దేవినేని రవీంద్ర, కొండములుసుపాలెంకు చెందిన కలవకూరియానాది, కందుకూరు మండలం ఓగూరుగ్రామానికి చెందిన గడ్డం మధుబాబు, కందుకూరు పట్టణానికి చెందిన పురుషోత్తమ్, ఉలవపాడుకు చెందిన విజయ్‌తో పాటు మరో మహిళ మృతిచెందారు.

**మృతులకు ఒక్కొక్కరికి రూ.10లక్షల పరిహారం:**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన ఒక్కొక్క మృతుల కుటుంబాలకు ఒక్కొరికిక రూ.10లక్షలు చొప్పున చంద్రబాబు పరిహారం ప్రకటించారు.

## తొలగించారు?

ఇచ్చే ఫించన్లును తగ్గించుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పేదలను ఇబ్బందుల పాలు చేసే విధంగా ఉందని లేఖలో ఆరోపించారు.పించన్లు ఎందుకు తొలిగించకూడదో చెప్పాలంటూ సుమారు 4లక్షలు మంది లబ్ధిదారులకు నోటీసు జారీ చేసారు. పేదలైన వృద్ధులు,దివ్యాంగులు,వితంతువులను ఇప్పటి వరకు పొందుతున్న పించన్లకు దూరం చేయడం కోసమే నోటీసులు ఇచ్చారని అర్థం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.నోటీసులో పేర్కొన్న కారణాలు సహేతుకంగా లేవన్నారు. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలంలో కొందరు వృద్ధులకు వేల ఎకరాల భూములు ఉన్నాయని కారణం చూపారన్నారు. అదే కనుక నిజమైతే వృద్ధులకు ఆ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించవల్సి ందిగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

పెనుకొండ ప్రాంతంలో రజక వృత్తిపై ఆధారపడిన రామక్కకు 158 ఇళ్లు ఉన్నాయని నోటీసులో చూపారు.నిజంగా అన్ని ఇళ్లకు ఆమెకు ఉంటే వెంటనే ఆ ఇళ్లు చూపించి ఇళ్ల తాళాలు ఇవ్వండన్నారు.మీ ప్రభుత్వ రికార్డుల ప్రకారం అంతటి ఆస్తి పరులే అయితే ఫించన్ల కోసం కార్యాలయాల చుట్టూ, మీవాలంటీర్ల చుట్టూ ఎందుకు తిరుగుతారు? అని ప్రశ్నించారు.విద్యుత్తు బిల్లు పెరిగిందనో,ఇంటి విస్తీర్ణం ఎక్కువైందనో రద్దు చేయాలని చూడటం విచిత్రంగా ఉందని పవన్ తన లేఖలో పవన్ పేర్కొన్నారు

## వైకుంఠద్వారదర్శనానికి పటిష్ట ఏర్పాట్లు

### పదిరోజులు భక్తులకు సకల సౌకర్యాలు : టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల, డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1, వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలతో బాటు 11వరకు పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. సామాన్య భక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పించేందుకు పటిష్ఠ ఏర్పాట్లుచేస్తున్నామన్నారు.

వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి భక్తులకు కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై బుధవారం సాయంత్రం టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మం, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, విజిఓ బాలిరెడ్డితో కలసి తిరుమలలో క్యూలైన్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, అన్న ప్రసాదం భవనం తదితర వాటిని పరిశీలించారు. జనవరి 1నుంచి 11వరకు తిరుమలకు విచ్చేసే భక్తులకు తాగునీరు, టీ,కాఫీ అన్నప్రసాదాలు విస్తృతంగా పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

జనవరి 1నుంచి 11వ తేదీ వరకు బ్రేక్ దర్శనాల కోసం విఐపిల సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలిపారు. స్వయంగా వచ్చే విఐపిలకు బ్రేక్ దర్శనాలు కల్పిస్తా మన్నారు. సామాన్యభక్తులు తిరుపతి ఆఫ్‌లైన్‌లో టోకెన్లు పొంది వైకుంఠ ద్వార దర్శనానికి రావాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల త్వరితగతిన వైకుంఠద్వార దర్శనం చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. తిరుమలలో టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తు లతో చైర్మన్ సుబ్బారెడ్డి సంభాషించి అభిప్రాయం రాబట్టారు.

### వారం - వర్జ్యం

29-12-2022 గురువారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ

సప్తమి రా.12-04; పూర్వాభాద్ర సా.05-46

వర్జ్యం తె.03-02 ల 04-34

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** సహోద్యోగులతో సఖ్యత ఏర్పడుతుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**వృషభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృథా ఖర్చులను నివారిస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచనలున్నాయి. స్త్రీలకు శుభ యోగం.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** క్రీడాకారులకు, కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రయాణ సూచన.

**తుల:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**వృశ్చికం:** ఊహించని వార్తలు వింటారు. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** శుభ వార్తలు వింటారు. ఆరోగ్యం కుదుట పడుతుంది. వాహన యోగం.

**కుంభం:** విలువైన వస్తువులు కొంటారు. సాహస నిర్ణయాలు అమలు చేస్తారు.

**మీనం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగులకు స్థానచలనం/పదోన్నతి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

ప్రపంచంలో
మొత్తం బాధితులు 66.19 కోట్లు
మరణాలు-66.86 లక్షలు

దేశంలో
తాజా కేసులు - 194
మరణాలు - 1

తెలంగాణలో
తాజా కేసులు- 12
మృతులు -0

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 972762
2nd Prize Rs.7000/- 58789
3rd Prize Rs.3500/-
08981 16970 31288 40806 54018
62394 71662 74179 75376 85143
4th Prize Rs.200/-
0819 1999 2714 3084 4440 5317 8263
9017 9230 9616
5th Prize Rs.100/-
0092 0323 3426 3690 4242 4339 4924
6241 8495 8965
6th Prize Rs.50/-
0006 2002 3132 4887 5928 7497 8760
0240 2099 3222 4959 5976 7549 8808
0508 2194 3401 4967 6267 7562 8857
0540 2234 3409 5054 6392 7769 9006
0610 2251 3542 5102 6534 7907 9231
0619 2316 3850 5108 6555 7931 9555
0814 2352 3870 5384 6562 7970 9599
0865 2562 3880 5534 6688 8025 9797
1467 2626 4061 5570 6692 8177 9933
1597 2729 4159 5587 6698 8192 9951
1692 2794 4319 5623 6699 8251
1717 2845 4420 5652 6778 8652
1755 2906 4709 5684 6938 8707
1838 2916 4784 5792 7169 8721
1929 3087 4864 5871 7296 8726

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 248327
2nd Prize Rs.7000/- 15231
3rd Prize Rs.3500/-
00605 23509 29642 36170 48358
71570 78562 78952 85727 91738
4th Prize Rs.200/-
0573 2436 2964 3301 3496 4957 7465
8609 8673 9849
5th Prize Rs.100/-
0176 0700 1193 1557 3650 3726 3998
4913 6532 7579
6th Prize Rs.50/-
0008 1768 3122 5113 6696 7864 8939
0227 1771 3383 5116 6779 7905 9062
0259 1860 3617 5369 6979 7950 9105
0519 2081 3738 5497 6998 8068 9204
0765 2114 3791 5735 7026 8120 9242
0852 2133 3811 5966 7124 8352 9625
0911 2230 3865 6148 7197 8386 9629
1076 2271 4064 6186 7254 8464 9670
1181 2354 4089 6232 7319 8530 9700
1296 2464 4462 6287 7357 8598 9947
1464 2517 4556 6294 7413 8640
1552 2614 4784 6352 7491 8674
1553 2952 4952 6481 7494 8695
1682 3031 4956 6558 7679 8866
1717 3091 5093 6565 7839 8884

### ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 885431
2nd Prize Rs.7000/- 34019
3rd Prize Rs.3500/-
03890 11540 30281 58000 66190
75073 85028 95180 96792 99867
4th Prize Rs.200/-
1147 1789 3620 4096 4652 4936 7581
8471 9415 9435
5th Prize Rs.100/-
1368 2139 2247 4299 5613 7049 7525
8613 9466 9881
6th Prize Rs.50/-
0089 1263 2354 3360 4931 6193 7982
0130 1275 2395 3601 5074 6244 8068
0188 1459 2450 3746 5337 6258 8519
0291 1596 2578 3756 5355 6303 8597
0330 1620 2584 3974 5409 6394 8645
0345 1630 2642 3993 5421 6481 8906
0488 1654 2889 4074 5501 6631 8999
0565 1692 2911 4266 5536 6660 9260
0602 1834 2933 4282 5594 6683 9301
0771 1868 2986 4321 5659 6924 9439
0870 2054 3180 4325 5665 7471
0974 2128 3192 4406 5763 7482
1040 2171 3224 4422 5797 7889
1135 2188 3285 4428 5809 7907
1225 2352 3342 4697 5930 7948

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 652679
2nd Prize Rs.7000/- 24628
3rd Prize Rs.3500/-
11087 14749 23425 31350 44747
48083 48873 52508 91546 99404
4th Prize Rs.200/-
2593 3791 4522 4738 5064 5965 6351
6644 8748 9865
5th Prize Rs.100/-
0447 1186 5175 5413 6077 6455 6542
9184 9781 9867
6th Prize Rs.50/-
0098 1295 3255 4750 5742 6926 9206
0312 1534 3284 4789 5813 7338 9232
0345 1597 3454 4801 5877 7603 9514
0466 1605 3599 4835 5941 7761 9539
0599 1678 3707 4843 5962 7911 9607
0686 1687 3803 4845 5995 7971 9630
0708 2016 3868 4928 6017 8011 9639
0751 2087 3903 5116 6066 8244 9687
0859 2246 3924 5184 6162 8657 9888
0947 2341 3974 5211 6304 8658 9992
0973 2726 4033 5276 6386 8896
1115 2858 4168 5460 6398 8964
1130 3076 4263 5465 6754 9076
1137 3170 4559 5525 6831 9106
1184 3237 4635 5591 6861 9189

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 184295
2nd Prize Rs.7000/- 71288
3rd Prize Rs.3500/-
13391 19656 28038 31797 36272
43330 71576 83552 88342 98494
4th Prize Rs.200/-
0317 1906 2175 2908 3225 6264 8671
8741 9509 9643
5th Prize Rs.100/-
1605 2873 3367 4862 5049 5617 5824
7203 9247 9729
6th Prize Rs.50/-
0029 1524 3362 4722 6605 7978 8979
0129 1586 3605 4894 6629 8076 9008
0151 1730 3648 4965 6858 8112 9225
0336 1800 3737 5053 6895 8279 9353
0481 1952 3809 5286 6916 8311 9399
0535 2055 3999 5427 6929 8420 9490
0550 2057 4035 5432 7041 8444 9557
0555 2287 4100 5447 7099 8471 9814
0765 2520 4103 5529 7120 8610 9898
0966 2683 4151 5541 7124 8673 9977
0992 2771 4184 5738 7404 8675
1015 2829 4259 5739 7421 8686
1033 2902 4450 5923 7487 8755
1148 3125 4455 6176 7571 8850
1361 3312 4488 6224 7832 8946

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 341584
2nd Prize Rs.7000/- 07724
3rd Prize Rs.3500/-
11190 13391 14727 16448 26789
42393 51199 62983 71024 95511
4th Prize Rs.200/-
0925 1162 1236 1595 1978 4098 4116
6005 6302 7564
5th Prize Rs.100/-
5114 5505 5648 6189 6697 6954 7850
8360 9682 9781
6th Prize Rs.50/-
0073 1655 2856 4659 6370 7976 9097
0386 1825 3153 4877 6717 8015 9183
0667 1968 3274 4884 6850 8034 9314
0724 1971 3483 4973 7036 8092 9325
0833 2036 3846 5318 7137 8236 9506
0941 2123 3895 5563 7376 8320 9645
0957 2218 4001 5605 7386 8512 9719
1053 2285 4079 5677 7414 8551 9810
1141 2322 4177 5814 7589 8565 9883
1281 2386 4222 5842 7620 8571 9919
1487 2416 4315 5930 7625 8578
1534 2433 4338 6022 7756 8649
1555 2539 4412 6140 7889 8872
1590 2762 4421 6154 7911 8935
1646 2801 4609 6291 7968 8950

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 469112
2nd Prize Rs.7000/- 93502
3rd Prize Rs.3500/-
32754 36340 38634 53368 59766
62217 68139 70579 71070 82685
4th Prize Rs.200/-
1283 1928 2537 2652 2811 4724 4920
5103 6423 9416
5th Prize Rs.100/-
0066 0337 1032 1313 4740 6717 6863
6892 6899 7141
6th Prize Rs.50/-
0032 2292 3944 5429 7099 8009 9073
0048 2361 4274 5469 7118 8114 9136
0064 2517 4296 5476 7128 8186 9204
0080 2580 4404 5569 7209 8399 9354
0107 2724 4470 5617 7215 8414 9552
0178 2779 4484 5747 7238 8458 9607
0216 3059 4531 5773 7377 8464 9716
0320 3234 4564 5805 7437 8544 9776
0368 3242 4571 5815 7543 8561 9902
0392 3336 4587 5904 7638 8657 9992
0812 3433 4796 5919 7645 8827
1186 3489 4863 6361 7728 8960
1905 3613 4942 6484 7764 8966
2022 3711 5192 6711 7867 8978
2273 3793 5224 6937 7998 9021

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 217128
2nd Prize Rs.7000/- 08788
3rd Prize Rs.3500/-
00999 03251 21251 25482 35274
43032 70219 77170 87731 98353
4th Prize Rs.200/-
0912 2020 2367 2693 4698 5236 5918
7427 8457 8757
5th Prize Rs.100/-
0396 0485 0895 1411 1689 3831 3876
4556 4745 6159
6th Prize Rs.50/-
0471 1974 2933 4550 5717 7295 9209
0581 1998 3019 4617 5730 7296 9217
0588 2040 3119 4708 5791 7476 9237
0620 2122 3145 4717 5801 7634 9266
0773 2174 3290 4730 6210 7722 9335
0781 2281 3297 4785 6304 7758 9364
0814 2291 3519 4790 6835 8318 9467
0859 2441 3521 4934 6858 8564 9582
0862 2481 3569 5083 7036 8599 9806
0904 2516 3879 5247 7096 8784 9879
1384 2600 4222 5365 7165 8821
1395 2630 4248 5392 7194 8834
1536 2656 4325 5417 7219 8854
1657 2790 4411 5444 7236 8979
1865 2800 4483 5478 7251 9167

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 127709
2nd Prize Rs.7000/- 47406
3rd Prize Rs.3500/-
03091 16418 21261 35925 42854
46160 46179 83753 92544 99527
4th Prize Rs.200/-
3297 5473 6015 6801 6802 7548 7950
8548 8589 9788
5th Prize Rs.100/-
2419 3546 4123 4324 4883 5723 5794
6673 6829 7518
6th Prize Rs.50/-
0122 1690 3026 4577 6412 7715 8960
0470 1743 3123 4629 6554 7915 9058
0476 1818 3192 4681 6561 7935 9251
0483 1885 3278 4687 6620 8001 9340
0520 1970 3502 4991 6641 8132 9502
0556 2008 3689 5022 6706 8217 9816
0562 2184 3704 5054 7023 8277 9856
0580 2211 3924 5190 7034 8291 9888
1029 2235 4074 5495 7122 8302 9948
1101 2247 4303 5522 7199 8448 9956
1323 2344 4330 5736 7257 8509
1343 2374 4384 5893 7466 8797
1365 2641 4449 6025 7546 8812
1592 2655 4485 6074 7593 8821
1677 2903 4529 6119 7656 8877

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 937345
2nd Prize Rs.7000/- 54135
3rd Prize Rs.3500/-
09442 16507 25078 31344 31491
33317 41143 63717 66958 86132
4th Prize Rs.200/-
0649 1916 2802 4034 5200 6700 6951
6985 7765 8112
5th Prize Rs.100/-
1345 2905 3677 4660 4781 5265 6446
6865 9191 9352
6th Prize Rs.50/-
0064 1621 3658 4586 6177 7881 9504
0320 1634 3708 4698 6583 7940 9610
0395 1845 3935 4828 6628 7981 9661
0550 1994 4154 4843 6669 8013 9678
0602 2017 4172 4915 6682 8327 9823
0676 2153 4204 4924 6721 8372 9841
0711 2262 4243 4927 6766 8507 9843
0720 2289 4274 4981 6940 8686 9861
0781 2700 4301 5002 7084 8809 9878
0931 2726 4323 5206 7210 8974 9899
0946 2728 4387 5385 7254 9063
1274 2882 4500 5484 7322 9109
1333 3046 4502 5736 7401 9214
1351 3443 4567 5938 7453 9223
1560 3509 4574 6062 7688 9481

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:28/12/22

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 468576
2nd Prize Rs.7000/- 79821
3rd Prize Rs.3500/-
13960 24137 35213 46262 57594
68406 79618 81336 81923 92635
4th Prize Rs.200/-
0059 1084 1105 2121 2193 3839 5792
8341 9286 9715
5th Prize Rs.100/-
0135 1959 2575 3245 3742 6108 7050
9073 9683 9717
6th Prize Rs.50/-
0119 1508 3737 5303 6380 7426 8702
0310 1650 3904 5370 6438 7490 8832
0314 1716 4006 5423 6459 7588 8868
0382 2243 4012 5467 6507 7593 9005
0384 2370 4100 5476 6511 7667 9117
0517 2645 4205 5608 6541 7872 9167
0736 2663 4457 5711 6726 7930 9212
0759 2741 4530 5749 6768 7957 9346
0885 2797 4542 5777 6866 8153 9628
0974 2897 4563 5867 6877 8240 9774
1008 3032 4599 5880 6934 8278
1116 3114 4885 6075 7011 8308
1137 3135 4998 6127 7132 8496
1314 3163 5139 6218 7255 8563
1315 3419 5299 6292 7379 8592

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 434411
2nd Prize Rs.7000/- 78762
3rd Prize Rs.3500/-
12905 23415 23926 34103 45384
56191 67644 78326 89743 91465
4th Prize Rs.200/-
0490 0603 1719 1738 1903 2655 5025
5218 6193 6497
5th Prize Rs.100/-
1798 3158 4223 4688 5850 5883 6838
6873 8325 8557
6th Prize Rs.50/-
0124 1587 2967 4136 5896 7310 8759
0192 1668 2977 4195 6109 7360 9089
0221 1760 3388 4591 6279 7747 9105
0250 2125 3404 4617 6384 7807 9176
0366 2144 3424 4679 6520 7901 9398
0660 2158 3455 4706 6633 7957 9501
0830 2203 3515 4747 6677 8002 9555
0951 2305 3528 4845 6774 8029 9559
1039 2345 3605 5319 6837 8181 9682
1129 2459 3637 5323 6924 8214 9781
1154 2477 3922 5457 7005 8334
1299 2480 3992 5544 7092 8366
1318 2793 4040 5662 7093 8582
1363 2919 4098 5676 7122 8736
1431 2939 4113 5798 7158 8748

## ఎమ్మెల్యే, పోలీస్ వేధింపులకు తాళలేక
# టిడిపి నేత ఆత్మహత్యాయత్నం
### కావలి ఎమ్మెల్యే నివాసం వద్ద పురుగు మందు సేవించిన టిడిపి నేత, వైద్యశాలకు తరలింపు


డిఎస్పీతో మాట్లాడుతున్న బీద రవిచంద్ర

**కావలి(నెల్లూరు), డిసెంబరు 28 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పోలీసుల వేధింపు లకు తాళలేక బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన తెలుగుయువత నెల్లూరు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు పైడి హర్ష ఎమ్మెల్యే నివాసం వద్ద పురుగు మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం మధ్యాహ్నం తీవ్ర సంచలనం సృష్టించింది. స్థాని కులు గుర్తించి కావలి డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలుసు కున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు హుటాహుటిన వైద్యశాలకు పరుగులు తీశారు. వైద్యశాలలో అపస్మారకస్థితిలో పడి వున్న పైడి హర్షను చూసిన ఆయన తల్లి, భార్య, కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. దీంతో టిడిపి నేతలు ఉద్వేగానికి లోనయ్యారు. కావలి డిఎస్పీ,సిఐలు, ఎస్ఐలు వైద్యశాలకు తరలి వెళ్లారు. పైడి హర్ష పరిస్థితి విషమంగా వుందన్న వైద్యులు చెప్పడంతో నెల్లూరు వైద్యశాలకు తరలించారు. అంబులెన్స్‌లో పోలీసులు ఎక్కడంతో టిడిపి నేతలు మండిపడ్డారు. పోలీసుల అవసరం తమకులేదని అంబులెన్స్ నుంచి దిగిపోవాలని కేకలు వేయడంతో పోలీసులు దిగిపోయారు. నెల్లూరు వైద్యశాల వద్ద పోలీసులు ఓవరాక్షన్ చేస్తే మంచిపద్ధతి కాదని బీద రవిచంద్ర హెచ్చరికలు చేశారు.

**పైడి హర్ష సెల్ఫీ వీడియో...**

ఒక దళితుడుగా రాజకీయాల్లో తిరగడం నేరమా... కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పినట్లు వైఎస్సార్సీలో చేరలేదని తనపై రౌడీషీట్ ఓపెన్ చేయించారని ఆత్మహత్యాయత్నానికి పాల్ప డిన తెలుగు యువత నేత పైడిహర్ష సెల్ఫీ వీడియో తీవ్ర సంచలనం సృష్టించింది. తనను ఆర్థికంగా వేధించి పోలీసుల చేత తన కడుపు కొట్టించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దళిత జాతి ఏకంకావాలని ఆ సెల్ఫీవీడియోలో పిలుపుని చ్చారు. ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు చేసినఅరాచకాలను సెల్ఫీ వీడియోద్వారా పైడి హర్ష బయటపెట్టడంతో తీవ్ర సంచలనం సృష్టించింది.

**పోలీసులు బరి తెగించి ప్రవర్తిస్తున్నారు**

పోలీసులు బరితెగించి ప్రవర్తిస్తున్నారని, మీకు పెళ్లాం, బిడ్డలు వున్నారన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తీవ్ర స్థాయిలో హెచ్చరి కలుచేశారు. అపస్మారక పరిస్థితులలో వైద్యశాలలో వున్న పైడి హర్షను చూసి బీద రవిచంద్ర చలించి పోయారు. పైడి హర్ష వీడియో రికార్డులు పరిశీలిం చడంతో బీద మీడియాతో మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రూరల్ సిఐ రాజేష్, బిట్రగుంట ఎస్ఐ వేధింపులకు తాళలేక, తట్టుకోలేక తెలుగుయువత నేత పైడి హర్ష పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నా నికి పాల్పడటం ఆందోళనకు గురి చేస్తుందన్నారు. హర్ష ప్రాణాలకు ముప్పువాటిల్లితే కావలి ఎమ్మెల్యే, పోలీసులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. వైఎస్సార్సీలో చేరి కండవ వేసుకోకపోతే కాల్చేస్తామని పోలీసులు బెదిరించడం వ్యవస్థకే సిగ్గుచేటన్నారు.ఎంత మంది కాలుస్తారో రావాలని ఆయన పోలీసులకు సవాళ్లు విసిరారు.




## తాత్కాలికం కాదు... ఇకపై శాశ్వతమే!
### తిరుపతి జిల్లా కలెక్టరేట్ భవనాలుగా టిటిడి పద్మావతి నిలయం

**తిరుమల, డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం ఏడుకొండలకు వస్తున్న లక్షలాది మంది భక్తులకు వసతి కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుచానూరు సమీపంలో నిర్మించిన పద్మావతి నిలయం భవనాలు (ప్రస్తుతం తిరుపతి జిల్లా తాత్కాలిక కలెక్టరేట్) రానున్న రోజుల్లో పూర్తిగా జిల్లా కలెక్ట రేట్‌కు అప్పగించనున్నారని సమాచారం. ఇందుకు ఈ భవనాలను సుమారు 100 కోట్ల రూపాయలకు ప్రభుత్వానికి విక్రయించే యోచనలో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ భవనాలను రానున్న రోజుల్లో పక్కాగా ప్రభుత్వానికి టిటిడి అప్పగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. గత ఏడాదిలో రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తరువాత చిత్తూరు జిల్లాను విభజించి కొన్ని మండలాలతో బాటు నెల్లూరుజిల్లాలోని కొన్ని మండలా లను తిరుపతి జిల్లాలో విలీనంచేశారు. గత ఏడాదికిపైగా తిరుపతి జిల్లా పాలన సాగిస్తున్నారు. ఈ భవనాలకు నెల వారీగా అద్దెరూపంలో టిటిడికి చెల్లిస్తోంది. ఇప్పుడు ఏకంగా ఈభవనాలను ప్రభుత్వానికి వంద కోట్లకు అప్పగిం చాలని నిర్ణయించింది. గతంలో రెండేళ్ల క్రిందట టిటిడి భక్తులకు సౌకర్యంగా 75కోట్లతో ఈభవనాలను నిర్మించింది. తొలుత కోవిడ్ 19 పునరావాస కేంద్రంగా నిర్వహించుకోగా ఆ తరువాత జిల్లా కలెక్టరేట్ తాత్కాలిక భవనాలకు అప్ప గించింది. ఇప్పుడు ఈ భవనాలను 100 కోట్లకు ప్రభుత్వా నికి అప్పగించాలని ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

## సిఎం జగన్‌కు శ్రీవారి ఆశీస్సులుండాలి
### ఎమ్మెల్యే కొడాలి నాని



**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అందరికీ మంచిజరగాలని కోరుకున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని తెలిపారు. శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులు జగన్‌పై ఉండాలన్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమ యంలో శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమ ర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపం డితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజ ేశారు. 2023 నూతన సంవత్సర క్యాలండర్, డైరీలు బహుకరించారు.

## హామీలు నేరవేర్చకుండా
# ఓట్లు ఎలా అడగాలి?



బుధవారం గ్రామ వలంటీర్ల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి

**రాపూరు(నెల్లూరు), డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా మరలా ప్రజలను ఓట్లు ఎలా అడగా లని నెల్లూరుజిల్లా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాపూరులోని మద్దెలమడుగు సెంటర్‌లోని తెలుగు గంగ అతిధిగృహంలో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయం కన్వీనర్లు, గ్రామ వాలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి మాట్లా డారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగమైన సోమశిల..స్వర్ణముఖి కెనాల్ పనులు తిరిగి ప్రారంబించి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసిన కాలువ పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిం దన్నారు. మళ్లీ తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రులు, పార్టీ ముఖ్య నాయకులు త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పనులు ప్రారంభించడం జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ఇది నమ్మిన ఈప్రాంత ప్రజలు పెద్దఎత్తున ఓట్లువేసి అధిక మెజారిటీ ఇచ్చారన్నారు. అయితే తనతోపాటు నాయకుల ఇచ్చిన హామీలు మాత్రం అమలు కాలేదన్నారు. తాను ఎన్నిసార్లు దీనిపై నివేదిక సమర్పించినప్పటికి ప్రభుత్వం నుండి స్పందన లేదన్నారు. గ్రామాలలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సమస్య పరిష్కరించాలని అధికారులను కోరితే కేంద్రం నుండి జలజీవన్ మీషన్ నిధులు వస్తాయని వాటితో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చెపుతున్నారన్నారు.

ఈ మాట తాము ప్రజలకు చెపితే కేంద్రం నిధులతో మీరు పనులు చేస్తే మీరు ఎమ్మెల్యేలుగా ఎందుకని ప్రశ్నించే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేవలం ఫించన్‌లకు, పథకాలకు ఓట్లువేసే పరిస్థితివుంటే, గతంలో వున్న ప్రభుత్వం కూడా ఫించన్‌లు ఇచ్చిందని అయితే వారు కొంత తక్కువ ఇచ్చేవారని, మనం కొంత ఎక్కువ ఇస్తున్నామంటూ ఎమ్మెల్యే ఆనం మాట్లాడటంతో సభకు హాజరైన వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలుసైతం ప్రజలందరి మనస్సులలో వున్న మాటా ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి బహాటంగా బయటకు చేప్పారని ఇలా చెప్పటం ఒక్క అనం రామనారాయణ రెడ్డికే సాధ్యమంటూ చర్చించుకున్నారు. నాలుగేళ్ళ ప్రభుత్వంలో మనము ఒక్క ప్రాజెక్టు అయినా కట్టామా, లేక శంకుస్థాపన చేశామా ఇలా వుంటే ప్రజల దగ్గరుకు వెళ్లి మళ్లీ ఓట్లు ఎలా అడగాలి అంటూ ఆనం ఆవేదన వ్యక్తం చేశారు.

## మాంత్రికుని హత్య కేసులో ఆరుగురు అరెస్టు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిపట్టణానికి సమీపంలోని ఉపాధ్యాయ నగర్‌లో ఈనెల 21న జరిగిన మాంత్రికుడు,తాంత్రీకుడు చంద్రయ్య హత్యకేసు మిస్టరిని పోలీసులు వారంలో ఛేదించారు. ఈ కేసులో 6 గురిని అరెస్టు చేసినట్లు బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డివైయస్‌పి విశ్వనాథం తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీకాళహస్తి ఉపాధ్యాయనగర్‌లో ఉంటూ భూత వైద్యుడుగా ప్రస్దిది చెందిన చంద్రయ్య (56)ను ఈ నెల 21న గుర్తుతెలియని వ్యక్తులు కిరాతంగా చంపారని ఆయనతనయుడు చంద్రగిరి రుద్ర టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు.ఈ మేరకుకేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులు చంద్రయ్య పీకను కోయడంతోపాటు, కడుపులో, ఎదరోమ్ములపై పొడిచిచంపి నట్లు గుర్తించా మన్నారు. నిందితులు హరికృష్ణ, సురేష్‌లు వారి కుటుంబ పరిస్థితి బాగా లేకుండా ఇంట్లో కొంత మందికి అనారోగ్యం ఉండడంతో భూత వైద్యుడు చంద్రయ్యాచ్చారివద్దకు వెళ్ళి చంద్రయ్యకు సొమ్ములు చెల్లించి పూజలు చేయించారు. వారి ఇంట్లో ఆరోగ్యం నయంకాబడి మరల అనారోగ్యం రావటం, ఇంట్లోప్రమాదాలు జరుగుతుండటంతో ఇందంతా చంద్రయ్యకు విన్నవించారు. దీంతో చంద్రయ్య ముద్దాయిల వద్ద ఎక్కువ డబ్బులు డిమాండ్ చేసే వారని, ఇవ్వకుంటే వారిని వారి కుటుంబసభ్యులను హతమారుస్తామని బెదిరించటంతో ముందుగా ముద్దాయిలే చంద్రయ్యను చంపాలనుకొన్నారు.సురేష్ హరికృష్ణలు స్నేహితులు శ్రీనివాసులు, గుణశేఖర్, శశికుమార్,మల్లికార్జులకు రూ.2లక్షలు ఇవ్వటానికి ఒప్పందం కుదుర్చుకొని చంద్రయ్య ఆచారిని హత్య చేయించారు. ఈ కేసులో నిందితులు హరికృష్ణ(24),సరేష్ (29),శ్రీనివాసులు(20), గుణ శేఖర్(24), శశికుమార్ (25)మల్లికార్జున్ (48)లనుఆరెస్టు చేసినట్లు వివరించారు.

## సిఎం పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం నేరమా?
### ఎవరో కాల్ చేస్తే వైఎస్సార్సీ నాయకుల దుకాణంపై పగ


మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా ముఖ్యమంత్రికి జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు బహుమతిగా వైఎస్ఆర్సీ మైనారిటీ నాయకులు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ మున్వర్‌కు సంబంధించి కలర్స్ ప్లాజా వస్త్ర దుకాణం ముందు భాగంలో ఉన్న మెట్లు పగులకొట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తపరిచారు. బుధవారం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ మున్వర్, వైఎస్సార్సీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కలర్స్ ప్లాజా వస్త్ర దుకాణాన్ని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికా రులు దొంగల లాగా అర్ధరాత్రులు పగులకొట్టారని తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకుడు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ మున్వర్ వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెంట నడిచినటువంటి వ్యక్తిని ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. ఇటీవల జరిగిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పేద మహిళలకు చీరల పంపిణీ చేసిన పాపానికి మున్సిపల్‌అధికారులు సయ్యద్ మున్వర్ దుకాణాన్ని కూల్చివేయడానికి రావడం మంచి పద్ధతి కాదన్నారు. విషయం తెలుసుకుని వెంటనే నేను మా పార్టీ కార్పొరేటర్లు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు ఇక్కడికి వచ్చి అధికారులను నిలదీస్తే మాకు ఎవరో ఫోన్ చేశారు అని పొంతన లేని సమాధానాలు చెప్పి అక్కడ నుంచి అధికారులు జారుకున్నారని తెలిపారు.

కాలువ పూడికలు తీయాలనుకుంటే అన్ని దుకాణాల ముందు పగులకొట్టాలనే కానీ మున్వర్ దుకాణం ముందే ఎందుకు పగులకొట్టారని ప్రశ్నించారు. పక్కనే 25 అడుగుల రోడ్డులో 7 అంతస్థుల భవనం నిర్మాణం జరుగుతుంటే దాని మీద అనేక ఫిర్యాదులు వస్తే కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కళ్లు మూసుకునిపోయాయా అని తీవ్రంగా ఆరోపించారు. మున్వర్‌కు సంబంధించిన ఈ ఆస్తి ఆక్రమణ కాదని, ప్రభుత్వ ఆస్తి కాదని, చిన్నపాటి లోపం కూడా లేదని వివరించారు. అయితే కేవలం జగనన్న జన్మదిన రోజున కేక్ కట్ చేసి, పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన పాపానికి మంచి బహుమానము మున్సిపల్ అధికారులు ఇచ్చారన్నారు. వీటన్నింటికి కారణంవెనుక నుంచి ఎవరు నడిపిం చారో మీ అందరికి తెలుసునన్నారు.

మా జోలికొచ్చిన అధికారి ఎవ్వరూ కూడా ఇప్పటివరకు బాగుపడలేదని, ప్రశాంతంగా జిల్లా వదిలి వెళ్లలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ కోసం పని చేసిన ఏ నాయకుల మీద, కార్యకర్తల మీద అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మేమందరం రాజన్న భక్తులం, జగనన్న సైనికులం, జగన్మోహన్‌రెడ్డి కోసం ప్రాణాలు సైతం అర్పించేదానికి సిద్ధంగా ఉన్నటువంటి వ్యక్తులమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతి జన్మభూమి కమిటీల మీటింగులో మా మీద కేసులు, కౌన్సిల్ మీటింగ్‌లో కేసులు, అలాగే రౌడీషీట్లు, అన్ని భరించుకుంటే మా కష్టంతో గద్దెనెక్కిన కొంతమంది దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారన్నారు. నెల్లూరు నగరంలో ఏమి జరుగుతుందో తెలుసుకుని పార్టీ కోసం కష్టం చేస్తున్న వారికి అన్యాయం జరగకుండా దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నటువంటి వారి మీద కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని జగనన్నను, జిల్లా పార్టీ పెద్దలను విజ్ఞప్తి చేసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు దామవరపు రాజశేఖర్, ఇంతియాజ్, గోగుల నాగరాజు, నాయకులు మున్వర్, హాజీ తదితరులు పాల్గొన్నారు.


BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్‌ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్‌ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్‌ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అద్దంకి (10-01-23): PX19GOL3404710; ఆదోని (10-01-23): P4J4GOL3479906, 3330469; అక్కయ్యపాలెం జీఎల్ (10-01-23): PI90GOL3437672; అమలాపురం (10-01-23): P5T2GOL3481423, 3481547, 3455399, 3438308, 3481235, 3481123, 3481251, 3481381; అనకాపల్లి (10-01-23): P570GOL3326699, 3390211, 3413769, 3384221; చీరాల (10-01-23): P6R9GOL3456126, 3390251, 3446200, 3382985, 3456223, 3457102, 3463657, 3462192, 3463133; కడప (10-01-23): P583GOL3438613, 3392608; దాబాగార్డెన్స్ జీఎల్ (10-01-23): PI55GOL3445158; ద్వారకానగర్ జీఎల్ (10-01-23): PI52GOL3484262, 3468330, 3319597, 3360809, 3441001, 3449691, 3441144; ఏలూరు (10-01-23): P566GOL3334278, 3334237, 3334319, 3374496, 3355305; గిద్దలూరు (10-01-23): PU35GOL3346669, 3453232, 3445472, 3382891, 3346784, 3445364, 3346850; గుడివాడ (10-01-23): P563GOL3469518, 3447804, 3482213, 3399172, 3342033, 3446360, 3340252, 3342113, 3429439; గూడూర్ (10-01-23): P5N7GOL3446235, 3446013, 3456504; గుంటూర్ (11-01-23): P443GOL3390401, 3353039, 3390207, 3384333, 3490672, 3413524, 3335777, 3408155, 3405479, 3352938, 3354265, 3335789, 3335738, 3352805, 3354331, 3342243, 3335531, 3413622, 3437304, 3437345, 3335800; హెచ్‌బీ కాలనీ జీఎల్ (11-01-23): PI58GOL3429546, 3482346, 3332979; హిందూపూర్ (11-01-23): P4J6GOL3381588, 3332976, 3431654, 3367972; జగ్గయ్యపేట (11-01-23): P6I2GOL3399570; జంగారెడ్డిగూడెం (11-01-23): PU29GOL3339016, 3341612; కాకినాడ (11-01-23): P469GOL3321459; కంచర పాలెం జీఎల్ (11-01-23): PI54GOL3393337, 3482698, 3432585, 3438615, 3471246; కాశీబుగ్గ (11-01-23): P6X9GOL3449313, 3382716, 3418825; కావలి (11-01-23): P6L6GOL3361467, 3347385, 3367719, 3361552, 3368455, 3367785; కొత్తపేట గుంటూరు (11-01-23): P73FGOL3413827, 3389352, 3332945, 3389423; కూర్మన్నపాలెం జీఎల్ (11-01-23): PI57GOL3339640, 3487461, 3383543, 3383788, 3383679, 3366153, 3476158, 3421249, 3444455, 3366558, 3461830, 3432652, 3470709; కర్నూలు (11-01-23): P482GOL3453197, 3454881, 3454781, 3326669, 3372043; మచిలీపట్నం (11-01-23): P5L7GOL3384720, 3404065; మధురవాడ జీఎల్ (11-01-23): PI93GOL3354837, 3352419, 3319907, 3438610, 3468268, 3419931; మార్కాపూర్ (12-01-23): PW03GOL3439386, 3439503, 3439545; మర్రిపాలెం జీఎల్ (12-01-23): PI94GOL3331304, 3355434, 3454603; నంద్యాల (12-01-23): P4J5GOL3321138, 3428748, 3414818, 3396829, 3361215, 3412380, 3404918; నెల్లూరు (12-01-23): P468GOL3400642, 3494366, 3476086, 3438612, 3421492, 3413214, 3438033, 3455850, 3422514, 3458264, 3494602, 3439700, 3461030, 3422554, 3445749, 3374427, 3348507, 3413727, 3422476, 3373829, 3398567, 3420678, 3413155, 3413762, 3422583, 3430562, 3333035, 3361293, 3461410, 3457822, 3460786, 3432098, 3334362, 3348628, 3439893; నెల్లూరు జీఎల్ (12-01-23): P19IGOL3431989, 3489079, 3445769, 3432193, 3358038, 3325347, 3432307, 3428741, 3333421, 3333466; కొత్త గాజువాక జీఎల్ (12-01-23): PI53GOL3455845, 3463116, 3325694; పాత గాజువాక జీఎల్ (12-01-23): PB47GOL3366198, 3324961, 3389955, 3382155, 3439221, 3445262, 3322030, 3383269, 3384970, 3439423; ఒంగోలు (12-01-23): P564GOL3439154; పాలకొల్లు (12-01-23): P6Y1GOL3480582, 3456114; పెద్దవాల్తేర్ జీఎల్ (12-01-23): PI56GOL3445527, 3488796, 3367122, 3365213, 3390159, 3481422, 3340144, 3482730, 3421270, 3470512; పెందుర్తి జీఎల్ (12-01-23): PI92GOL3456129, 3335707, 3330703, 3359122, 3479635, 3321750, 3334710, 3491618, 3448991, 3429223, 3354570, 3420618, 3351571, 3397155, 3325273, 3431573, 3480671, 3385431, 3359901, 3432370, 3436685, 3333076, 3441024; పిడుగురాళ్ల (12-01-23): PT59GOL3464075; పిలేరు (12-01-23): P6U9GOL3339742, 3330329; రైల్వే కోడూరు (13-01-23): PW04GOL3342174, 3342430, 3420968, 3342504, 3331165, 3420173, 3420426, 3342322, 3338606, 3341939; రాజమండ్రి (13-01-23): P467GOL3339480, 3406437, 3383083; రాజం (13-01-23): PU36GOL3429356, 3429212, 3368693; రాజంపేట (13-01-23): PT66GOL3445279, 3347645, 3438088; రవీంద్ర నగర్ జీఎల్ (13-01-23): PI95GOL3335169, 3488019, 3414677, 3476273, 3444957, 3372570, 3386447, 3439337, 3481130, 3483799, 3482955; రాయచోటి (13-01-23): P6Y3GOL3338285, 3338700, 3332724, 3331299, 3333533, 3438969, 3358895, 3374100, 3373219, 3422054, 3373165, 3331251, 3338506, 3338553; శ్రీకాకుళం (13-01-23): P525GOL3354942; శ్రీకాళహస్తి (13-01-23): PX96GOL3354659, 3431322, 3489058; శృంగవరపు కోట (13-01-23): P25WGOL3383173; సూళ్లూరుపేట (13-01-23): PT47GOL3334527, 3326871, 3398511; తాడిపత్రి (13-01-23): P6F5GOL3445342, 3398064, 3398161, 3445757, 3329967, 3385688, 3411769; తణుకు (13-01-23): P6I4GOL3406824, 3331028, 3353043, 3405682, 3470353; తెనాలి (13-01-23): P5L0GOL3437484, 3405576, 3428558, 3405536, 3405690, 3405650; తిరుపతి (16-01-23): P442GOL3398212, 3382096, 3438690, 3453873, 3382040, 3453775; తుని (16-01-23): P6I3GOL3341447; విజయవాడ (16-01-23): P409GOL3428613, 3405027, 3326309, 3399045, 3366154; విజయవాడ అడిషనల్ (16-01-23): PA76GOL3420645, 3431357, 3321466, 3431601, 3445709; వైజాగ్ (16-01-23): P408GOL3384371, 3384553, 3327065, 3397620, 3432091, 3419261, 3322297, 3445189, 3463168, 3412532, 3463240, 3397942, 3422070, 3338352, 3463065, 3463131, 3362013, 3441242, 3445103, 3412439, 3384633, 3384447, 3440310, 3391083, 3444868, 3362575, 3428719, 3455135, 3397380, 3475723, 3412928, 3441410, 3338098, 3340368, 3391625, 3334342, 3480692, 3455411, 3390885, 3382951, 3464429, 3412914, 3490312, 3397575; వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (16-01-23): PB91GOL3431166, 3334173, 3398552, 3398492, 3468218; విజయనగరం (16-01-23): P470GOL3492184, 3368083, 3492425, 3322879, 3436749, 3493526, 3471433, 3404870, 3406389, 3483319, 3325314, 3456356, 3321889, 3456151, 3358526, 3416197

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మనిషి ఎదగడానికి ఇరవైయేళ్ళుగాని ఇంకాఎక్కువగాని పడుతుంది. అతనిని నాశనం చేయడానికి 20 సెంకడ్ల యుద్ధం చాలు.

-కింగ్ బడోయిన్

## వణుకుతున్న అగ్రరాజ్యం!


తమలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లంటా అన్నట్టుగా ఉంది ప్రకృతి వ్యవహరిస్తున్న తీరు. పర్యావరణానికి మానవుడు ఎంతగా కీడు చేస్తున్నాడో అంతకు వందరెట్లకుపైగా మానవజాతిపై ప్రకృతి విరుచుకుపడుతున్నది. నానాబీభత్సం చేస్తూ వందల, వేలాది ప్రాణాలతోసహా కోట్లాది రూపాయల ఆస్తులకు నష్టాన్ని కలిగిస్తున్నది. అభివృద్ధి పేరుతో మానవుడు వాతావరణానికి చేస్తున్న కీడు తిరిగి మానవజాతి జీవనానికే విఘాతం కలిగిస్తున్నది.పరిస్థితి ఇంత ప్రమాదకరంగా మారుతున్నా పర్యావరణం పేరుతో శాస్త్రజ్ఞులు ఎన్నివిజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకునేవారే కరవైపోయారు. పర్యావరణ పరిరక్షణకు ఏదో నామమాత్రపు సమావేశాలు, సభలు పెట్టి తీర్మానాలు చేసి చేతులు దులుపుకుంటున్న ఫలితంగా విపత్తుల మీద విపత్తులు మానవజాతిపై దాడిచేస్తున్నాయి. అగ్రరాజ్యంగా విర్రవీగే అమెరికా ప్రస్తుతం బాంబ్‌సైక్లోన్ చేస్తున్న బీభత్సంతో చిగురుటాకులా వణికిపోతున్నది. ప్రధానంగా ఉత్తర అమెరికాలో వేగంగా వీచే చలిగాలులు, భారీగా మంచు కురియడంతో రహదారులు, భవనాలు, కాలనీలకు కాలనీలే మంచులో కూరుకుపోయాయి. జనం ఎటూ కదలలేని పరిస్థితుల్లో నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాల్లో రహదారులపైకి వెళ్లినవారు మంచులో కూరుకుపోయి మరణిస్తున్నారు. మంగళవారం వరకు అరవైఆరు మంది మరణించినట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. కెనడాలోనూ తుఫాన్ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. రహదారులపై వాహనాలు కూడా కన్పించనంతగా మంచుకురుస్తుంది. ఈ మంచుకుప్పల కింద మరెంత మంది సమాధి అయ్యారో తెలియని అయోమయపరిస్థితి. అమెరికాలోని అధిక ప్రాంతాల్లో మైనస్ డిగ్రీలు నమోదవుతున్నాయి. మైనస్ నలభై డిగ్రీల కన్నా తక్కువ ఉష్ణోగ్రత నమోదు కావడంతో ఐదు నిమిషాలు కూడా బయట ఉండలేని పరిస్థితి. కొన్ని మియామిలో, నష్లవ్ తదితర ప్రాంతాల్లో మైనస్ యాభైరెండు డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. మరొకపక్క గంటకు డెబ్భైఒక్కమైళ్ల వేగంతో చలి గాలులు వీయడంతో వాతావరణం బీభత్సంగా తయారైంది. న్యూయార్క్‌లోని స్పైడర్‌లో యాభైఆరు అంగుళాలు, వాటర్‌టౌన్‌లో ముప్పైనాలుగు అంగుళాలు మంచుకురి సినట్లు నమోదు అయింది. పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఎనిమిది అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అమెరికాలోని పది రాష్ట్రాలకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేశారు. దాదాపు ఇరవై కోట్ల మందిపై సైక్లోన్ ప్రభావం ఉందని అధికారవర్గాలే చెబుతున్నాయి. అధికశాతం విమాన సర్వీసులు రద్దు చేశారు. ఏయిర్ పోర్టులు మూసి వేశారు. కొన్ని ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లు పద్దెనిమిది అడుగులు మంచుతో కూరుకుపోవడంతో కరెంట్ సరఫరా నిలిపివేశారు. విద్యుత్ సరఫరా లేక లక్షలాది మంది చీకట్లో మగ్గుతున్నారు. బాంబ్‌సైక్లోన్ అమెరికాపై విరుచు కుపడడం ఇది మొదటిసారి కాదు చివరిది కూడా కాకపో వచ్చు. ఎప్పటి నుంచో ఈ మంచు తుఫాన్‌లు దాడికి అమెరికా గురవుతున్నా 1980లో అంచనాలకు మించి విపరీతంగా మంచు కురవడం, గాలులు వీయడంతో బాంబ్‌సైక్లోన్ పేరు పెట్టారు. 1988, 1993, 1996, 2016 ఇలా ఎన్నోసార్లు ఈ బాంబ్‌సైక్లోన్ విరుచుకు పడుతూనే ఉంది. ఇవేకాదు ఎన్నో తుఫాన్‌లు హరికేన్లు సృష్టించిన బీభత్సం అంతా ఇంతాకాదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరిన్ని బాంబ్‌సైక్లోన్లు విరుచుకుపడే అవకాశం ఉందని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. వాతావరణంలో వస్తున్నమార్పుల కారణంగా మొత్తం ప్రపంచమే రాబోయే రోజుల్లో విపత్కర పరిస్థితులు ఎదుర్కోబోతుందని వారు అంచనా వేస్తున్నారు. ఈ యేడాది కూడా గత వేసవిలో భారత్‌లో కూడా తీవ్రమైన ఎండలతో అతలాకుతలమైన విషయం గుర్తు చేస్తున్నారు. రాబోయే వేసవి మరింత తీవ్రంగా ఉండవచ్చునని హెచ్చరిస్తున్నారు. వీటన్నింటికి కారణం మానవుడు పర్యావరణం పట్ల వ్యవహరిస్తున్న తీరేననే విషయం కాదనలేని వాస్తవం. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రపంచ నేతలు అంతర్జాతీయ సదస్సుల్లో చర్చోపచర్చలు చేయడం, ప్రకటనలతో కాలం గడుపుతున్నారే తప్ప ఆచరణకు వచ్చేసరికి ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీనివల్ల అటు వాతావరణంలోనూ, భూమి అంతర్భాగంలోనూ ఎన్నోమార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా భూతాపం పెరగుదల కారణంగా యేడాదియేడాదికి వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దానిఫలితంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. ఎప్పుడు వర్షాలు వస్తాయో? ఎక్కడ భారీ వర్షాలు కురుస్తాయో? ఎక్కడ కుంభవృష్టో చెప్పలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. సాధారణ వర్షపాతం ఇరవై నుండి ముప్పై మిల్లీమీటర్లు ఉంటే ఇప్పుడు గరిష్టంగా కొన్ని ప్రాంతాల్లో నాలుగైదు గంటల్లో పదిహేను నుంచి ముప్పై సెంటీ మీటర్ల వరకు వర్షపాతం నమోదు అయ్యేలా వాతావరణం వికటించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా పట్టణాలు, ఎన్నో నగరాలు వరదముంపునకు గురవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు మాటలతో కాకుండా త్రికరణ శుద్ధిగా పటిష్టమైన కార్యాచరణతో అడుగులు వేయాల్సిన తరుణమిది. ఈ బాధ్యతను పాలకులపైనే వదలకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రపంచాధినేతలు అందరూ కలిసి కట్టుగా నడుం కట్టకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది.

ప్రపంచంలోని అన్ని మతాల వారూ తమ ఉమ్మడి లక్ష్యమైన శాంతికోసం ఏకమైతే, మనం కోల్పోయేది పక్షపాత వైఖరే తప్ప మరేదీకాదు.



ఎల్.ఎం.సింఘ్వి

కవులూ, రచయితలూ బతికినంత కాలం చచ్చినట్లు పడుండి, చనిపోయిన తర్వాత బతకడం ప్రారంభిస్తారు.



ముని మాణిక్యం

## ప్రజావాక్కు

### విద్యార్థులకు నాసిరకం బియ్యం సరఫరా

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నెలకుసరిపడా ప్రభుత్వం బియ్యం పౌర సరఫరాశాఖ ద్వారా సరఫరా చేస్తుంది. జయశంకర్ జిల్లాలో మాత్రండిసెంబర్‌నెలలో ప్రభుత్వపాఠశాలలకు వచ్చిన బియ్యం నాసిరకంగా ఉండి ముక్కవాసన వస్తున్నాయి. కొన్ని బియ్యం బస్తాలలో తెల్లపురుగులు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. పేద, బడుగు, బలహీన విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్నిఅందించాలని లక్ష్యంతో మధ్యాహ్నభోజనాన్ని ప్రవేశపెట్టారు.పౌరసరఫరాశాఖ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం నాసిరకంగాఉండడంతో విద్యార్థులు అన్నాన్నితినకుండాపడవేసి మార్చుకుంటున్నారు. ఇప్పటికైనా పౌరసరఫరాలశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన, రుచికరమైన తెలుపు రంగులో ఉండే బియ్యాన్ని సరఫరా చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పరిశ్రమల్లో భద్రతా లోపాలు

పరిశ్రమలలో భద్రతా లోపాలు కార్మికుల పాలిట శాపంగా మారుతున్నాయి. భద్రతాప్రమాణాలను గాలికొదిలేసి పరిశ్రమలు నడుపుతున్న యాజమాన్యంపై ప్రభుత్వాలెలాంటి నిఘా, నియంత్రణ వ్యవస్థ నెలకొల్పకపోగా,వారిపై ఎలాంటి క్రమశిక్షణాచర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం. యాజమాన్యాల నిర్లక్ష్యంతో చోటు చేసుకుంటున్న అగ్నిప్రమాదాలు, పేలుళ్లు ఉద్యోగులతోపాటు పరిసర ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.ప్రమాదాలు జరిగినప్పుడల్లా తాత్కాలికంగా అధికారులు హంగామా చేయడం, హడావిడిగా కమిటీలు వేయడం, మొక్కుబడి ఎంక్వయిరీలు చేయడం, తర్వాత ఆ నివేదికలను బుట్టదాఖలు చేయడం నిత్యకృత్యమైపోయింది.ఇప్పటికైనా కర్మాగారాల,అగ్నిమాపకాధికారులు స్పందించిపరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమల భద్రతా చట్టం మరింత పకడ్బందీగా అమలు చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కేంద్ర పథకాలకు గ్రహణం!

రాష్ట్రప్రభుత్వం తన వాటాగా సమకూర్చవలసిన నిధులు విడుదల చేయకపోవడంతో పలు కేంద్ర అభివృద్ధి పథకాలు రాష్ట్రంలో అమలు కాని దుస్థితి నెలకొంది. తాజాగా కేంద్రం 70 శాతం నిధులు సమకూర్చే సాగునీటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 శాతం నిధులు ఇవ్వకపోవడంతో కేంద్రం ఆప్రతిపాదిత సాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడం లేదన్న వార్త చాలా బాధ కలిగిస్తున్నది. రాష్ట్ర జనాభాలో 70 శాతం మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవసాయరంగం మీద ఆధారపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వఆర్థిక పరిస్థితికి వ్యవసాయ రంగమే కీలకం. అలాంటి కీలక రంగంపై నిధులు వెచ్చించకుండాఉదాసీనంగా ఉండటంపాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతున్నది. రానున్న కాలంలో ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్ర భవిష్యత్తు మరింత అంధకారమే.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### వైద్యం అందుబాటులో ఉండాలి

ప్రసవం కోసం నరకయాతన అనుభవించి తల్లీబిడ్డ మృతి చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకోవడం బాధాకరం.డాక్టర్లు, వైద్యసదుపాయాలు లేక 180 కిలోమీటర్లు అంబులెన్స్‌లోనేప్రయాణించి మృత్యువాతపడటం విషాదకరం. స్థానిక ఆస్పత్రుల్లో మెరుగైన సదుపాయాలు లేక మూడు దావఖానాలకు తిప్పినఘటన ప్రభుత్వఆస్పత్రుల నిర్వహణపై సర్వత్ర విమర్శలకు దారితీస్తుంది. దాదాపు మూడు నుంచి నాలుగు గంటలు ప్రయాణించి నరకయాతనతో ప్రసవించి బిడ్డకు జన్మనిచ్చి ఆమె ఆ తర్వాత పసిగుడ్డు మరణించడం వారి కుటుంబంలోతీవ్రశోకం మిగిల్చింది.ఇలాంటిసంఘటనలు మారుమూల ప్రాంతాల్లో ఎక్కడా జరగకుండా ప్రభుత్వం24గంటల వైద్యం, డాక్టర్లు, నర్సులను తప్పకుండా అందుబాటులో ఉంచాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకు విజయవాడ,విశాఖపట్నంలో లోకాయుక్తజోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిసంవత్సర కాలం గడచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి స్పందన లేదు. మూడు రాజధానులు,పాలనవికేంద్రీకరణతోనే అభివృద్ధిసాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయాలి.

-జి.రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

### వసతులు కల్పించాలి

పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులు ఉన్నా అవి అందుబాటులోకి రాకనిరుపయోగంగా ఉంటున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అన్ని వసతులతో నిర్మించినప్రయాణికులు వేచిఉండే గది,మరుగుదొడ్లు 24 గంటలు తాళాల వేసి ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.రైలు ఆలస్యమైతే గంటల కొద్దీఎదురుచూసేందుకు వృద్ధులు,మహిళలు,పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

-ఎం.రాఘవేంద్ర, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# న్యాయ విచారణే సరైన పరిష్కారం..

అత్యంత దురదృష్టకర సంఘటనను సిట్టింగ్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించడం సరైందనే నిర్ణయానికి రెండుప్రభుత్వాలు రాకపోవడానికి కారణమే మిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరంఉంది.లేనిపక్షంలో రెండు ప్రభుత్వాలు అధికార దుర్వినియోగంతో ఈ ఎమ్మెల్యేల ఎరకేసులో ఎదుటివారిని దోషులుగా మార్చి తామునిర్దోషులంటూ ప్రజలకు చెప్పుకోవడానికిచేసేఎత్తుగడగా భావించకతప్పదు.ఈ అతిసంవేదనా శీలవాతావరణంలో దేశ సర్వోన్నత న్యాయస్థానమే సుమోటోగా ఈ కేసుపై న్యాయవిచారణ జరిపి దోషులనుకఠినంగా శిక్షించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ నాలుగో మూలస్తంభమైన మీడియా తగిన చొరవతో ఈ ప్రజాభిష్టాన్ని ఈదేశ సర్వోన్నత న్యాయస్థానానికి చేరవేసి ఎమ్మెల్యేల ఎరకేసు పరిష్కారానికి కృషి చేయాలి.



నీలం సంపత్

యూనిటరీ, ఫెడరల్ లక్షణాలు కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధమైన తమ అధికార పరిధులకు లోబడి భారత యూనియన్‌లో ఏ రాష్ట్రంలో జరిగిన నేరాలపైనైనా రాష్ట్ర లేదా కేంద్ర నేర విచారణ సంస్థల చేత విచారణ జరిపే వెసులుబాటు ఉంటుంది.ఈనేపథ్యంలో మనదేశంలో గత 75సంవత్సరాల కాలంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన అనేక ఆర్థికనేరాలు, కుంభకోణాలపై ఆయా రాష్ట్రాల పోలీసుశాఖలు సమగ్ర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు చేసిన సంఘటనలు కోకొల్లలు. అదే విధంగా కొన్ని ప్రత్యేకమైన కేసులను కేంద్రప్రభుత్వ ఆధ్వర్యాన పనిచేస్తున్న సి.బి.ఐకి అప్పగించినప్పుడు నిష్పాక్షిక విచారణతో నేరాల మూలాలలోకి వెళ్లి నేర విచారణను పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వాధినేతలను సైతం నేరస్తులుగా రుజువు చేసి వారికి శిక్షపడేలా చేసిన సంఘటనలూ ఉన్నాయని చరిత్ర చెబుతోంది.భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయపార్టీ నేతృత్వంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు జరిగినంతకాలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలకాస్కారమే లేకుండేదేననే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఎప్పుడైతే జాతీయ రాజకీయపార్టీలకు ప్రత్యామ్నాయంగా వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాల ఏర్పాటు మొదలై కేంద్రంలోనూ సంకీర్ణాల యుగం ప్రారంభమైందో అప్పటి నుండి కేంద్రం ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా రాష్ట్రాల అధికారాలను హరిస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నదీ జలాల పంపిణీ వివాదాలు, సరిహద్దుల వివాదాలు, రాష్ట్రాల జిఎస్టీ వాటాను రాష్ట్రాలకు కేటాయించడం లేదనే వాదనలతోపాటు ఇంకా జాతీయస్థాయి ప్రాజెక్టులతోపాటు వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయించడం లేదనే ఆరోపణలూ షరామామూలుగా వినపడుతున్నాయి. 2014 కన్నా ముందు ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆ తర్వాత కేంద్రంలో ఏర్పాటైన ప్రభుత్వం తమ పార్టీ అధికారంలో లేని రాష్ట్రాల అభివృద్ధికి ఏమాత్రం సహకరించకుండా పూర్తిస్థాయి వివక్షతో కక్షపూరితంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వైనం బహిరంగ రహస్యమే. మరోవైపు రాష్ట్రాలు కూడా కేంద్ర నిధులను దారిమళ్లిస్తూ క్రిమినల్ చర్యలకు పూనుకుంటున్నాయనే అభియోగాలలోనూ తోసిరాజనలేం. యూనిటరీ, ఫెడరల్ స్ఫూర్తే ఆరో ప్రాణంగా కొనసాగాల్సిన పాలనకు దిక్సూచిగా రాజ్యాంగమే స్వయంగా కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను తయారు చేయడం గమనార్హం. వాటిని త్రికరణ శుద్ధిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాటించాల్సిందేనని ఆదేశించినా రాజ్యాంగ మౌలిక సూత్రాలకు తిలోదకాలిస్తూ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఆరోపణలూ, ప్రత్యారోపణలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలం వెల్లబుచ్చుతూ ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని బుద్ధిజీవులనుకుంటున్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ క్రీడలో నష్టపోతున్నది మాత్రం ఖచ్చితంగా ప్రజలేనని చెప్పకతప్పదు. రాజ్యాంగవ్యవస్థల్లో భాగంగా పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన సంస్థగా నేర పరిశోధన, నేర విచారణ బాధ్యతను నిర్వర్తించాల్సిన సి.బి.ఐతోపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఐ.టి విభాగాలు కేంద్రప్రభుత్వ కనుసన్నల్లో వ్యవహరిస్తాయనే విమర్శలను ఆది నుండీ ఎదుర్కొంటున్నప్పటికీ 2014 తర్వాత సదరు దర్యాప్తు ఏజెన్సీలు కేంద్రప్రభుత్వ కనుసన్నల్లో వారి ఆదేశాలతో వారి





రాజకీయ శత్రువులపై వేల సంఖ్యలో కేసులను నమోదు చేసి వేధిస్తున్నాయనే ఆరోపణలూ వెల్లువెత్తుతున్నాయి. 95 శాతం ఈడి కేసులు దేశంలోని ప్రతిపక్ష పార్టీల నేతలపైనే నమోదు కావడం దిగ్భ్రాంతి గొలుపుతోంది. అయితే వేల సంఖ్యలో కేసులు నమోదు చేసినా పదుల సంఖ్యలో కూడా నేర నిర్ధారణ జరిపి శిక్షలు వేయించలేకపోవడాన్ని బట్టి సదరు నేరారోపణలన్నీ కుట్రపూరితాలేననే ప్రతిపక్ష పార్టీల భావనకు బలం చేకూరుతుంది. దీనికి బలాన్ని చేకూర్చే విధంగా పై చట్టాల ఉల్లంఘనకు సంబంధించి ఎన్ని కేసులున్నా అధికారపార్టీలో చేరిన మరుక్షణమే అన్ని కేసులపై విచారణ ఆటోమెటిక్‌గా సద్దుమణగడం విస్మయాన్ని కలిగిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో దుబ్బాక, హుజురాబాద్, శాసన సభ ఉప ఎన్నికల తర్వాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్యసంబంధాలు ఉప్పూనిప్పుగా మారడం గమనార్హం. ఈ నేపథ్యంలో మునుగోడు ఉప ఎన్నికకు ముందు మొయినాబాద్ ఫాంహౌస్‌లో నలుగురు తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల కొనుగోలుకు ఎర వేసి తెలంగాణ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర చేసినారనే అభియోగంపై ముగ్గురువ్యక్తుల అరెస్టు బహిరంగ రహస్యమే. ఈ పరిణామాన్ని ఎంతో సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అత్యంత సమర్థులైన పోలీసు అధికారులచే సిట్‌ని ఏర్పాటు చేసి దర్యాప్తుని ప్రారంభించింది. ఈ సిట్ దర్యాప్తులో సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వాధినేత జోక్యం చేసుకుంటూ విచారణ తాలూకు ఆడియోలు, వీడియోలను దేశవ్యాప్తంగా లీకులు చేయడం దర్యాప్తు తాలూకు ప్రాథమిక నియమాల ఉల్లంఘనగా భావించి తమకు న్యాయం జరగాలంటే ఎమ్మెల్యేల ఎర కేసుని సి.బి.ఐ చేత విచారణకు ఆదేశించాలని ముద్దాయిలు చేసిన విజ్ఞప్తితోపాటు, సదరు కేసులో ఏ సంబంధం లేకున్నా తమ పార్టీపెద్దలను అందులో ఇరికించి తమపై తమ పార్టీపై బురద జల్లుతున్నారనే సాకుతో బిజెపి నాయకులు సైతం సిట్‌ని రద్దు చేసి సిబిఐ చేత విచారణ జరిపించాలని హైకోర్టుని ఆశ్రయించగా వారి అభ్యర్థనను అంగీకరిస్తూ సిట్‌ని రద్దు చేసి కేసుని సి.బి.ఐకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ తీర్పుని రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించడంగమనార్హం. కేంద్ర ప్రభుత్వ జేబుసంస్థ అయిన సి.బి.ఐచే దర్యాప్తు ఉత్తర్వులపై కేంద్ర మంత్రి చంకలుగుద్దుకోవడంపై మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా చేసిన వ్యాఖ్యలను బట్టి ఈ తీర్పుని హైకోర్టు డివిజన్ బెంచ్ ద్వారా గాని లేదా సుప్రీంకోర్టులో గాని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సిట్ సవాల్ చేసే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రపంచంలో రెండో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా వెలుగొందుతున్న మనదేశ నేరవిచారణ సంస్థల ప్రతిష్టపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో కొలువుతీరిన రాజకీయ పార్టీల నేతలే బురద జల్లుతున్న వైనంతో సదరు నేర విచారణ ఏజెన్సీలతోపాటు ప్రజాస్వామ్య వ్యవస్థ పట్లనే ప్రజలకు విశ్వాసం సన్నగిల్లే ప్రమాదముందని చెప్పకతప్పదు. సాక్షాత్తూ శాసనసభ్యులనే 100 కోట్ల రూపాయల ధరతో అంగట్లో సరుకులలాగా ఓ ముగ్గురు సభ్యుల ముఠా కొనుగోలు చేయడానికి ప్రయత్నించిందనే రాజకీయ అవినీతి ఆరోపణకు సంబంధించిన ఓ అత్యంత హేయమైన, దురదృష్టకరమైన ఈ సంఘటన సిట్ ద్వారా వద్దని ఒకరు, సిబిఐ ద్వారా వద్దని మరొకరు న్యాయపోరాటం చేస్తున్న వైనాన్ని గమనిస్తున్న ప్రజల్లో ఈ రెండు నేర విచారణ సంస్థలు అధికార పార్టీల అడుగులకు మడుగులొత్తుతూ అంతిమ తీర్పుని వారికి అనుకూలంగా ఇచ్చేవే అనే అభిప్రాయాన్ని కలిగించినట్లేననే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఈ నేపథ్యంలో సదరు అత్యంత దురదృష్టకర సంఘటనను సిట్టింగ్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించడం సరైందనే నిర్ణయానికి రెండుప్రభుత్వాలు రాకపోవడానికి కారణమేమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో రెండు ప్రభుత్వాలు అధికార దుర్వినియోగంతో ఈ ఎమ్మెల్యేల ఎరకేసులో ఎదుటివారిని దోషులుగా మార్చి తాము నిర్దోషులంటూ ప్రజలకు చెప్పుకోవడానికి చేసే ఎత్తుగడగా భావించక తప్పదు. ఈ అతి సంవేదనా శీలవాతావరణంలో దేశ సర్వోన్నత న్యాయస్థానమే సుమోటోగా ఈ కేసుపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ నాలుగో మూలస్తంభమైన మీడియా తగిన చొరవతో ఈ ప్రజాభిష్టాన్ని ఈదేశ సర్వోన్నత న్యాయస్థానానికి చేరవేసి ఎమ్మెల్యేల ఎరకేసు పరిష్కారానికి కృషి చేయాలి. ●

# ముడుపుల అవినీతికి చరమగీతం పాడేదెలా?

ఎస్. జైనుల్లా అబెద్దీన్ బాష

రాష్ట్రంలోని ఖజానా కార్యాలయాల్లో అవినీతి జడలు విప్పింది. కమిషన్లు ఇచ్చుకోనిదే బిల్లులు పుచ్చుకోలేకపోతున్నామని పలువురు వాపోతున్న విషయం అందరికీ తెలిసిందే.వివిధ శాఖల ఖర్చులకు సంబంధించిన బిల్లులపై ఆంక్షలు అమలులో ఉండడం ముడుపులకు ఊతమిస్తున్నది. ఆర్థికశాఖ ఏ బిల్లుల చెల్లింపులపై ఎప్పుడు ఆంక్షలు విధిస్తుందో తెలియని పరిస్థితుల్లో సాధ్యమైనంత త్వరగా తమ బిల్లులను మంజూరు చేయించుకొని బయటపడాలని చేతులు తడిపేందుకు సిద్ధమవుతున్నారు. ఆంక్షల నుంచి మినహాయింపు పొందిన శాఖల సమాచారాన్ని అధికారులు దాచి పెడుతూ ఆయా బిల్లులకు సంబంధించిన ముడుపులు చెల్లిస్తే వెంటనే మంజూరు చేయిస్తున్నారు. దీంతో ముడుపుల కోసమే బిల్లులు తొక్కిపెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి.రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి. ఉమ్మడి రాష్ట్రంలోని ఖజానా శాఖకు 23 జిల్లాస్థాయి కార్యాలయాలతోపాటు 297 ఉప ఖజానా కార్యాలయాలున్నప్పటి పరిస్థితినే ఉమ్మడి రాష్ట్రం నుండి విడిపోయిన తర్వాత కూడా నవ్యాంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడి 26 జిల్లాల్లోని 211 సబ్ ట్రజరీలు అవినీతి అడ్డగా మారాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉద్యోగులు, జీతభత్యాలు, పెన్షన్లు మొదలుకొని కార్యాలయాల ఖర్చులు, విద్యార్థుల ఉపకారవేతనాలు, మధ్యాహ్నభోజన ఖర్చుల బిల్లులన్నింటికీ ఇక్కడే ఆమోదముద్ర పడాలి. ఖజానా కార్యాలయాల నుంచి సమాచారం అందితేనే బ్యాంకులు డబ్బు చెల్లిస్తాయి. రోడ్డు భవనాలు వంటి శాఖలు తమ గుత్తేదారులకు చెక్కులు ఇచ్చినా బ్యాంకులో అవిచెల్లుబాటు లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను ఇక్కడే ఇవ్వాలి. ఇటీవల పంచాయతీరాజ్ మున్సిపాలిటీ విభాగాలకు చెందిన ఉద్యోగులు దాదాపు లక్షల మంది ఖజానాశాఖ పరిధిలోకి రావడంతో వారి జీతభత్యాలను ఈ శాఖ చెల్లిస్తున్నది. దీంతో సిబ్బందిపై పరిహారం పెరిగింది. ప్రభుత్వ శాఖల



అధికారులకు ప్రైవేట్ వాహనాలు సమకూర్చే వ్యక్తులు నెలవారి అద్దె బిల్లులు అందుకోవాలంటే సిబ్బంది చేతులు తడపక తప్పడం లేదు.కనీసం ఐదు శాతం కమిషన్ ఇవ్వాల్సిందేనని వాహన యజమానులు అక్కడక్కడ వాపోతున్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఖర్చులకు సంబంధించి బిల్లులు నిత్యం అనేకం వస్తుంటాయి. వీటన్నింటికి గుత్తేదారులు ముడుపులు ఇవ్వాల్సిందే. లేకుంటే బిల్లుల్లో ఏదో ఒకలోపం ఉందంటూ దాన్ని తిరస్కరిస్తారు. పంచాయతీరాజ్ సంస్థల నిధులపై ఆర్థికశాఖ ఆంక్షలు సడలించగానే గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం తదితర ఖర్చులు బిల్లులను ఒక్కసారి మంజూరు చేయాల్సివచ్చింది. ఆ సమయంలోనూ పలుచోట్ల ముడుపులు చేతులు మారాయి. తాము దాచుకున్న జిపిఎఫ్ మొత్తాలను చెల్లించడానికి చేతులు తడపాల్సి వస్తుందని కొందరు ఉద్యోగులు ఆవేదన పడుతున్నారు. ఆ మధ్య కాలంలో బోధన రుసుముల బకాయిలు విడుదలైనప్పుడు కళాశాలల యాజమాన్యాలకు ఇదే పరిస్థితి ఎదురైంది. నిబంధనలు గాలికి వదిలి బిల్లుల రిజిస్టర్ ఆయా శాఖల అధికారులు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలను ఖజానా అధికారులు సరిచూసుకోవాలనే నిబంధన సరిగ్గా అమలు కావడంలేదని చెప్పవచ్చు. దీంతో నకిలీ బిల్లులు వస్తున్నాయేమో తెలియని పరిస్థితి ఏర్పడుతున్నది. పైస్థాయి అధికారులు తనిఖీలు తూతూ మంత్రమయ్యాయి. బిల్లుబిల్లుకు మామూలు నిర్బంధ వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బందిపై, ఆపై అధికారులు చర్యలు తీసుకొని అవినీతిని అరికట్టాలి. ఇప్పటికే రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం కార్యాలయాలలో పౌర సేవలు అవినీతి నిరోధించేందుకు ఎసిబి టోల్‌ఫ్రీ నెంబర్‌తోపాటు వాట్సాప్ ఏర్పాటు చేసినా వాటి ద్వారా ఎవరైనా ఫిర్యాదు చేస్తారేమో అన్న భయం లంచగొండి అధికారులలో కాస్తయినా భయం లేకపోవడం కుక్కతోక వంకర లాగే తమ పనితీరు మాత్రం మారలేదనే చెప్పాలి. ఆయా శాఖలపై సంబంధిత అధికారులతోపాటు ఎసిపి అధికారులు వరుస దాడులు నిర్వహించి అవినీతి అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతోనే దేశ ఐక్యత

సంగనభట్ల రామకిష్టయ్య

స్వతంత్ర భారతంలో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ ఒక ప్రధాన ఘట్టం. ముఖ్యమైన అంశం. దీనికోసం కేంద్ర ప్రభుత్వం వివిధ కమిటీలను నియమించగా, అవి పలు సిఫార్సులు చేశాయి. డిసెంబరు 29 ఫజల్ అలీ కమిషన్ ఏర్పాటు దినం సందర్భంగా రాష్ట్రాల పునర్ విభజన కమిటీల గురించి తెలిపే ప్రయత్నం.ఖాన్ బహదూర్ సయ్యద్ సర్ ఫజల్ అలీ (19 సెప్టెంబర్ 1886- 22 ఆగస్టు 1959) 15 అక్టోబర్ 1951 నుంచి 30 మే 1952 సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, 1952 నుండి 1956 వరకు ఒడిశా గవర్నర్‌గా, 1956 నుండి 1959 వరకు అసొం గవర్నర్‌గా ఉన్నారు.భారతదేశ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ గురించి సిఫార్సులు చేసిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌కు ఫజల్ అలీ నాయకత్వం వహించారు. బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి 1947లో స్వాతంత్ర్యం పొందాకా భారతదేశం వేర్వేరు కేటగిరీలుగా విభజించి ఉంది. పార్ట్-ఎలో అసొం, బీహార్, బొంబాయి, తూర్పు పంజాబ్, మధ్యప్రదేశ్, మద్రాస్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు ఉన్నాయి. పార్ట్ -బిలో హైదరాబాద్, జమ్మూఅండ్ కాశ్మీర్, మధ్యభారత్, మైసూర్, పాటియాలా, తూర్పు పంజాబ్, రాష్ట్రాల యూనియన్ (పిఈపిఎస్‌యు), రాజస్థాన్, సౌరాష్ట్ర ట్రావెన్కోర్-కొచ్చిన్, వింధ్యప్రదేశ్, పార్ట్-సిలో రాష్ట్రాలు పది ఉన్నాయి. అవి అజ్మీర్, కూర్గ్,- కూచ్-బీహార్, భోపాల్, బిలాస్‌పూర్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, కచ్, మణిపూర్, త్రిపుర ఉన్నాయి. పార్ట్ డిలో అండమాన్ అండ్ నికోబార్ దీవులున్నాయి. ఇవన్నీ బ్రిటిష్ వారి రాజకీయ, సైనిక వ్యూహాత్మక ప్రణాళికకు అనుకూలంగా ఏర్పడుతూ వచ్చాయి. స్వతంత్ర్య భారతంలో రాష్ట్రాల సరిహద్దులు పునర్విభజనకు ఒక ప్రాతిపదిక కావాల్సి వచ్చింది. భాషల ప్రాతిపదికన పునర్విభజన జరగాలన్నది ప్రతిపాదనల్లో ఒకటి. 1920నుంచి భారత జాతీయ కాంగ్రెస్ ప్రావిన్సులను భాష ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉంది. స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన పునర్విభజిస్తామన్నది కాంగ్రెస్ లక్ష్యాల్లో ఒకటి. ఇది 1945-46 ఎన్నికల మేనిఫెస్టోలోని హామీల్లో కూడా చేరింది. విభజన సమయంలో మత వైషమ్యాలతో విపరీతమైన రక్తపాతం, హింస చోటు చేసుకోవడం వంటివి భారతదేశపు తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ, తొలి ఉపప్రధాని గృహమంత్రి వల్లభాయి పటేల్ మొదలైన వారిలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుపై వైఖరిలో మార్పు తీసుకువచ్చింది. 1948లో రాజ్యాంగ అసెంబ్లీఅధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఎస్.కె.దార్ (అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూరిటీ) జె.ఎల్.లాల్ (న్యాయవాది) పన్నాలాల్ (విశ్రాంత భారత సివిల్ సర్వీసెస్ అధికారి)లతో దార్ కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ తన నివేదికను సమర్పిస్తూ పూర్తిగా కానీ, ప్రధానంగా కానీ భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేయడం దేశ విస్తృత ప్రయోజనాలకు అనుగుణమైనది కాదన్నారు. దార్ కమిషన్ సూచనలను అధ్యయనం చేయడానికి జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయిపటేల్, పట్టాభి సీతారామాయ్యలతో జెవిపి కమిటీ వేశారు. కొత్త ప్రావిన్సుల ఏర్పాటుకు ప్రస్తుతం సరైన సమయం కాదనీ ఆ కమిటీ తేల్చి చెప్పింది. రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్సార్సీ) లేదా ఫజల్ అలీ కమిషన్ డిసెంబరు 29, 1953 భారత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సరిహద్దులను పునఃసమీక్షించడంలో సలహా ఇచ్చేందుకు ఏర్పరిచింది. కమిషన్‌లో ఫజల్ అలీ కె.ఎం.ఫణిక్కర్, హెచ్.ఎం.కుంజ్రాలు ఉన్నారు. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో దేశ ఐక్యతను,రక్షణను బలోపేతం చేసేలా చర్యలు ఉండాలి. భాష, సాంస్కృతికపరమైన సజాతీయత ఉండాలి. ఆర్థిక పరిపాలనాపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. జాతీయాభివృద్ధితోపాటు రాష్ట్రాల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. కమిషన్ చేసిన సలహాల్లో కొన్నింటిని కేంద్ర ప్రభుత్వం 1956నాటి రాష్ట్రాల పునర్విభజన చట్టం,1956లో పరిగణనలోకి తీసుకుంది. దీనికి అనుగుణంగా 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం, ఏడో రాజ్యాంగ సవరణ చేసింది. ఈ సవరణ ద్వారా పార్ట్-ఎ, పార్ట్-బి, పార్ట్-సి అనే వ్యత్యాసాలను రద్దు చేసి రాష్ట్రాలను పునర్ వ్యవస్థీకరించింది. ఫలితంగా 14రాష్ట్రాలు, ఆరు కేంద్ర పాలిత ప్రాంతాలతో నూతన వ్యవస్థ అమల్లోకి వచ్చింది. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకొని ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించారు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణతో కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరించింది. బొంబాయి రాష్ట్రాన్ని విడగొట్టి గుజరాత్‌ను 15వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. అసొం రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించి నాగాలాండ్‌ను ఏర్పాటు చేశారు. ఇది 16వ రాష్ట్రంగా ఏర్పాటైంది. పంజాబ్‌ను పునర్వ్యవస్థీకరించి హిందీ మాట్లాడే ప్రాంతాన్ని హర్యానా రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. షా కమిషన్ సూచన మేరకు చండీగఢ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా గుర్తించారు. పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలతో కలిపి కేంద్రపాలిత ప్రాంతమైన హిమాచల్‌ప్రదేశ్‌కు రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 18వరాష్ట్రం. ఈశాన్య రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం ద్వారా మూడు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన మణిపూర్‌ను 19వ రాష్ట్రంగా మార్చారు. కేంద్రపాలిత ప్రాంతమైన త్రిపురను 20వ రాష్ట్రంగా మార్చారు. అసొంలోని ఉపరాష్ట్రంగా ఉన్న మేఘాలయను పూర్తి రాష్ట్రంగా మార్చారు. 36వ రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కింకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. సిక్కిం 22వ రాష్ట్రంగా ఏర్పాటైంది.కేంద్రపాలిత ప్రాంతమైన మిజోరాంకు 53వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 23వరాష్ట్రంగా ఏర్పాటైంది.అరుణాచల్‌ప్రదేశ్‌కు 55వ రాజ్యాంగ సవరణ ద్వారా సంపూర్ణ రాష్ట్ర హోదాను కల్పించారు. 56వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రపాలిత ప్రాంతమైన గోవాకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. గోవా,దయ్యూడామన్‌లను కలిపి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు. ఇందుకోసం 1962లో 12వ రాజ్యాంగ సవరణ చేశారు.మధ్యప్రదేశ్‌రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి చత్తీస్‌గఢ్‌ను 26వ రాష్ట్రంగా ఏర్పాటుచేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించారు.ఉత్తరాఖండ్ 27వ రాష్ట్రంగా ఏర్పాటైంది. బీహార్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి 28వ రాష్ట్రంగా జార్ఖండ్‌ను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవ స్థీకరించి 10 జిల్లాలతో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ●



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళకు సంక్షేమపథకాల బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

# గుంటూరు వార్త

## జూనియర్ ఇంటర్ కళాశాలల గుర్తింపు దరఖాస్తు దాఖలు 31లోగా పూర్తిచేయాలి

**గుంటూరు విద్య, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** జిల్లాలోని జూనియర్ ఇంటర్ కళాశాలలు ఈనెలాఖరులోగా ఆన్‌లైన్ ద్వారా కళాశాల గుర్తింపు రెన్యూవల్ కొరకు ఇంటర్మీడియట్ బోర్డుకు ధరఖాస్తు పంపుకునేప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతాయ పర్యవేక్షణాధికారి గరె న్నపూడి సునీత తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 222 కళాశాలలు ఉండగా వాటిల్లో 31 కళాశాలలు ఇంతవరకు ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా ధరఖాస్తులు పంపలేదని ఆమె పేర్కొన్నారు. ఈనెల 31వ తేదిలోగా తగిన గుర్తింపు కొరకు ధరఖాస్తు ఆన్‌లైన్‌లో పంపుకోకపోతే వచ్చే విద్యాసంవత్సరం గుర్తింపును నిరాకరించడం జరుగుతుందని ఇంటర్మీడియట్ బోర్డు విద్యామండలి కార్యదర్శి స్పష్టం చేశారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయం పట్ల ఆయా ప్రిన్సిపాల్స్ గుర్తెరిగి త్వరగా ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభించి పూర్తి చేయాలని ఆమె సూచించారు.

## నవరత్నాలు పేదలపాలిట వరాలు

### : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



**చిలకలూరిపేట, డిసెంబర్28, ప్రభాతవార్త:** నవరత్నాలు పేదలపాలిట వరాలు అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని అన్నారు. బుధవారం పట్టణంలో 24వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ గత మూడున్నర సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలను, అభివృద్ధి కార్య క్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పేదల సంక్షేమం కొరకు జగనన్న ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చిందని విద్యాదీవెన, వసతిదీవెన, వృద్దాప్యపు ఫించన్లు, పేదలకు ఆరోగ్యశ్రీ పథకలు, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలు జగనన్న ప్రభుత్వం ద్వారానే ఇంటింటికి పేదలకు చేరాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అదికారులు, వైసిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీలకు మంత్రి విడదల రజిని తీరని అన్యాయం చేసింది

**చిలకలూరిపేట, డిసెంబర్28, ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీలకు మంత్రి విడదల రజిని తీరని అన్యాయం చేసిందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి అన్నారు. బుధవారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ భూములపై మంత్రి విడదల రజిని కన్నేసిందని, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు చెందిన పేర్లను ముందు పెట్టుకొని వెనుకనుండి కథ నడిపిస్తూ వేలకోట్ల రూపాయిలు విలువచేసే గ్రానైట్ భూములను ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ఎస్సీ,ఎస్టీల నుండి బలవంతంగా లాక్కొని వారి పార్టీకి చెందిన వారికే అన్యాయం చేసిందన్నారు. ఇదే విషయమై దళితులు వారికి జరిగిన అన్యాయంపై హైకోర్టును ఆశ్రయించగా మంత్రికి, తహసిల్దార్‌కు, సిఐ,ఎస్ఐ,వీఆర్ఓలకు హైకోర్టు నోటీసులు జారీచేసిందన్నారు. ముఖ్యమంత్రి కుటుంబసభ్యుల పేర్లు చెప్పిమంత్రి అరాచకానికి పాల్పడుతుందని విమర్శించారు. మురికిపూడి గ్రామంలో కోర్టుకు వెళ్లిన 65మంది రైతులు వైసిపి పార్టీనాయకులేనని తెలిపారు. మంత్రి అరాచకాలను తట్టుకోలేక హైకోర్టును ఆశ్రయించారన్నారు. తదుపరి ఆదేశాలు వెలువడేవరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు మంత్రికి, మంత్రికి సహకరించిన అధికారులకు నోటీసులు జారీచేయడం విశేషం అన్నారు.

**మంత్రి విడదల రజినిని భర్తరఫ్ చేయాలి........** చిలకలూరిపేటలో మంత్రి అరాచకలాపై ముఖ్యమంత్రి స్పందించాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. పసుమర్రు గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పేరుతో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూములలో మంత్రి విడదల రజిని కోట్లాది రూపాయిల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. ఇదేవిషయమై వైసిపి పార్టీకి చెఉందిన బాధితులు హైకోర్టును ఆశ్రయించారని వారినుండి కోర్టు నోటీసులు అందుకున్న తరువాత వారితో కాళ్ళబేరానికి వచ్చినతర్వాత నోటీసులు ఉపసంహరించుకున్న విషయం నిజంకాదా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. మంత్రి అరాచకాలపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వెంటనే మంత్రి విడదల రజినిని భర్తరఫ్ చేయాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు.

**మంత్రి అరాచకాలను ఆపకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తాం.............** చిలకలూరిపేటలో మంత్రి అరాచకాలను ఆపకపోతే ప్రజలతో, రైతులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. మురికిపూడి, పసుమర్రు సంఘటనలే కాదు, చిలకలూరిపేటలో చీరాలరోడ్‌లో మంత్రి, మంత్రి కుటుంబసభ్యులు కొన్నభూమి ముందు ఉన్న 34 ఇళ్లను అన్యాయంగా తొలగించాలని వైసిపి పార్టీకి ఓటువేసిన కుటుంబాలకు నోటీసులు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. భాదితులు తనను ఆశ్రయించారని, భాదితులను ఆదుకునేందుకు ప్రత్తిపాటి హైకోర్టులో పిటీషన్ వేసి భాదితులకు అండగా ఉండటం జరిగిందన్నారు. మళ్లీ వారితో బేరాలు మాట్లాడుకొని వారికి వేరే ప్రదేశంలో స్ధలంకూడా మంత్రి కేటాయించిందని, ఆ స్ధలం కూడా బ్యాంకు తాకట్టులో ఉండగానే భాదితులకు రిజిస్ట్రేషన్ చేసి బాధితులను మోసం చేయలేదా అని మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రశ్నించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

**యడవల్లి దళితభూములను పథకం ప్రకారం కొట్టేసిన మంత్రి విడదల రజిని..................** మండలంలోని యడవల్లి దళితుల భూములను ప్రత్తిపాటి మంత్రి విడదల రజిని ఒక పథకం ప్రకారం కొట్టేసినట్లు ప్రత్తిపాటి అన్నారు. యడవల్లి దళితులు కూడా వైసిపి పార్టీ వారేనని వారిని స్వయంగా మంత్రి మోసం చేసిందని ప్రత్తిపాటి అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న దళితులకు చెందిన 400ఎకరాల భూమిని తక్కువ విలువ చెల్లించడం ద్వారా మంత్రి అన్యాయం చేసిందని, ఇదేవిషయమై తనపై బురద చల్లేందుకు ప్రయత్నించిందన్నారు. అక్కడ ఎవరిని కదిలించినా ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కుటుంబసభ్యులైన అవినాష్‌రెడ్డి పేరు చెపుతున్నారని కాని తెరవెనుక కథ అంతా మంత్రి విడదల రజిని, కుటుంబసభ్యులు నడిపించారన్నారు. యడవల్లి భూములకు ఎకరాలకు 26లక్షలు ల్యాండ్ ఎక్విజేషన్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ వ్యాల్యూమీద రెండున్నర రెట్లు చెల్లించాలిసి ఉండగా 3ఎకరాలకు 26లక్షలు ఏవిధంగా చెల్లించారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. చట్టప్రకారం 65లక్షలు నష్టపరిహారం లేదా మైనింగ్‌లో బాగస్వామ్యులను చేయాలని అవేవి అమలు చేయలేదని ప్రత్తిపాటి అన్నారు. దారుణాలన్ని వైసిపి పార్టీకి చెందిన దళితులపై జరుగుతున్నాయన్నారు. న్యాయం దళితుల పక్షాన ఉందన్నారు. మంత్రి అరాచకాలు నియోజకవర్గంలో కోకొల్లలుగా ఉన్నాయని మాజీమంత్రి ప్రత్తిపాటి తెలిపారు.

## చిన్న,మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు ఇవ్వాలి

**-వ్యవసాయ,ఉత్పత్తి రంగాలకు అధిక ప్రాధాన్యం కల్పించాలి**

**-జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

**బాపట్ల, డిసెంబర్28, ప్రభాతవార్త :** చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ బ్యాంకర్లకు సూచించారు. స్థానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం బ్యాంకర్లతో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ చిన్నమధ్య తరహా పరిశ్రమలకు రుణాలు ఇచ్చినప్పుడే బాపట్ల జిల్లా మరింత అభివృద్ధిలో పయనిస్తుంద న్నారు. ఇందుకోసం బ్యాంకులు సహకరించాలన్నారు. వ్యవసాయ,ఉత్పత్తి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి రూ.8జ304.94 కోట్ల రుణాలు ఇవ్వాలనే లక్ష్యాలను బ్యాంకులు చేరుకోవాలన్నారు. గడిచిన అరు నెలలకు కేవలం రూ.3.189.69కోట్లు రుణాలు ఇవ్వడం పై అరాతీసారు. వ్యవసాయఅధారిత జిల్లాలో విరివిరిగా రైతులకు రుణ సదుపాయం కలి ్పంచాలన్నారు. వేలాది మందిరైతులు ఉండగా కేవలం 35వేల మందికే సిసి ఆర్ సి కార్డులు ఇవ్వడ మేమిటన్నారు. ప్రాధాన్యత రంగాలకు రూ.163. 391.39 కోట్లు రుణాలు ఇవ్వాలనే లక్ష్యం తప్పని సరిగా చేరుకోవాలన్నారు. ఇప ్పటి వరకు రూ.9.301.33కోట్లు రుణాలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. ప్రాధాన్యత రంగాలపై బ్యాంకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని రంగాలు అభివృద్ధి బాటలో పయనించడానికి బ్యాకు అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ప్రాధాన్యత, పరిశ్రమలు తదితర రంగాల అభివృద్ధి కోసం 2022–23 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు రూ.14.416,52 కోట్ల రుణాలను పంపిణి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతగా బావిస్తున్న పక్కా గృహాల నిర్మాణాలకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. పశు సంపద అభివృద్ధి, మత్య ్స సంపద వృద్ధి కోసం స్థాపించే యూనిట్లకు రుణాలు ఇవ్వాలన్నారు. మహిళలకు అర్థికంగా ఎదగడానికి అవకాశం కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కల్గి ఉండేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న తోడు కింద పెడ్డింగ్‌లో ఉన్న లబ్దిదారులకు వేగంగా రుణాలు ఇవ్వాలని జెసి శ్రీనివాసులు తెలిపారు. సమవేశంలో ఎల్‌డిఎమ్ కృష్ణానాయక్, ఆర్‌బిఐఎజిఎమ్ శరత్‌చంద్, యూబిఐ రీజనల్ హెడ్ కె.ఆరుణ సవిత, యూబిఐ డిప్యూటీ రీజనల్ హెడ్ జయజీవన్. జిల్లా అధికారులు, బ్యాంకు అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు-అభివృద్ధి వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి**

**పొన్నూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వేగవంతం చేసి లక్ష్యాలను చేరే విధంగా అన్ని మండలాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని మండలాల ప్రగతిని ఆయా మండలస్థాయి వివిధ శాఖల అధికారులను అడిగి తెలుసుకొన్నారు. గృహనిర్మాణాలు చేపట్టడంలో జిల్లా వెనుకబడి ఉందని, ముందు వరుసలోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత అన్ని శాఖల మండలస్థాయి అధికారులదేన్నారు. అదే విధంగా అన్ని గ్రామాల్లో నిర్మాణం చేపట్టాల్సిన సచివాలయాలు, రైతు భరోసాకేంద్రాలు తదితర భవన నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. నాడు–నేడు పనులు కూడా వేగవంతం చేసి వినియోగంలోకి తేవాలన్నారు. పెన్షన్ల విషయంలో అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. అనర్హుల విషయంలో రిమార్కులను నమోదు చేయాలన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన వివరాలకు సంబంధించిన పలు అంశాలను అడిగి తెలుసుకొన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి, వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, గృహనిర్మాణశాఖ ఎఈ రాజశేఖరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ శ్రావ్య, ఎంపిఎం గోపి పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న మండలస్థాయి అధికారులు

## నేరాలను కట్టడి చేయడంలో

# జిల్లా పోలీసు అధికారుల కృషి అభినందనీయం

**- ప్రజలకు సేవ చేయడానికి జిల్లా పోలీసు ఎప్పుడు ముందుంటాం**

**-రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించాం**

**-2023 వార్షిక క్యాలెండర్‌ను అవిష్కరించిన జిల్లా ఎస్పీ**

**బాపట్ల, డిసెంబర్28, ప్రభాతవార్త** నేరాలను కట్టడి చేయడంలో పోలీసు అధికారులు చేసిన కృషి అభినందనీయమని, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు సేవ చేయడానికి జిల్లా పోలీసు సిబ్బంది ఎప్పుడు ముందుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు క్యాంపు కార్యాలయంలోనిసమావేశపు మందిరంలో బుధవారం విలేకరుల సమావేశాన్నినిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ వకుల్ జిందాల్ 2022 సంవత్సర కాలంలో జరిగిన సంఘటనలు, కార్యక్రమాలగురించి, పోలీసు శాఖ సాధించిన విజయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులు సమర్థవంతంగా నేరాల కట్టడి చేశారన్నారు. రోడ్డు ప్రమాదాలను కూడా గణనీయంగా తగ్గించగలిగామన్నారు. 2021 ద్వితీయార్థంలో 12 హాత్యలు, 2022 ప్రథమార్ధంలో 28 హాత్యలు జరిగితే 2022 ద్వితీయార్థంలో 12 హాత్యలు జరిగాయన్నారు. దీనిని బట్టి చూస్తే ప్రథమార్ధంతో పోలిస్తే 57,14 శాతం నేరాలు తగ్గాయన్నారు. అదే విధంగా ఉద్దేశపూర్వకంగా చేయని హాత్యలు పరిశీలిస్తే 2022 ప్రథమార్ధంతో పోలిస్తే 50 శాతం నేరాలు తగ్గాయని ఆయన తెలిపారు. హాత్యాప్రయత్నాలు 2022 ప్రథమార్థంతో పోలీస్తే 33.33 శాతం నేరాలు తగ్గాయన్నారు. కిడ్నాప్‌లు, 43,75శాతం, అల్లర్లు 66.66 శాతం తగ్గాయన్నారు. నేరాలనే ఛేదించడానికి, అదుపు చేయడానికి సీసి కెమేరాలు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. 2022 మొదటి అరు నెల్లల్లో 453 సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా ప్రస్తుతంజిల్లా మొత్తం 661 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాపట్ల జిల్లా ఎర్పడిన తరువాత ఇప్పటి వరకు 51 ఫోక్సో కేసులు నమోదైయ్యాయని, ప్రస్తుతం కేసులు గతంలో విచారణలో ఉన్న కేసులను సమర్థవంతంగా దర్యాప్తు చేసి 85 కేసులో విచారణపూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల కేసులలో 2021లో 346 ప్రమాదాలు జరుగగా 116 మంది మరణించారని2022 ప్రథమార్ధంలో 390 ప్రమాదాలలో 162 మంది మరణించగా 388 మందికి గాయాలుఅయ్యాయన్నారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాల సంఘటనలో మరణాల శాతం 37.35శాతం, గాయపడిన వారి సంఖ్య 28.35 శాతం తగ్గిందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లలో 2022లో 1135 కేసులలో న్యాయస్థానంలో రూ.14లక్షల50 జరిమానా విధించగా, కేసుల నమోదులో వృద్ధి 556 శాతం ఉండగా జరిమానా విషయంలో 127.50 శాతం వృద్ధి శాతంగా ఉందన్నారు. నాటు సారా తయారి నియంత్రణలో తీసుకున్న చర్యలు సత్‌ఫలితాలను ఇచ్చాయన్నారు. జిల్లాలో నాటుసారాను కూకటి వేళ్ళతో పీకించేయాలనే లక్ష్యంతో జిల్లా పోలీసులు, సబ్ అధికారులతో నాటు సారా స్థావరాలపై విశృత దాడులు చేయడం జరిగిందన్నారు. 13 మంది పై పిడి యాక్టు చట్టం ప్రయోగించి రాజమండ్రి జైలుకు తరలించామన్నారు. అంతేకాకుండా అపరేషన్ పరివర్తన్‌లో బాగంగా నాటుసారా తయారి జీవనాధారంగా జీవిస్తున్న 64 కుంటుంబాలకు ప్రత్యామ్నాయంగా జీవనాధారం కల్పించామన్నారు. సముద్రతీయంలో ప్రాణాలకు తెగించి 20 మందిని కాపాడమన్నారు. మహిళా పోలీసు డ్యూటీ ట్రాకర్‌ను ఏరా ్పటు చేసి రాష్ట్రం మొత్తానికి అదర్శంగా నిలిచామన్నారు. వినూత్న కార్యక్రమాలు చెపట్టడంలో, సాంకేతికతను వినియోగించుకోవడంలో ప్రథమస్థానంలో ఉంటామన్నారు. బాపట్ల జిల్లా ప్రజలకు ఎస్పీస్థాయినుంచి ఎసై స్థాయి వరకు అందరూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. అనంతరం జిల్లా పోలీసు 2023 క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పి.మహేష్, డిసిఆర్‌బి డిఎస్పీ లక్ష్మయ్య, బాపట్ల డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు, రేపల్లె డిఎస్‌పి టి.మురళీకృష్ణ, ఏఆర్‌డిఎస్‌పి ప్రేమ్‌కుమార్, ఎస్పీఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ మురళీకృష్ణ, ఇతర పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

## మెరుగైన పోలీసింగ్‌తో తగ్గుముఖం పట్టిన నేరాలు

### - ఏపిలో భారీగా తగ్గిన క్రైం రేటు

**విజయవాడ డిసెంబర్ 28 ప్రభాత'వార్త' :** ఏపిలో క్రైమ్ రేటు తగ్గిందని డిజిపి రాజేంద్రనాద్ రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా పెద్ద ఎత్తున కేసులు 1.08 లక్షల కేసులు పరిష్కారం, గతేడాది 2,84,753 కేసులు నమోదు కాగా, 2022లో 2,31,359 కేసులు, అందులో 857 హత్య కేసులు, 442 దొమ్మికేసులు, 18739 ప్రమాదాలు, 4542 దొంగతనం కేసులు, 1459 మానభంగం కేసులు, మహిళల వేధింపుల కేసులు 11895, 585 హర్ట్ కేసులు నమోదయ్యాయన్నారు. 2023లో పోలీసింగ్‌లో ద్విగుణీకృత ఉత్సాహంతో మరింత మెరుగైన పోలీసింగ్‌ను అందిస్తామన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి రాజేంద్రనాద్ రెడ్డి

## వైద్యవృత్తిలో ఉన్నత ప్రమాణాలు పెంపొందించుకోవాలి

**--కలెక్టర్ వేణుగోపాలరెడ్డి**

**గుంటూరు అర్బన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** లక్షలాది మంది విద్యార్థులతో పోటీపడి గెలుపొంది ప్రతిభావంతులైన విద్యార్థులుగా, కీర్తిగల గుంటూరు వైద్య కళాశాలలో అడుగు పెట్టిన వైద్య విధ్యార్థులకు అభినందనలు తెలుపుతున్నానని జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉత్కర్ష–22 పేరుతో గుంటూరు మెడికల్ కళాశాల జింకానా ఆడిటోరియంలో నిర్వహించిన వైద్య విద్యార్థుల స్వాగత వేడుకల్లో కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న ప్రతి మనిషి పుట్టిన దగ్గర నుండి చనిపోయే వరకు ఒక్కసారి కూడా డాక్టర్‌ను కలవని వ్యక్తి లేదని, అందుకే డాక్టరు వృత్తి పవిత్రమైందన్నారు. చికిత్స కోసం వచ్చిన రోగులకు వృత్తిపరమైన నిబద్ధతతో రోగి సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలని, అలాగే రోగుల సహాయకులను ఆదరించాలన్నారు. అనంతరం డాక్టర్ మదన్‌మోహన్, డాక్టర్ కనకదుర్గ తెలికిచర్ల జ్ఞాపకార్థం అందించిన అప్రాన్‌లను వైద్య విద్యార్థుల కుటుంబ సభ్యుల మధ్య తొలిసారి వైద్య విద్యార్థులకు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, జింఖాన ప్రెసిడెంట్ డాక్టర్ రామకోటేశ్వరరావు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.ప్రభావతి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ చంద్రకళ, జింకాన చీఫ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ బాల బాస్కర్, కో–ఆర్డినేటర్ డాక్టప్ పి.వి.హనుమంతరావు, మెడికల్ కళాశాల డాక్టర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

**మంగళగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే ఆరే ౖ, ఎమ్మెల్సీ హనుమంతరావు లు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు .కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై, జరగవలసిన పనులపై సమావేశంలో చర్చించారు. కార్పొరేషన్ పరిధిలో 14,15వ ఆర్థిక సంఘం నిధులతో జరగాలి ్సన



పనులను ఫిబ్రవరి నెల నాటికి పూర్తి చేయాలని కార్పొరేషన్, ఇంజనీరింగ్ అధికారులకు సూచనలుచేశారు. కొన్ని పనులు టెండర్ ప్రక్రియలో ఉండగా మరికొన్ని నిర్మాణం జరుగుతున్నాయని మరికొన్ని త్వరలోనే టెండర్లు పలిచి పనులను ప్రారంభించడం జరుగుతుందని కార్పొరేషన్ అధికారులు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కేలకు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో చేపట్టాలి ్సన పనులన్నింటిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆర్కే అన్నారు. సమావేశంలో ఎంటిఎంసీ కమీషనర్ శారదాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చెత్తపన్ను రద్దుచేసే వరకు ఆందోళన తీవ్రతరం

**మంగళగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం విధించిన చెత్తపన్ను రద్దుచేసే వరకు ఆందోళనలను తీవ్రతరం చేస్తామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పేర్కొన్నారు. మంగళగిరి పట్టణంలో బుధవారం చెత్తపన్ను రద్దుచేయాలని, నీటి కుళాయిలకు పెట్టేమీటర్లను ఉపసంహరించుకోవాలని, ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం, టిడిపి, సిపిఐ ఎంఎల్, చాంబర్ ఆఫ్ కామర్స్, కాంగ్రెస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో పాతబస్టాండ్ నుండి గౌతమ బుద్ధరోడ్డు, మిద్దెసెంటర్, మెయిన్ బజార్, గాలిగోపురం మీదుగా కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట ధర్నాచేశారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వ హాయాంలో కూడా చెత్త పన్ను విధించలేదని, చెత్తపై పన్ను విధించిన



ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. పన్ను రద్దుచేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ ఎన్నికలు జరపకుండా కార్పొరేషన్ పెట్టి వ్యక్తులు పాలన చేస్తున్నారని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపే సమస్యలను పట్టించుకోకుండా ఏదో పరిష్కారంచేస్తున్నట్లు ప్రచారం పొందుతున్నారని విమర్శించారు. టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రజలపై భారాలను మోపి ప్రభుత్వాన్ని నిలదీయాలని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పన్నుల భారం పెంచుతున్నారని తెలిపారు. ప్రశ్నించే వారిపై గొంతు నొక్కేందుకు ప్రయతి ్నస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య, జాలాది జాన్‌బాబు, ఈశ్వర్‌రావు, ఎస్ఎస్ చెంగయ్య పిల్లలమర్రి బాలకృష్ణ, డి. రామారావు, కుర్రా ఏడుకొండలు, టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, తోట పార్ధసారధి, షేక్ రియాజ్, అబ్దుల్ మజీద్, సిపిఐ ఎంఎల్ నాయకులు ఆదినారాయణ, డి. దుర్గాప్రసాద్, దళిత సంఘాల నాయకులు బి. గోవిందరాజు, కాటమరాజు, జి. వెంకయ్య, ఎస్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నుండి ధాన్యం స్థానికంగానే కొనుగోలు చేయాలి

### -జంబ్లింగ్ విధానంతో నష్టపోతున్న రైతులు

**అమృతలూరు, డిసెంబరు 28, ప్రభాతవార్తః** ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి స్థానికంగా ఉన్న మిల్లులద్వారానే ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతాంగ సమాఖ్య నాయకుడు మైనేని రత్నప్రసాద్ అన్నారు. బుధవారం అమృతలూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద ధాన్యం కొనుగోలులో భాగంగా రైతు భరోసా కేంద్రాలవద్ద ధాన్యాన్ని నిర్ణీత తేమ శాతంలోపు ఉన ్న ధాన్యం లోడ్ చేసిన వాహనం జిల్లా ఉన్న ఏ మిల్లుకైనా జంబ్లింగ్ విధానంలో తరలించటం రైతులకు ఖర్చు, ప్రయాసలతో కూడుకున్నదన్నారు. ఇంత కష్టపడి తరలించిన ధాన్యం ఆయా మిల్లులవద్ద



మరలా పరీక్షించిన తేమ శాతం తేడా రావటంతో తక్కువ ధరకు , నష్టానికి అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ధాన్యం తరలింపులో వాహన ట్రాన్స్‌పోర్ట్‌కు అయ్యే ఖర్చులు ప్రభుత్వం ఎప్పటికి ఇస్తుందో తెలియదని రైతులు వాపోతున్నారన్నారు. కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పంట కోత కోయనిది పడిపోయి నీటిలో నానటంతో ధాన్యం రంగుమారిందని, కోతలు కోసిన పంట ఓదెలు తడిసి మొలకలు వచ్చినట్లు, కుప్పలు వేసిన వాటిలో కూడా వర్షపునీరు చేరి ధాన్యం నాణ్యత తగ్గుతుందన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా రంగుమారిన మసర ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం తరలింపులో జంబ్లింగ్ విధానం రద్దు చేసి, నూటికి 70 శాతం ఉన్న కౌలు, సన్నచిన్నకారు రైతులను ఆదుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాపర్ల మారుతి, వీరరాఘవయ్య, చిలువోల్లంక రామచంద్రరావు, కైతేపల్లి రాంబాబు, రాపర్ల వెంకటసూర్యనారాయణ, చేకూరి శ్రీనివాసరావు, అత్తోట రమేష్, చేకూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు

**పొన్నూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మరొక్కసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకొని దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన నాటి నుంచి పాలక, ప్రధాన ప్రతిపక్షాలుగా ఉన్న ప్రాంతీయ పార్టీలు వారి వారి రాజకీయ అవసరాలకు రాష్ట్ర



భవిష్యత్తును బిజెపి వద్ద తాకట్టు పెట్టాయన్నారు. విభజన హామీల కోసం పోరాటం చేయడం లేదన్నారు. అధికారం కోసం బాబు, జగన్, పవన్‌లు వెంపర్లాడడం జుగుప్సను కలుగజేస్తుందన్నారు. వీరి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకొనేందుకు ప్రజలు మరొక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని , కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాశింశెట్టి శివప్రసాద్, అంబటి రాముడు, కాకుమాను ఉమ, పక్కెల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





## జగనన్న కాలనీల పై సమీక్ష సమావేశం

**కర్లపాలెం, డిసెంబర్28, ప్రభాతవార్త :** కర్లపాలెం మండలంలో అర్హులైన పేదలకు కేటాయించిన ఇళ్ళ స్థలాలు నిర్మించనున్న జగనన్న కాలనీల పై బుధవారం, హౌసింగ్ డిఈ శ్రీనివాసరావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ గ్రామీణ ప్రాంతాల్లో





ఇళ్ళనిర్మానం చెపట్టెలా ప్రభుత్వం విధించిన నిభందనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పంచాయితి కార్యదర్శులు ,విఆర్‌వోలు, సచివాలయ సిబ్బ ంది సూచించారు. అనంతరం ఎంపిడివో ఎలిషాబాబు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ సిబ్బందికి ఘనంగా సన్మానం

**కర్లపాలెం, డిసెంబర్28, ప్రభాతవార్త :** కర్లపాలెం మండలం పేరలిపాడు పంచాయితీ లో స్వచ్ఛభారత్ సిబ్బ ందిని బుధవారం ఘనంగా సత్కరించారు .పంచాయితి సర్పంచ్ కాగిత కరుణకుమార్ అధ్వర్యంలో సిబ్బ ంది ఇరువురిని శాలువాలు పూలమాలతో సత్కరించి నూతన వస్త్రాలు అందజేసారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఎలిషాబాబు



మాట్లాడుతూ ప్రతి రోజూ పంచాయితీలో పరిశుభ్రత గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పంచాయితీలో ఉన్న తడి, పోడి చెత్తను వేరువేరుగా సేకరించి గ్రామ పరిశుభ్రత కోసం పాటుపడుతున్న వారిని సత్కరించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్ర మంలో పంచాయితి కార్యదర్శి డి. వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బ ంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా బోధన చేయాలి

**బాపట్ల, డిసెంబర్28, ప్రభాతవార్త :** విద్యార్థులకు జాతీయ స్థాయిలో గుర్తింపు పోందేలా బోధన చేయాలని జిల్లా విదా ్యశాఖాధికారి జేవిజె రామారావు తెలిపారు. స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలఅవరణలో జిల్లాలోని అన్ని సిబిఎస్ఈ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం డిఈవో రామారావు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర



ప్రభుత్వం విద్యాభివృద్ధి కై ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాల్లో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు అన్ని సిబిఎస్ఈ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణా కార యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. విద్యార్థుల అధారిత, వత్తిడిలేని, నైపుణ్యాధారిత నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంలో 8వ తరగతిలో సిబిఎస్ఈ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దీనిలో బాగంగానే మొదటి దశగా కొన్ని పాఠశాలలకు సిబిఎస్ఈ గుర్తింపునిచ్చి అ పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ భవాణి, సమగ్రశిక్ష అసిస్టెంట్ ఎఎంఓ బిళ్ళా మోజెస్, ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌లుగా సింధూ. సుబ్రమణ్యం, సుజాత, సుమంజలీ, తదితరులు పాల్గొన్నారు.

## బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం వల్ల తెగుళ్ళు దూరం

### - రైతు సాధికార సంస్థ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ బి.వెంకటరామయ్య

**రాజుపాలెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** బీజామృతంతో విత్తనాలను విత్తన శుద్ధి చేయడం వలన ప్రధాన పంటకు ఎటువంటి తెగుళ్ళు ఆశించకుండా అధిక దిగుబడులు పొందవచ్చని రైతు సాధికారక సంస్థ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ బి. వెంకటరామయ్య అన్నారు. బుధవారం మండలంలోని గణపవరం, బలిజేపల్లి, ఉప్పలపాడు, ఇనిమెట్ల గ్రామాల్లోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల వివరాలను ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అదే విధంగా గణపవరం, కొత్తపాలెం



యూనిట్‌లోని ఐసిఆర్పిల యొక్క రిజిష్టర్లు, చిట్టా బుక్కులు పరిశీలించారు. రైతు భరోసా కేంద్రాల్లో ప్రకృతి వ్యవసాయం కింద ఈ క్రాప్ బుకింగ్ చేసిన రైతుల వివరాలను విఏఏ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇనిమెట్ల గ్రామంలో సామూహికంగా వరి విత్తనాలను బీజామృతంతో విత్తనశుద్ధి చేసి డెమోగా రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రోసూరు మాస్టర్ ట్రైనర్ టి. సైదయ్య, యూనిట్ ఇన్‌ఛార్జిలు టి. శ్రీనివాసరెడ్డి, కె. జ్యోతి, బాజీబాబు, వెంకటేశ్వర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తే వైకాపా ప్రభుత్వ ధ్యేయం

**క్రోసూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**

విద్యార్థుల భవిష్యత్తే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ జమీలా గఫూర్ అన్నారు. నాగవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ జమీలా గఫూర్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతి కోసం అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలను ప్రవేశపెట్టామన్నారు.

ఉన్నతమైన విద్య కోసం దేశంలో కెల్లా జగనన్న ప్రభుత్వమే ఎక్కువ ఖర్చు చేస్తుందన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఈ పథకాలను వినియోగించుకొని విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు సుభాని, మస్తాన్‌వలి, సహదేవరెడ్డి, శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీని కలిసిన మందపాటి

**పొన్నూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌ను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యాశాఖను సమర్ధవంతంగా నిర్వహించి జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని మందపాటి ప్రవీణ్‌ప్రకాష్‌కు సూచించారు. ఈ సందర్భంగా మందపాటి శేషగిరిరావు గ్రంథాలయ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని గ్రంథాలయ అభివృద్ధికి, ప్రతి గ్రామంలో డిజిటల్ గ్రంథాలయ ఏర్పాటుకు తీసుకొంటున్న చర్యల పట్ల వివరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల అభివృద్ధికి ఇంకా చేపట్టాల్సిన చర్యలపై ఇరువురి మధ్య కొద్దిసేపు చర్చ జరిగింది.



## విజ్ఞాన్స్ లారా అధ్యాపకురాలికి పీహెచ్‌డీ

**పొన్నూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలోని మేనేజ్‌మెంట్ స్టడీస్ డిపార్టుమెంట్ విభాగంకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ రామిశెట్టి వీ నాగశైలజకు గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఫణీంద్రకుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మీడియేటింగ్ అఫెక్ట్ ఆఫ్ టాలెంట్ డెవలప్‌మెంట్ ఆన్ ఎంప్లాయి అగిలిటీ అండ్ ఇన్నోవేషన్స్ అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని తెలియజేశారు. ఈమెకు ఏఎన్‌యూలోని హెచ్‌ఆర్ఎం అండ్ ఎంబీఏ(హెచ్ఏ)విభాగాధిపతి డాక్టర్ వీ. తులసీదాస్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. పీహెచ్డఈ పట్టా పొందిన రామిశెట్టి వీ నాగశైలజను ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



## బోయినను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ

**పొన్నూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు ఇటీవల అనారోగ్యంతో గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చేరారు. అక్కడ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ వైద్యశాలకు వెళ్ళి బోయిన శివనాగరాజును పరామర్శించారు. ఈ సందర్భంగా అనారోగ్యానికి గల



కారణాలను అడిగి తెలుసుకొన్నారు. నాగరాజు ఆరోగ్యపరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. రావి వెంకటరమణ వెంట వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, పెదకాకాని మండల పార్టీ అధ్యక్షుడు గొట్టిముక్కల పూర్ణచంద్రరావు తదితరులున్నారు.

## నేషనల్ స్కౌట్ జంబోరికి పొన్నూరు విద్యార్థులు ఎంపిక

**పొన్నూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీరామా మునిసిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు జనవరి 3వ తేదీ నుంచి జనవరి 11వరకు రాజస్థాన్‌లో జరిగే నేషనల్ స్కౌట్ జంబోరికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజర్‌బాబు తెలిపారు. పాఠశాలకు చెందిన ఆర్. రామాంజనేయులు నాయక్, ఎ. మేఘనాథ్, జి. రాజు, జి. వెంకటప్రవీణ్, పి. ఆదికేశవులు ఎన్నికయ్యారన్నారు. వీరు ఈ నెల 31వ తేదీన ఇక్కడి నుండి బయలుదేరి రాజస్థాన్ వెళ్తారని



చెప్పారు. అక్కడ జరిగే మార్చ్‌ఫాస్ట్, క్యాంప్ క్రాఫ్ట్స్, డ్రిల్, పయనీరింగ్ వంటి అనేక పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఈ విద్యార్థులకు గత రెండు నెలల నుంచి వివిధ దశలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందారన్నారు. నియోజకవర్గస్థాయిలో ఐదుగురు విద్యార్థులు మాత్రమే క్యాంపులో పాల్గొంటారన్నారు. ఆ ఐదుగురు పట్టణంలోని తమ పాఠశాల విద్యార్థులు కావడం సంతోషమన్నారు. ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, వైకాపా ట్రేడ్‌యూనియన్ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు షేక్ సైఫుల్లా వారికి అవసరమైన దుస్తులను ఉచితంగా అందజేయనున్నట్లు చెప్పారు. ఈ విద్యార్థులు రాజస్థాన్‌లో కూడా రాణించి జాతీయస్థాయిలో పొన్నూరు కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేయాలని ఆకాంక్షించారు.

## అంజుమన్ కమిటీకి రూ.2.50లక్షల విరాళం

**పొన్నూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ముస్లీం అభివృద్ధికి అంజుమన్-ఎ-ఇస్లామియా వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవలను గుర్తించి డాక్టర్ చిష్టి అల్తాఫ్ హుస్సేన్ శాశ్వత సభ్యత్వానికి సంబంధించిన ఫీజు చెల్లించి సభ్యత్వం పొందారు అనంతరం నూతనంగా



నిర్మింబోయే అంజుమన్ షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణంలో భాగంగా ఒక షాపు నిర్మాణానికి అయ్యే ఖర్చు రూ. 2.50లక్షలను అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము)కు అందజేశారు. ఈ సందర్భంగా అంజుమన్ కమిటి తరపున డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి కార్యదర్శి షేక్ మస్తాన్, జానీ బాషా, లాడెన్, మొల్లా నసీరుద్దీన్(బాషా) తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్షన్ తొలగింపు అక్రమం

**పొన్నూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** పేదలకు ప్రభుత్వం అందించే పెన్షన్‌ను ఆడిట్ పేరుతో తొలగించడం అన్యాయం, అక్రమమని టిడిపి నాయకులు అన్నారు. ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. పొన్నూరు నియోజకవర్గంలో సుమారు నాలుగువేల పెన్షన్లను తొలగించేందుకు పెన్షన్‌దారులకు నోటీసులు అందజేశారని చెప్పారు. పెన్షన్ స్కీము పెట్టినప్పటి నుండి



తీసుకొంటున్న పెన్షన్లను కూడా తొలగించడం ధారుణమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆడిట్ జరుగుతుందని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక గతంలో ఇటువంటి ఆడిట్ ఎప్పుడూ జరగలేదన్నారు. పేద ప్రజల పెన్షన్ల విషయంలో కూడా సీఎం అబద్ధం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపి అధికారంలోకి వస్తే రూ. 2వేల పెన్షన్‌ను రూ. 3వేలు చేస్తామని ఎన్నికల్లో ప్రకటించి అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరచిపోవడం శోచనీయమన్నారు. మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పిన జగన్మోహనరెడ్డి అన్ని విషయాల్లో మాట, మడమలను తిప్పారన్నారు. తొలగించేందుకు పెన్షన్‌దారులకు ఇచ్చిన నోటీసులను తక్షణమే వెనక్కు తీసుకొని ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని, ఇచ్చిన మాటపై నిలబడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, షేక్ బాజిసాహెబ్, చలమశెట్టి సీతారామయ్య, లక్ష్మీనారాయణచౌదరి, బండారు వంశీ, పిన్నమనేని కోటేశ్వరరావు, ఎద్దు సోంబాబు తదితరులున్నారు.


## పసుపులేటి మృతి పార్టీకి తీరనిలోటు

**పొన్నూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** యాజలి మాజీ ఎంపిటీసి పసుపులేటి సుబ్బారావు అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పసుపులేటి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సుబ్బారావు కర్లపాలెం మండలానికి అధ్యక్షుడిగా, యాజలి నీటి సంఘాల అధ్యక్షులుగా, యాజలి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులుగా సమాజానికి సేవలు అందించారని నరేంద్రకుమార్ కొనియాడారు. నరేంద్రకుమార్ వెంట పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.



## లక్ష్యాన్ని ఎంచుకొని-ఇష్టంతో చదవాలి

**పొన్నూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఇష్టంతో చదవాలని ఎంపిపి భవనం పద్మలీల సూచించారు. పట్టణంలోని శ్రీరామా మునిసిపల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు డిజిటల్ ట్యాబ్‌లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజర్‌బాబు అధ్యక్షత వహించారు. పద్మలీల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి అమలు చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు కూడా కార్పోరేట్ తరహాలో విద్యను అందిస్తుందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చేసిందన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ఆలోచన చేయాలన్నారు. రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బడ్జెట్‌లో కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయింపులు చేసి అమలు చేస్తున్నారన్నారు. పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా జగన్మోహనరెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన మార్పులను తెచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు అవసరమైన విద్య, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేశాయన్నారు. వైకాపా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షలకు కూడా తయారయ్యే విధంగా చదవాలన్నారు.




ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సర్వతోము ఖాభివృద్ధికి తోడ్పడాలన్నారు. మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ మాట్లాడుతూ మండలంలో వివిధ పాఠశాలల్లో 8వ తరగతి అభ్యసిస్తున్న 877మంది విద్యార్థులకు రూ. 2.81కోట్లు విలువ చేసే ట్యాబ్‌లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సభలో జడ్పీటీసీ కర్లపూడి రమేష్, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), కెప్టెన్ షేక్ మస్తాన్, మల్లెల రాజు, మూర్తిరాజు తదితరులు ప్రసంగించారు.

# ప్రతి ఇంటికి తిరిగి బియ్యం ఇవ్వకుంటే కఠిన చర్యలు

**తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్**

**కారంపూడి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి తిరిగి రేషన్ బియ్యం సరుకులు ఇవ్వకుంటే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నుంచి రేషన్ బియ్యం, నిత్యావసర సరుకులు ఉదయం



7:30 గంటల నుంచే అందించాలని డీలర్లను ఆదేశించారు. రోజుకు 150 కార్డుల వరకు ప్రతి ఇంటికి తిరిగి బియ్యం ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రేషన్ డీలర్లపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరుకుల పంపిణీకి ఎండీయూ ఆపరేటర్లకు రేషన్ డీలర్లు సహకరించాలని కోరారు. జనవరి నుంచి కందిపప్పు, పంచదార వంటి నిత్యావసర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈసమావేశంలో సీఎస్‌డీటీ మురళి, డిప్యూటి తహసీల్దార్ కీర్తి స్రవంతి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# బృందావనం ఫ్యామిలి ఫుడ్ కోర్టు ప్రారంభం

**మాచర్ల, డిసెంబరు 28 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని రింగురోడ్డు సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన బృందావనం ఫ్యామిలి ఫుడ్ కోర్టును బుధవారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, శ్రీనివాసశర్మ, డాక్టర్ రామకోటయ్య, కామనబోయిన కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం అధ్యక్షునిగా అంజి

**కారంపూడి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** కారంపూడి మండల గౌడ సంఘం అధ్యక్షునిగా దొంతా అంజి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ సైదులు ఆధ్వర్యాన మాచర్ల మండలం తాళ్లపల్లిలో జరిగిన సమావేశంలో అంజిని కారంపూడి మండల నూతన అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా గౌడ సంఘాన్ని అభివృద్ధి చేసి ప్రభుత్వ పథకాలు గౌడ సంఘీయులకు అందేలా కృషి చేయాలన్నారు. అనంతరం నియామకపత్రాన్ని అందించి దుశ్శాలువలతో సన్మానించారు.



# ఇంటింటికి వెళ్లి అభివృద్ధిని వివరించండి

**పిన్నెల్లి వెంకటరామిరెడ్డి**

**మాచర్ల, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో అభివృద్ధిని వివరిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట రామిరెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో ఆయన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, పార్టీ శ్రేణులతో సమావేశమై పలు సూచనలు చేశారు. గడపగడపకు మన



ప్రభుత్వంలో పాల్గొంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. నవరత్నాలపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కుటుంబం పొందిన లబ్ధిని వివరించాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లోనూ జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి అయ్యేలా మనంతరం కృషి చేద్దామని వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, బూడిద శ్రీను, జడ్పీటీసీ మల్లుస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలిసి పనిచేద్దాం...తిరిగి విజయం సాధిద్దాం

**దుర్గి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** అందరం కలిసి పనిచేసి తిరిగి విజయం సాధిద్దామని వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం దుర్గి వాసవీ కళ్యాణ మండపంలో గ్రామ వాలంటీర్లకు, సచివాలయ కన్వీనర్లకు జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భవిష్యత్తు



లో మన అందరికి మంచి అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు పార్టీ విజయానికి కృషి చేసి తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేద్దామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అరు ్హలైన ప్రతి ఒక్కరికి అందేవిధంగా కృషి చేయాలన్నారు. శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గడప గడప కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే దిశలో కృషి చేస్తున్నారని అదేబాటలో మనం కూడా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేద్దామన్నారు.

గ్రామానికి వచ్చిన వెంకట్రామిరెడ్డిని పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, ఎంపిటిసి సభ్యులు నక్కనబోయిన సీత, కటకం గోపాల్, గ్రామ సర్పంచ్, చాట్ల శాంతరమేష్, వైసిపి నాయకులు ఎగటీల బుచ్చిబాబు, ఉన్నం వెంకటేశ్వర్లు, కటకం చిన్నవెంకటయ్య, తోటకూర వెంకటేశ్వర్లు, షేక్.హుస్సేన్, గంగవరపు వెంకటరెడ్డి, జక్కా రమేష్, మద్దికర శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, కపలవాయి వెంకటప్పయ్య, కపలవాయి సూర్యనారాయణ, కొనకంచి చిన్నబ్బాయి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసి కృషి చేయాలి

**- మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎర్రమల రామచంద్రారెడ్డి**

**విజయపురిసౌత్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** మాచర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ ఎర్రమల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం విజయపురి సౌత్‌లోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయపురి సౌత్‌లోని కాంగ్రెస్ పార్టీ



కార్యాలయం తలుపులు తీసి కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందన్నారు. దేశంలో రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరిచి కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన వ్యక్తులకు ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వచ్చిన కార్యకర్తలకు పులిహోర పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.బసవేశ్వర్‌రెడ్డి, జి.వి.సత్యనారాయణ, టి.శ్రీనివాసరాజు, గాదె పుల్లారెడ్డి, వంగపాటి నాగరాజు, బీర్నిడి ఏసు, మామిళ్ళపల్లి యలమంద, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ట్యాబ్‌లు సద్వినియోగ పర్చుకొని విద్యలో రాణించండి

**: మంత్రి విడదల రజని**

**యడ్లపాడు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా విద్యార్ధుల భవిష్యత్ తీర్చి దిద్దాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాఠశాలలో ఎనిమిదవ తరగతి అభ్యసించే విద్యార్ధులకు విలువైనటువంటి ట్యాబ్‌లు అందజేయటం జరిగిందని, కావున ప్రతి విద్యార్ధి ట్యాబ్‌లను సద్వినియోగ పర్చుకొని విద్యలో రాణించాలని వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని విద్యార్ధులకు ట్యాబ్‌లను అందజేసి అనంతరం ప్రసంగించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్ధులకు అవసరమైనటు వంటి విద్యకు మాత్రమే పరిగణలోకి తీసుకొని వీటిని సిద్ధంచేయటం జరిగిందని, ఇవి ఎటువంటి వాటికి ఉపయోగ పడవని, కావున ప్రతి విద్యార్ధి దీనిని సద్వినియోగ పర్చుకోవాలని, ఈ ట్యాబ్‌లలో బైజూస్ కంటెంట్ మాత్రమే అందుబాటులో ఉండేవిధంగా సిద్ధంచేయటం జరిగిందన్నారు. మండల పరిధిలోని 547మంది ఎనిమిదవ తరగతి విదా ్యర్ధులకు మరియు అరవై మంది ఉపాధ్యాయులకు మొత్తం 607ట్యాబ్‌లు మండలానికి రావటం జరిగిందని ఎంఇవో ఎ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్ధులు, స్థానిక నాయకులు, ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని ఇంటికి సాగనంపితేనే రాష్ట్రానికి విముక్తి

**: కొత్తపాలెం గ్రామ తెదెపా నాయకులు**

**యడ్లపాడు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్త పాలెం గ్రామంలో మంగళవారం రాత్రి తెలుగు దేశం పార్టీ అధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గ్రామంలోని ఎన్టీఅర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి గ్రామంలో



నిర్వహించారు. కార్యక్రమాన్ని క్లస్టర్ మూడు ఇంచార్జ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ రైతు అధ్యక్షురాలు మద్దూరి వీరారెడ్డి, యూనిట్ ఇంచార్జ్ మద్దిబోయిన దుర్గారావు, క్లస్టర్ అర్‌టిఎస్ కో అర్డినేటర్ నాగళ్ళ బ్రహ్మయ్య, కొత్తపాలెం గ్రామ పార్టీసీనియర్ నాయకులు అర్ బాబూరావు, అర్ అంకారావు పాల్గొని గ్రామంలో ఇంటింటికి పార్టీ నేతలు వెళ్లి అయా గ్రామంలోని సమస్యలను పార్టీ ఇచ్చిన కరపత్రాలను అందజేయటం జరిగిందన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సచివాలయ సిబ్బంది

**యడ్లపాడు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు అధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ సచివాలయ సిబ ్బందికి సంబంధించి గౌరవ వేతనాలు పెంపుదల చేసిన



సందర్భంగా సీఎమ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అభినందనలు తెలపటం జరిగిందన్నారు. అనంతరం అందరూ అనందోత్సవాలతో ఘనంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి అందరూకలసి సహపంతి భోజన కార్యక్రమం నిర్వహించారు.

# జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలలో విశ్వాసం కోల్పోయింది

**చిలకలూరిపేట, డిసెంబర్28, ప్రభాతవార్త:** జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని టిడిపి మహిళానేతలు అన్నారు. బుధవారం పట్టణంలోని13,14 వార్డులలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ మాటామంత్రి కరపత్రాలను పంచిపెట్టి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి జరీనాసుల్తానా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటిల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందన్నారు. జగన్మోహన్‌రెడ్డిది తీసివేతలు, కోతలు, కూల్చివేతల ప్రభుత ్వం అని ఆమె ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమరా రమాదేవి, పోపూరి లక్ష్మీ, ఉపాధ్యక్షురాలు మిద్దెల వనితాబాయి, 13వ వార్డు టిడిపి ఇన్‌చార్జి షేక్ ఫమిదా, టౌన్ మహిళ అధ్యక్షురాలు అద్దంకి అనితాబాయి, చిలకలూరిపేట టిడిపి సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ ఈదర అనంతలక్ష్మీ, 13,14 వార్డుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు రీడింగ్ ఆధారంగా ఫించన్లు తొలగించడం అన్యాయం

**: బిజెపి నాయకుడు ఆదిమూలం గురుస్వామి**

**చిలకలూరిపేట, డిసెంబర్28, ప్రభాతవార్త:**

కరెంటు బిల్లులు సాకుచూపించి ఫించన్లకు వృద్దులను, వికలాంగులను తదితర వర్గాలను అనర్హులుగా ప్రకటించడం, నోటీసులు ఇవ్వడం ఏమిటని బిజెపి ఓబిసి పల్నాడుజిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి ప్రశ్నించారు. ఈ మేరకు వినతిపత్రాన్ని బుధవారం మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావుకు అందించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ ఏన్నో సంవత్సరాలుగా గత ప్రభుత్వాలలో కూడా ఫించన్లు పొందుతున్న వృద్దులకు, వికలాంగులకు ఇది తీరని అన్యాయమన్నారు.



గత ప్రభుత్వాల హయాలలో చెల్లుబాటైన ఫించన్లు ప్రస్తుత ప్రభుత్వంలో ఎందుకు చెల్లుబాటుకావని ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభుత్వం కళ్లుతెరిచి సంబందిత ప్రభుత్వ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులకు వైకాపా పాలనలో ద్రోహం

**వినుకొండ, డిసెంబర్28, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్ రాజు ఆధ్వర్యంలో దళితులకు రావాలసిన 22 సంక్షేమ పధకాలు సీఎం జగన్మోహన్‌రెడ్డి రద్దు చేసినందుకు నిరసనగా మంగళగిరిలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి



కోటేశ్వరరావు, పాలపోగు బాల గురవయ్య, గర్నెపూడి ఈశ్వరయ్య, గుంజరి పున్నయ్య, రాంబాబు, కట్టెంపూడి బర్న, శిఖా రామయ్య, అమృతపూడి కోటేశ్వరరావు, బాబు, మాసిపోగు మరియ బాబు, ప్రభు తదితరులు పాల్గొన్నారు. దళితులకు వైకాపా ద్రోహం చేసిందన్నారు.

# విద్యార్ధులకు ట్యాబ్‌లు పంపిణీ

**నూజెండ్ల, డిసెంబర్28, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యారంగాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక నూతన సంస్కరణలు, సంక్షేమ పధకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలకేంద్రమైన నూజెండ్ల జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా బ్రమ్మనాయుడు



హాజరై విద్యార్థులకు ట్యాట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం విద్యారంగాభివృద్ధికై వందల కోట్లు నిధులు ఖర్చు చేస్తుందన్నారు. పేదలు ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప స్థాయికి చేరుకోవాలన్న సంకల్పంతో సీఎం జగన్ శ్రమిస్తున్నారని చెప్పారు. కార్య క్రమంలో మండల నాయకులు, అధికారులు, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**బొల్లాపల్లి మండలం......** మండలంలోని గుమ్మనంపాడు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ఎమె ్మల్యే బొల్లా బ్రహ్మనాయుడు ట్యాట్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. అలాగే పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్దులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**వినుకొండ, డిసెంబర్28, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని మున్సిపల్ ఛైర్మన్ సతీమణి షకీలా దస్తగిరి అన్నారు. స్థానిక జూనియర్ కాలేజి గ్రౌండ్‌లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడల్లో కూడా



రాణించాలన్నారు. గెలుపు ఓటములు సహజమని క్రీడా స్పూర్తితో మెలగాలని చెప్పారు. అనంతరం వాలీబాల్, కబడ్డీ పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేచురల్ హెల్త్‌కేర్ సొసైటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి శివశక్తి ఫౌండేషన్ సాయం

**బొల్లాపల్లి, డిసెంబర్28, ప్రభాతవార్త:** పలుకూరు తండా గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన బాణావత్ సక్రునాయక్, యువరాజ్ నాయక్ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పరామర్శించారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, వంటసామాన్లు, ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం తక్షణమే బాధిత కుటుంబాలకు గృహాలు



నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, తిప్పిశెట్టి వెంకటేశ్వరరావు, అర్ధలపూడి శ్రీను, ఎలిశెట్టి రంగయ్య, హనుమాన్ నాయక్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సాంస్కృతికోద్యమ సారధిగా ప్రజానాట్యమండలి

**: సిపిఐ పల్నాడుజిల్లా కార్యదర్శి ఎ మారుతి వరప్రసాద్**

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్28, ప్రభాతవార్త:** ప్రజా సాంస్కృతికోద్యమ సారధిగా ప్రజానాట్యమండలి పనిచేస్తుందని సిపిఐ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ మారుతి వరప్రసాద్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పార్టీ 98వ వార్షికోత ్సవం సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్య క్రమాలు, పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి బహుమతులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళకళ కోసం కాదు, కళ ప్రజలకోసమని తెలిపిన ప్రజా సంస్కృతికోద్యమ



సారధిగా ప్రజానాట్యమండలి నిలిచిందని తెలిపారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బావుటా ఎగురవేసింది ప్రజానాట్యమండలి అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజాసమస్యలపై పోరాడేది కమ్యూనిస్టుపార్టీనని, ప్రజలను చైతన్యవంతులను చేయడం, కార్మికుల హక్కులను కాపాడటంలో కమ్యూనిస్టుపార్టీ ఆనాటినుండి నేటివరకు పనిచేస్తునే ఉందని తెలిపారు. ప్రథమ బహుమతి కె యామిని,( మోడరన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్) ద్వితియ బహుమతి ఎం శ్రావణి( బ్రిలియంట్ స్కూల్ చిలకలూరిపేట), తృతియబహుమతి ఎస్‌కె షబీనా(బీఆర్‌ఐజి స్కూల్ పండరీపురం)గెలుపొందినట్లు మరికొంతమందికి కన్సోలేషన్ బహుమతులు వచ్చినట్లు తెలిపారు. న్యాయనిర్ణేతలుగా రిటైర్డ్ టెలికాం అధికారి ఎ శివయ్య, బైరాపట్నం రామకృష్ణ, బెల్లంకొండ భారతి, డాన్స్‌మాష్టర్ రవికుమార్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లా సిపిఐ సహయ కార్యదర్శి షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, ఎపి ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు మద్దుకూరి రవీంద్రబాబు, బైరపట్నం రామకృష్ణ, ఎఐటియుసి అధ్యక్షడు పేలూరి రామారావు, నాయుడు శివకుమార్, ఆరాధ్యల రామకృష్ణ, గాత్రం నాగయ్య, స్టాలిన్, బి నాగేశ్వరరావు, టి జీవరత్నం, సురభిరాజు, బి శేషయ్య, సిహెచ్ నాగేశ్వరరావు, వై సత్యనారాయణ, బొంతా భగత్‌సింగ్, మహిళ సమాఖ్య పట్టణ కార్యదర్శి లలితకుమారి, టి నరసింహారావు, బొంతా జీవరత్నం, విద్యార్ది సంఘనాయకులు ఎం సాయికుమార్, జాన్‌వెస్లి, రత్నాకర్, అనిల్, అద్దంకిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జీవవైవిధ్య దినోత్సవం

**నాదెండ్ల, డిసెంబర్28, ప్రభాతవార్త:** జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జీవవైవిధ్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జనవిజ్ఞానవేదిక పల్నాడుజిల్లా అధ ్యక్షుడు దార్ల బుజ్జిబాబు అధ్యక్షత వహించారు. ప్రధానోపాద్యాయుడు ఎ గురులింగం మాట్లాడుతూ జీవజాతు



లను కాపాడుకోవటం మనందరి భాద్యత అన్నారు. పర్యావరణ వినాశనం కారణంగా అనేక జీవజాతులు అంతరించిపోయాయని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి భాద్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు మేరిసుజాత, మల్లీశ్వరి, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావదినోత్సవం

**చిలకలూరిపేట, డిసెంబర్28, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిరా ్భవదినోత్సవాన్ని పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ పతాకాన్ని ఇంచార్జి యం రాధాకృష్ణ ఆవిష్కరించి, నాయకులు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అరి ్పంచారు. ఈ సందర్భంగా ఇంచార్జి యం రాధాకృష్ణ మాట్లాడుతూ కాం గ్రెస్



సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీద్వారా బ్రిటిష్ వారి విధానాలను అవలంబిస్తూ దేశ విక్షన్నతకు, విభజనకు కారణమవుతున్న బిజెపికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్యపోరాటం చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ చరిత్రను కూలంకషంగా అధ్యయనం చేసిన రామిశెట్టి సుబ్బారావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోవిందు శంకర శ్రీనివాసన్, ఉప్పుటూరు అనిల్‌కుమార్, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఎం ప్రసన్న, జాస్తి నాగాంజనేయులు, బేతంచర్ల రామకోటేశ్వరరావు, పార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**దాచేపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** శాసనసభ్యులు కె.యస్.లక్ష్మణరావు ఎన్.యం.యం.ఎస్ పరీక్షరాసే విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటిరియల్ పుస్తకాలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు యూటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ కార్యాక్రమం చేపట్టడం జరిగింది. విద్యార్థులు ఈ



ఎన్.యం.యం.ఎస్ పరీక్షల్లో స్కాలర్షిప్‌కు అర్హత సాధించాలని దాచేపల్లి యూటిఎఫ్ శాఖ పక్షాన కోరడమైనది. ఈ కార్యాక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుపి.శైలజ, యూటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వి.నాగేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్.మస్తాన్‌వలి, పాఠశాల ఉపాధ్యాయులు బాలరాజు, ప్రసాద్, వెంకట్రావ్, రవికుమార్‌నాయక్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్ళండి

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**పెదకూరపాడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడులో వాలంటీర్లు, నూతనంగా ఏర్పాటైన సచివాలయ కన్వీనర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంక్షేమం కోసం సిఎం జగన్ చేపట్టిన మహోన్నత వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అని అన్నారు. వారికి తోడు ఇప్పుడు పార్టీ తరపున సచివాలయ కన్వీనర్లను నియమించామన్నారు. వీరందరూ సమన్వయంతో పని చేస్తూ



ప్రజలకు మంచి చేయాలని సూచించారు. త్వరలో మరో ఇద్దరు గృహసారథులను నియమిస్తామని, వీరందరూ కలిసి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని ప్రతి ఇంటికి తెలిసేలా చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏదైనా పథకం అందాలన్నా నాయకులు, అధికారులకు లంచాలు ఇవ్వాల్సి వచ్చేదన్నారు. కానీ జగనన్న పాలనలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అసలైన వారధులు వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లేనన్నారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మంచి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్లు తెచ్చి అన్ని రకాల సేవలు ఇంటి ముందుకు తెచ్చామన్నారు. మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్ళే అవసరం లేకుండా సచివాలయంలోనే 12 రకాల సేవలు అందుతున్నాయన్నారు. సిఎం జగన్ సృష్టించిన సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థను అధ్యయనం చేయడానికి ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నారన్నారు. వీటన్నింటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు.

# అవినీతి రహిత పాలన అందిస్తున్నాం

**: ఎమ్మెల్యే శంకరరావు**

**క్రోసూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం అవినీతి రహిత పాలన అందిస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా క్రోసూరు సచివాలయం-1 పరిధిలో ఎమ్మెల్యే శంకరరావు బుధవారం పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ నవరత్న పథకాల ద్వారా ప్రతి ఇంటికి పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. క్రోసూరు సచివాలయ పరిధిలో రూ.10 కోట్లలో సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. జగనన్న కాలనీలలో



సుమారు 220 మందికి ఇళ్ళ స్థలాలకు సంబంధించి పట్టాలు ఇచ్చామన్నారు. నాడు-నేడు ద్వారా రూ.3.04 కోట్లతో పాఠశాలల అభివృద్ధి చేపట్టామన్నారు. రూ.15 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.25 లక్షలతో ముస్లిం కమ్యూనిటీ హాలు మంజూరు చేసి త్వరలో ప్రారంభిస్తామన్నారు. ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో రూ.1.49 కోట్లతో జలజీవన్ మిషన్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రూ.22 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.15 లక్షలతో మిల్క్ సెంటర్, రూ.11 లక్షలతో గ్రామ సచివాలయాన్ని అభివృద్ధి చేశామన్నారు.

# స్వాతంత్ర్య పోరాటంలో సిపిఐ పాత్ర మరువలేనిది

**: మునగోటి శ్రీనివాసరావు**

**పెదకూరపాడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** స్వాతంత్ర పోరాటంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ పాత్ర మరువలేనిదని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్ళూరు బస్టాండ్ సెంటర్‌లో సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్ చల్లపల్లి పానయ్య సిపిఐ జెండాను ఆవిష్కరించగా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులపై పోరాటాల సూక్తితో సిపిఐ అగ్రభాగంగా నిలిచిందని గుర్తు చేశారు. ముఖ్యంగా దేశ రాజకీయాల్లో యువనకపై విప్లవ కిరీటమై ఎగిసిన అరుణ కేతనం త్యాగాలతో పునీతమై పోరాటాలతో పదునెక్కిన కష్ట జీవుల ఆయుధం ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకవర్గంపై నిరంతరం పోరాటాల బావుటగా జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని దున్నే వాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు




పేదలకు పంపిణీ చేయడం, బ్యాంక్‌ల జాతీకరణలో కీలక భూమిక వహించిన ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాట్లు అగ్రగామిగా నిలిచిన ఎర్రజెండా సిపిఐ అని శ్రీనివాసరావు అన్నారు. పెదకూరపాడు పట్టణ సిపిఐ కార్యదర్శి పరగటి రాజు మాట్లాడుతూ 1925లో కాన్పూర్ దేశములో సిపిఐ ఏర్పడి 1926 డిసెంబర్ తో 98 సంవత్సరాలు సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించుకోవడం శుభపరిణామమన్నారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల కోసం ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజల పక్షాన ఉద్యమాలు చేపడుతుందని ఈ ఉద్యమాలలో ప్రజల భాగస్వాములై ఈనాటి ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే పోరాటాలు తప్ప మరొక ప్రత్యామ్నాయం లేదని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరు సిపిఐ శాఖ కార్యదర్శి దొడ్డా రాజు, జన్నుపాల కోటేశ్వరరావు, టి.ఆశీర్వాదం, దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో 24వ క్రీడా సంబరం

**సత్తెనపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** పట్టణంలోని గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో 24వ క్రీడా సంబరాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు 100,200,400 మీటర్ల పరుగు పందెం, లెమన్ స్పూన్, శాక్‌రేస్ వంటి పలు క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్.ఐ. రఘుపతిరావు, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావులు విజేతలకు బహుమతులను



అందజేశారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని వారు అన్నారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యాసంస్థల డైరెక్టర్ విజయభాస్కరరెడ్డి, రీజనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్, బ్రాంచ్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో అనీల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**సత్తెనపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** డ్రైయినేజీ ట్యాంక్ మరమ్మత్తులు చేస్తూ ప్రమాదవశాత్తు మృతిచెందిన తురకా అనీల్ కుటుంబానికి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వెంటనే మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి



మంజూరైన చెక్కును మృతుని తల్లిదండ్రులకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, కౌన్సిలర్ మేరీగ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో క్రీడల ప్రోత్సాహం అభినందనీయం

**పెదకూరపాడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో క్రీడల ప్రోత్సాహం అభినందనీయమని క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతాయని తహశీల్దార్ క్షమారాణి అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ, నెహ్రూ యువకేంద్ర గుంటూరు వారి సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడులోని జిఆర్‌సిఆర్‌కె శ్రీ చైతన్య హైస్కూల్ క్రీడా మైదానంలో బుధవారం క్లస్టర్ (బ్లాక్) స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమన్నారు. అనేక మంది యువత విద్యతో పాటు క్రీడలలో



రాణించినట్లయితే శారీరకంగా, మానసికంగా ఏ సమస్యనైనా ఎదుర్కొనే శక్తి కలుగుతుందన్నారు. ఎస్.ఐ. బి.వి.కృష్ణారావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సాధారణమన్నారు. ఓటమి - గెలుపుకు నాది అని తెలిపారు. ఓటమిని చూసి నిరాశ పడకుండా గెలుపు వైపు అడుగులు వేయాలన్నారు. లగడపాడు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు బత్తుల కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి క్రీడలను ప్రోత్సహిస్తున్న చైతన్య సమితి నిర్వాహకులు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వరరావు, జన చైతన్య సమితి నిర్వాహకులు దాసరి విజయ్‌బెన్నిబాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనీల్‌కుమార్, విఆర్‌ఓలు ఎన్.నరసింహారావు, అధినేత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ కుటుంబానికి న్యాయం చేయాలి : జనసేన

**సత్తెనపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన యువకుని కుటుంబానికి మూడు రోజుల్లో న్యాయం చేయాలని లేని పక్షంలో బాధితులకు అండగా జనసేన పార్టీ ఉద్యమిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు డిమాం డ్ చేశారు. బాధిత



కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కును మంత్రి అంబటి రాంబాబు వెంటనే అందజేసి బాధిత కుటుంబానికి క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో సత్తెనపల్లిలో అభివృద్ధి పేరిట మంత్రి అంబటి ఎంత దోచుకున్నారో బయటపెడతామని, సంక్రాంతి సంబరాల పేరుతో ముగ్గుల పోటీల టిక్కెట్లను అమ్ముకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తవిటి భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి స్కాలర్‌షిప్ వృద్ధులకు రగ్గులు దుప్పట్ల పంపిణీ

**పెదకూరపాడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని అబ్బురాజుపాలెం గ్రామంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థి నంబూరు నేహాకు స్కాలర్‌షిప్ అందజేశారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ మాగులూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా వేల మందికి



సహాయ సహకారాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తూ, వృద్ధులు, వితంతువులకు చేయుతనిస్తూ విద్యార్థులకు బాలవికాస్ కేంద్రాలు నడిపిస్తూ మాగులూరి ఫౌండేషన్ ముందుకు నడుస్తుందని ప్రవాసాంధ్రులు భానుప్రకాష్ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటంలా ప్రతి ఒక్కరికీ సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండవీటి ప్రసాద్, కృష్ణారావు, సిద్ధయ్య, వాసు, కోటేశ్వరరావు, పద్మజ పాల్గొన్నారు.

# మంత్రి రాంబాబుపై అణుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి అరెస్ట్

**సత్తెనపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబుపై అణుచిత వ్యాఖ్యలు మాట్లాడి సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి దానిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన రామిశెట్టి లక్ష్మీనారాయణ అనే వ్యక్తిని బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల ధూళిపాళ్ళ గ్రామం వద్ద జనసేన పార్టీ నిర్వహించిన సభలో రామిశెట్టి లక్ష్మీనారాయణ అణుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా పని చేస్తున్న వళ్ళెం నరసింహారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారించిన పోలీసులు లక్ష్మీనారాయణను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షులను కలిసిన మండల అధ్యక్షులు

**సత్తెనపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**

తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడును మండల పార్టీ నూతన అధ్యక్షులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియామకానికి సహకరించినందుకు వారు అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు పార్టీని బలోపేతం చేసేందుకు నియోజకవర్గంలో గట్టిగా కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, రూరల్ మండల పార్టీ



అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, రాజుపాలెం అధ్యక్షులు పళ్లపల్లి పెద్దిరాజు, రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి భీమినేని వందనాదేవి, పార్టీ కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి ఆళ్ళ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాం

**: మంత్రి అంబటి**

**నకరికల్లు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందించామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం సచివాలయ కన్వీనర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కాపులకు పవన్‌కళ్యాణ్ శనిలా పట్టారని విమర్శించారు. గత మూడేళ్ళుగా ప్రజలకు మేలు జరుగుతుంటే చూడలేకపోతున్నారని తెలిపారు. ఎన్నికల



హామీలను చెప్పినవి చెప్పినట్లుగా అమలు చేయడం జరిగిందన్నారు. పింఛన్లను రూ.2750లకు పెంచడం జరిగిందని మంత్రి అంబటి రాంబాబు వివరించారు. మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి మాట్లాడుతూ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. రూ.15 లక్షల విలువైన హారాన్ని విజేతలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు వెన్నా హనుమారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, డాక్టర్ గీతాహసంతి, సర్పంచ్ పి.అంజమ్మ, ఎంపిపి అనురాధ, వైస్ ఎంపిపి మేడం ప్రవీణ్‌రెడ్డి, మండల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో వ్యవస్థాపక దినోత్సవం

**నరసరావుపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** సిపిఐ ఆధ్వర్యంలో వ్యవస్థాపక దినోత్సవాన్ని పట్టణంలో బుధవారం నిర్వహించారు. స్థానిక సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చిరు వ్యాపారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి నాయకత్వం వహించిన కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య మాట్లాడారు. 98 సంవత్సరాలుగా పేదల పక్షాన సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిందని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సైదా పాల్గొన్నారు.

# రొంపిచర్లలో టిడిపి నాయకుల పర్యటన

**రొంపిచర్ల, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రొంపిచర్లలో తెలుగుదేశంపార్టీ జిల్లా ఇన్‌చార్జి జి.వి.ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు బుధవారం పర్యటించారు. ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడారు.



వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ హయాంలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. దేశంలో అప్పులు తెచ్చుకోవడంలో మాత్రం ముందంజలో ఉందన్నారు. పింఛన్లు తొలగించడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లపై బ్రతికేవారికి పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. అసమర్ధ పాలనతో ప్రజలు తీవ్రంగా కష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. గడిచిన మూడున్నర ఏళ్ళ కాలంలో ఏ వర్గం వారు సంతోషంగా లేరని విమర్శించారు. ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు తగిన బుద్ధిచెప్తారని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, కడియాల రమేష్, కుమ్మెత కోటిరెడ్డి, పులిమి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నరసరావుపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం జిల్లా పార్టీ అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను అలెగ్జాండర్‌తో పాటు నాయకులు రాధాకృష్ణ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవో హూమ్ సమావేశాన్ని ఏర్పాటు చేసి బెనర్జీ అధ్యక్షతన కాంగ్రెస్‌పార్టీ స్థాపనకు సంబంధించి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గాంధీ, నెహ్రూ, మదన్‌మోహన్,



చిత్తరంజన్, లజపతిరాయ్, సుభాష్‌చంద్రబోస్, వల్లభాయ్‌పటేల్, ఆజాద్ వంటి యోధులతో కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటం చేసిందన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో ఎన్నో విజయాలను సాధించిందని తెలియజేశారు. రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న యాత్ర విజయవంతంగా సాగుతుందని అలెగ్జాండర్ సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనీల్, కృష్ణ, బాష, కరీమూన్, శివ, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో గోపిరెడ్డి, గురజాలలో కాసు మహేష్‌రెడ్డి పోటీ చేస్తారు

**: మాజీమంత్రి కాసు**

**నరసరావుపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గురజాల నియోజకవర్గంలో కాసు మహేష్‌రెడ్డి పోటీ చేస్తారని, ఇందులో ఎటువంటి అపోహలకు స్థానం లేదని మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానం ఆదేశానుసారం ఆ పార్టీ తరపున శాసనసభ స్థానాలకు అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. కొంత అనారోగ్యంతో పాటు కరోనా వలన తమ కుటుంబ అభిమానులను కలిసేందుకు ఎక్కువ సమయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. రాజకీయాలలో క్రియాశీలకంగానే తాను ఉన్నానని తెలియజేశారు. ఇప్పటి నుండి అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.



ఇటీవల కొంత మంది అగంతకులు ఉద్దేశపూర్వకంగానే ఫ్లెక్సీ వివాదాన్ని సృష్టించారని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలకు నరసరావుపేటలోనే ఉంటానని, అభిమానులు ఆ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానిస్తూ మీ రాక మా కోరిక అంటూ ఫ్లెక్సీలలో నినాదాన్ని పెట్టడం జరిగిందన్నారు. ఫ్లెక్సీ వివాదం చాలా చిన్నదని తెలియజేశారు. నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి తెలియజేశారు. జనవరి 1వతేదీన అందరికీ అందుబాటులో ఉంటానని కాసు కృష్ణారెడ్డి తెలిపారు.

# డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్‌లో ఉచిత మెగా గుండె వైద్య శిబిరం

**నరసరావుపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్స్, హైదరాబాద్‌కు చెందిన అపోలో హాస్పటల్స్ సంయుక్తంగా ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ నెల 29న ఉదయం 10 గంటల నుండి వైద్య శిబిరంలో పరీక్షలు, వైద్యసేవలు ప్రారంభం అవుతాయన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలియజేశారు. గుండెకు సంబంధించిన క్యాత్‌ల్యాబ్ ప్రొసీజర్స్ వంద కేసులు పూర్తి చేసిన సందర్భంగా వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ.గోపాలకృష్ణ గోకలే, డాక్టర్ కె.ఎస్.గిరీష్, డాక్టర్ కె.వి.రమణ, డాక్టర్ ఎస్.దేవిదత్, డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సేవలను అందించనున్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్న వారికి యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టీ తదితర సేవలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. పాత మెడికల్ రిపోర్టులను వెంట తెచ్చుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి కోరారు.

# విక్టరీ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

**నరసరావుపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** విక్టరీ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళాను ఈ నెల 30వతేదీన నిర్వహిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ ఒద్దుల సుబ్బారెడ్డి బుధవారం తెలియజేశారు. క్యాంపస్ డ్రైవ్‌లో ఐసిఐసిఐ బ్యాంక్, ఎస్‌బిఐ బ్యాంక్, అపోలో ఫార్మసీ, గోల్డ్‌మెన్ సంస్థ, హెచ్‌సిఎల్, డెక్కన్, జె.పి.మోర్గాన్, ముత్తూట్ గ్రూప్, టైమ్స్‌ప్రో తదితర ప్రముఖ సంస్థలు మెగా జాబ్‌మేళాలో పాల్గొంటాయని తెలియజేశారు. వ ందలాది ఉద్యోగాలు ఆయా సంస్థల్లో ఉన్నట్లు తెలియజేశారు. టెన్త్ నుండి ఇంటర్, డిగ్రీ, బిఎస్సీ, కెమిస్ట్రీ, ఎంఎస్సీ, బిటెక్, ఎంబిఏ, బికాం అర్హతలు ఉన్నవారు జాబ్‌మేళాకు హాజరు కావచ్చన్నారు. తుని, హైదరాబాద్, వైజాగ్, చెన్నై, నోయడ, నరసరావుపేట తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. 30వతేదీన నిర్వహించే జాబ్ మేళాకు విక్టరీ డిగ్రీ కళాశాలలో అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలియజేశారు. జాబ్‌మేళా కార్యక్రమాన్ని విద్యార్థులు, నిరుద్యోగులు వినియోగించుకోవాలన్నారు. తమ కళాశాలతో పాటు ఇతర అన్ని కళాశాలల నుండి విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని, భవిష్యత్తులో మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహిస్తామని విక్టరీ డిగ్రీ కళాశాల ఛైర్మన్ ఒద్దుల సుబ్బారెడ్డి తెలియజేశారు.

# కరోనా ఆంక్షలు ఎత్తివేతతో ప్రపంచ యాత్రపై చైనీయుల ఆసక్తి!



**చైనా, డిసెంబరు 28:** దాదాపు మూడేళ్లపాటు జీరోకొవిడ్ పాలసీ కారణంగా దేశానికే పరిమితమైన చైనీయులు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పర్యటనలకు సిద్ధమవుతున్నారు. జనవరి 8వ తేదీ నుంచి చైనాలో కొవిడ్ క్వారంటైన్ నిబంధనలు పూర్తిగా సడలించనున్నట్లు మంగళవారం ప్రకటించిన విషయం విదితమే. దీంతో అక్కడి ప్రజలు ప్రపంచ పర్యటక స్థలాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సోమవారం దీనికి సంబంధించిన వార్తలు వెలువడినప్పటి నుంచి ట్రావెల్ వెబ్‌సైట్‌లకు రద్దీ విపరీతంగా పెరిగింది. చైనా మీడియా లెక్కల ప్రకారం, నిబంధనల సడలింపుపై ప్రచారం మొదలైన అరగంటలోనే ట్రావెల్ సైట్ల కోసం వెతికిన వారి సంఖ్య ఒక్కసారిగా 10 రెట్లు పెరిగింది. చైనా ట్రావెల్ ఏజెన్సీ క్యానరా వద్ద విమానాలపై ఆరా తీసిన వారి సంఖ్య ఏడు రెట్లు ఎక్కువగా ఉంది. మరోవైపు రోజువారీ విమానాల సంఖ్యపై పరిమితిని కూడా చైనా ఎత్తివేసింది. దీంతో పాటు జనవరి 8వ తేదీన కొవిడ్ స్థాయి తగ్గించి బి-గ్రేడ్ ఇన్ఫెక్షన్‌గా ప్రకటించనుంది. మరోవైపు భారీ సంఖ్యలో ప్రజలు విదేశాలకు వెళ్లకుండా చూసేందుకు చైనా గ్రూప్, ప్యాకేజీ ట్రావెల్స్‌ను నిషేధించిందని డ్రాగన్ ట్రెయిల్ ఇంటర్నేషనల్ అనే మార్కెటింగ్ కంపెనీ పేర్కొంది. చైనీయులు ఎక్కువగా మకావ్, హాంకాంగ్, జపాన్, థాయ్‌లాండ్, దక్షిణ కొరియాకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొవిడ్‌కు ముందు 2019లో చైనా నుంచి యేడాదిలో 15.5 కోట్ల మంది ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. కొవిడ్ మొదలైన 2020లో ఈ సంఖ్య రెండుకోట్లకు పడిపోయింది. దీంతో ఈ సారి జనవరి 22తో మొదలయ్యే లూనార్ న్యూఇయర్‌లో వివిధ ప్రాంతాల్లోని తమ బంధువులను కలుసుకొనేందుకు ఏర్పాట్లు చేసుకొంటున్నారు. మరో పక్క చైనా కొవిడ్ వేవ్‌ను చూసిన చాలా దేశాలు అక్కడి నుంచి వచ్చేవారిపై కఠిన ఆంక్షలను విధించాయి. ముఖ్యంగా చైనా పర్యాటకులు జపాన్ వెళ్లడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. కానీ జపాన్ మాత్రం చైనా నుంచి వచ్చే పర్యాటకులపై ఆంక్షలు విధించింది. జపాన్ చేసుకొన్నాక కొవిడ్ పరీక్షలో నెగెటివ్ రావాలని, లేని పక్షంలో కనీసం వారం రోజులు క్వారంటైన్ ఉండాలని పేర్కొంది. ఇక భారత్‌లో కూడా చైనా కొన్ని ఇతర దేశాల నుంచి వచ్చే వారికి కూడా కొవిడ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే దేశంలోకి ప్రవేశం ఉంటుంది.

## మంచు తుఫాన్.. ఆయా దేశాల్లో
# మిగిల్చిన విషాదాలు

**వాషింగ్టన్, డిసెంబరు 28:** హిమ విస్ఫోటం అమెరికాను వణికిస్తోంది. మంచు తుఫాన్ కారణంగా అమెరికా జనజీవనం స్తంభించిపోయింది. సరస్సులో పడి గుంటూరు జిల్లాకు చెందిన దంపతులు చనిపోవడం విషాదాన్ని నింపింది. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రుకు చెందిన ముద్దన నారాయణ, హరిత జారిపడి సరస్సులో గల్లంతయ్యారు. అమెరికా ఆరిజోనాలో టూర్‌కు వెళ్లాయి మూడు కుటుంబాలు. 11 మంది టూర్‌కు వెళ్లగా నారాయణ రావు ఫ్యామిలీ ఫోటో కోసం యత్నించింది. ఈ క్రమంలో నారాయణ రావు కింద ఉన్న మంచు కరిగి లోపలికి వెళ్లిపోయాడు. అతన్ని రక్షించేందుకు భారన, ఆమెను కాపాడేందుకు మరో తెలుగు వ్యక్తి గోకుల్ మేడీ శెట్టి వెళ్లారు. అక్కడున్న వారు రక్షించేందుకు యత్నించినా, ప్రయత్నం సఫలీకృతం కాలేదు. ప్రమాదంలో నారాయణ రావు, ఆయన భార్య హరిత, విశాఖ జిల్లాకు చెందిన గోకుల్ ప్రాణాలు కోల్పోయారు. అమెరికాలో ఉన్న తమ వారు ఎలా ఉన్నారో అని మన దేశంలో చాలా మంది టెన్షన్ పడుతున్నారు. అమెరికాలో చోటుచేసుకున్న మంచు తుఫాన్ ఘటనలు గతంలోనూ కొన్ని దేశాల్లో చోటు చేసుకుని తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఇరాన్‌లో 1972లో మంచు తుఫాన్ బీభత్సం సృష్టించింది. మంచు తుఫాన్ దాటికి ఏకంగా 4వేల మంది ప్రాణాలు కోల్పోయారు. తుఫాన్ కారణంగా 26 పీట్ల మంచు కురిసింది. 200 గ్రామాలను పూర్తిగా మంచు కప్పేసింది. వారం రోజుల పాటు కురిసిన మంచు కారణంగా వీస్ కాన్ సిన్ అనే ప్రాంతం పూర్తిగా మంచులో కూరుకుపోయింది. అఫ్ఘానిస్థాన్‌లో 2008లో మంచు తుఫాన్ జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. 2008 జనవరి 10న ప్రారంభమైన మంచు తుఫాన్ కారణంగా ఉష్ణోగ్రతలు -30 డిగ్రీలకు పడిపోయింది. 180 సెంటిమీటర్ల మంచు కురిసింది. ఈ మంచు తుఫాన్ కారణంగా మొత్తం 926 మంది కన్నుమూశారు. చరిత్రలో మూడో అతిపెద్ద మంచు తుఫాన్‌గా ఈ విషాదం నిలిచింది. మంచు తుఫాన్ కారణంగా లక్ష గొర్రెలు, మేకలు చనిపోయాయి. 3,15,000 పశువులు మృత్యువాత పడ్డాయి. బాంబ్ సైక్లోన్ మాదిరే 1888లో అమెరికాలో తీవ్ర మంచు తుఫాన్ సంభవించింది. ఆ ఘటనలో 400 మంది ప్రాణాలు కోల్పోయారు. 1900లో గాల్వెస్టన్ హరికేన్ అమెరికా చరిత్రలోనే అతిపెద్ద విపత్తుగా నిలిచింది. తుఫాన్ కారణంగా సుమారు 8వేల మంది మరణించారు. 1950, 1993లో అమెరికాలో సంభవించిన తుఫాన్‌ల్లో 300 మంది మృతి చెందారు. 1996లో ఏర్పడ్డ మంచు తుఫాన్‌లో 154 మంది మృతి చెందారు. ప్రస్తుతం అమెరికాను బాంబు సైక్లోన్ కలవరపెడుతోంది. కెనడాలోను దీని ప్రభావం కొన సాగు తోంది. ఇప్పటికే అమెరికాలో ఈ హిమోత్పాతానికి మృతుల సంఖ్య 66కు చేరింది. అతి శీతల ప్రభావంతో ఇళ్లు, రోడ్లు, హోటళ్లు అన్ని మంచులో కూరుకుపోయాయి. మంచు ప్రభా వం 20కోట్ల మందిపై ఉంటుందని అధికారులు తెలిపారు. మంచు తుఫాన్ పరిణామాలపై ఎప్పటికప్పుడు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చాలా నగరాల్లో -40 డిగ్రీల కంటే తీవ్రమైన చలి నమోదవుతోంది. నప్లెస్‌లో -52 డిగ్రీల చలి నమోదైంది. మియామీలో కూడా -50 డిగ్రీల చలి రికార్డు అయింది. గతంలకు 71 మైళ్ల వేగంతో చలిగాలులు వీస్తు న్నాయి. 15 లక్షల మంది విద్యుత్ సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 41 యేళ్ల క్రితం అమెరికాలో సర్కస్ తుఫాన్ వల్ల 14 ఇంచుల మేర మంచు కురిసింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 188
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,77,647

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 188 కేసులు నమోదయ్యాయి. మృతి లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,647కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,483 మంది కోలుకోగా 3421మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,696కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,552కి చేరగా,79,87,972మంది వరకు కోలుకున్నారు.1,48,415మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,146కి చేరింది.అందులో 67,55,237మంది కోలుకున్నారు.71,551మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,854కి చేరింది.అందులో 40,30,299మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,377కి చేరింది.అందులో 35,56.273 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## జోడో యాత్రలో రాహుల్ భద్రతపై
# కాంగ్రెస్ ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సరైన భద్రత కల్పించాలని ఆ పార్టీ కేంద్ర ప్రభు త్వాన్ని కోరింది. రాహుల్ నిర్వహిస్తున్న 'భారత్ జోడో యాత్ర' భద్రతలో పలు ఉల్లంఘనలు జరిగాయని, రాహుల్‌కు సరైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాసింది. ఈ శనివారం ఢిల్లీలోకి ప్రవేశించిన తర్వాత యాత్ర భద్రతపై పలుమార్లు రాజీ పడ్డారని హోంమంత్రికి రాసిన లేఖలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణేగోపాల్ పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోకి వచ్చే ఢిల్లీ పోలీసులు భారీగా వస్తున్న జనాన్ని నియంత్రించడంలో విఫలం అయ్యారని చెప్పారు. అలాగే రాహుల్‌కు కేటాయించిన జడ్ ప్లస్ భద్రతను నిర్వహించడంలోనూ పూర్తిగా విఫలమయ్యారని లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, రాహుల్‌తో కలిసి నడిచే వారే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చిందన్నారు. భద్రత ఉల్లంఘన జరిగినా ఢిల్లీ పోలీసులు మౌన ప్రేక్షకులుగా మిగిలి పోయారని విమర్శించారు. మరో వైపు యాత్రలో పాల్గొన్న వ్యక్తులను ఇంటె లిజెన్స్ బ్యూరో విచారిస్తు న్నదని ప్రతిపక్ష పార్టీ ఆరోపించింది. హర్యా నాలోని గుర్గావ్‌లో పార్టీ దాఖలు చేసిన పోలీసు ఫిర్యాదును కూడా వేణుగోపాల్ ఉదహరించారు. హర్యానా రాష్ట్ర ఇంటెలిజెన్స్‌కు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు భారత్ జోడో యాత్ర కంటైనర్‌లలోకి అక్రమంగా ప్రవేశించారని చెప్పారు. కాగా హర్యానాలో సంకీర్ణ ప్రభుత్వానికి బిజెపి నాయకత్వం వహిస్తోంది. భారత భూభాగం అంతటా తిరిగేందుకు ప్రతి పౌరుడికి రాజ్యాంగ హక్కు ఉందని లేఖలో వేణుగోపాల్ పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర దేశంలో శాంతి, సామరస్యాన్ని తీసుకురావడానికి చేపట్టిన పాదయాత్ర.

ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడ కూడదు, కాంగ్రెస్ నాయకుల భద్రతపై రాజీపడకూడదు అని పేర్కొన్నారు.

# ఇది ఇస్రో నామ సంవత్సరం

- ఎన్నో ప్రయోగాలు.. ఎన్నెన్నో పరిశోధనలు.. ఎక్కడెక్కడో ప్రదర్శనలు
- సౌండింగ్ రాకెట్ల నుంచి ప్రైవేటు రాకెట్ల దాకా - బుల్లి రాకెట్.. బాహుబలి రాకెట్ - పిఎస్ఎల్‌వీలతో హ్యాట్రిక్.. షార్‌కు అసలైన కిక్
- ఒక్కటే పరాజయం.. మిగతా అన్నీ గఘన విజయాలే

( పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట-తడ)

అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు 2022 మరిచిపోలేని సంవత్సరం. ఇది ఇస్రో నామ సంవత్సరంగా చెప్పుకోవచ్చు. ఒకటి కాదు.. రెండు కాదు. ఎన్నో ప్రయోగాలు, పరిశోధనలతో ఈ ఏడాది గుర్తుండిపోయింది. అంతరిక్ష పరిశోధనలో ప్రపంచానికి మన సత్తా ఎప్పుడో చాటిచెప్పినప్పటికీ అది ఆషామాషీగా వచ్చింది కాదని చరిత్ర తిరగరాసే సామర్థ్యం తమకే ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు నిరూపించారు. ఇస్రో నూతన సారధి ఎస్.సోమనాథ్ ఈ ఏడాది బాధ్యతలు స్వీకరించిన తర్వాత చకచకా అంతరిక్ష ప్రయోగ కార్యక్రమాలు ముందుకు దూసుకెళ్లాయి. జనవరి 14న ఇస్రో నూతన సారధిగా ఎస్.సోమనాథ్ నియమితులయ్యారు. సరిగ్గా నెలరోజులకు ఫిబ్రవరి 14న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి-52 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. భూపరిశీలన కోసం ఇఓఎస్-4 ఉపగ్రహంతో పాటు మొత్తం మూడు ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి చేర్చింది. ఏడాది కాలం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తల్లో విజయ దరహాసం కనిపించింది. ఇది 2022కు తొలి గఘన విజయం. 2020లో రెండు ప్రయోగాలు మాత్రమే షార్ నుంచి చేపట్టారు. 2021లోనూ రెండు ప్రయోగాలే జరగ్గా, అందులో ఒక జిఎస్ఎల్‌వి ప్రయోగం విఫలమైంది. కరోనా అడ్డంకులు అన్ని రంగాలలాగే అంతరిక్ష రంగం మీద కూడా తీవ్ర ప్రభావం చూపించాయి. అయితే అడ్డంకులు తొలగిపోవడంతో 2022 ఇస్రోకు నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చినట్లయింది. జూన్ 23 ఫ్రెంచి గయానా నుంచి మన భారతీయ కమ్యూనికేషన్ డిటిహెచ్ ఉపగ్రహం జిశాట్ 24ను శాస్త్రవేత్తలు విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి చేర్చారు. సరిగ్గా వారంరోజుల వ్యవధిలో జూన్ 30న పిఎస్ఎల్‌వి సి-53 రాకెట్‌ను శ్రీహరికోట నుంచి సక్సెస్‌ఫుల్‌గా లాంచ్ చేశారు. పక్కా కమర్షియల్ ప్రయోగంగా మూడు సింగపూర్ దేశ ఉపగ్రహాలను ఈ రాకెట్ రోదశిలో ప్రవేశపెట్టింది. ఇది తిరుపతి జిల్లాలో శ్రీహరికోట చేరిన తర్వాత జరిగిన తొలి రాకెట్ ప్రయోగం.



**ప్రయోగాత్మక రాకెట్ ఎస్ఎస్ఎల్‌వి డి-1:** భారత శాస్త్రవేత్తలు తక్కువ దూరం ఎత్తులో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి కొత్త తరహాగా స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి) సిరీస్‌కు ఈ ఏడాది శ్రీకారంచుట్టారు. ఆగస్టు 7న శ్రీహరికోట నుంచి ఈ బుల్లి రాకెట్‌ను ప్రయోగించారు. అయితే ఆజాది శాట్, ఇఓఎస్-2 ఉపగ్రహాలతో అంతరిక్షంలోకి దూసుకెళ్లిన రాకెట్ దిశ మారింది. ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు, అటు ఆజాది శాట్ ఉపగ్రహాన్ని రూపొందించిన బుల్లి శాస్త్రవేత్తలు కూడా నిరాశ చెందారు.

## ‘ షార్’ 2022 సింహావలోకనం

**వన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగంతో మహర్దశ:** యూకేకి చెందిన వన్‌వెబ్ కంపెనీ వారి 36 ఉపగ్రహాల శ్రేణిని మన జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించడంతో ఇస్రో శాస్త్రవేత్తలు సత్తా చాటారు. ప్రపంచ వ్యాప్తంగా మనపేరు మార్మోగిపోయింది. ఎల్‌విఎం-3 పేరుతో ఈ అతిపెద్ద బాహుబలి రాకెట్ వెయ్యి కోట్ల ఆదాయాన్ని ఇస్రోకు ఆర్జించిపెట్టింది. అంతరిక్ష పరిశోధనలలో ప్రపంచ అగ్రదేశాలన్నీ మన వైపు చూసేలా ఈ రాకెట్ ప్రయోగం గఘన విజయం సాధించింది.

**తొలి ప్రైవేటు రాకెట్:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆరు దశాబ్దాల చరిత్రలో నవంబర్ 18న మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ ప్రయోగంతో సరికొత్త దారులు తెరిచింది. ఒక ప్రైవేటు రాకెట్‌ను మన శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. హైదరాబాద్‌లోని స్కైరూట్ సంస్థ విక్రమ్-ఎస్ పేరుతో ఈ రాకెట్‌ను తయారు చేసి ఇక్కడి నుంచి ప్రయోగించింది. ఈ ప్రారంభోత్సవం తర్వాత ఎన్నో అంకుర సంస్థలు తమ రాకెట్లను ఇక్కడి నుంచే ప్రయోగించడానికి ముందుకొస్తున్నాయి. దేశంలోనే ఇది ఒక సరికొత్త విప్లవంగా భావిస్తున్నారు. అగ్నికుల్ అనే మరో సంస్థ ఏకంగా షార్‌లో ఒక చిన్న లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించుకొని ప్రయోగానికి సిద్ధమవుతోంది. నవంబర్ 26న పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్‌తో సముద్రాలపై అధ్యయనం కోసం ఇఓఎస్-6 ఉపగ్రహాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. మొత్తం తొమ్మిది ఉపగ్రహాలను రెండు వేర్వేరు కక్ష్యలలో ప్రవేశపెట్టడం ద్వారా ఎక్కడైనా తమ పరిశోధనా సామర్థ్యాన్ని విజయవంతంగా ప్రదర్శిస్తామని చాటిచెప్పారు.

**దేశ వ్యాప్తంగా ఇస్రోకు విస్తృత ప్రచారం:** శ్రీహరికోట నుంచి ప్రయోగించే రాకెట్ల ప్రయోగాల, ఉపగ్రహాల ఉపయోగాల గురించి 2022లో దేశ వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించారు. విజ్ఞాన మహోత్సవాలతో పాటు యువికా కార్యక్రమంతో యువ వైజ్ఞానిక సదస్సులు ఏర్పాటు చేశారు. ఇస్రో దేశ వ్యాప్తంగా ఆజాద్‌కి అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తోంది. కేవలం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో సరిపెట్టుకోకుండా ఈసారి ఇస్రో కార్యక్రమాలు దేశ వ్యాప్తమయ్యాయి. తిరుపతి ఎస్‌వి యూనివర్శిటీ, చెన్నై, గుంటూరు ఎస్ఆర్ఎం యూనివర్శిటీ వంటి ప్రముఖ విద్యాలయాల్లోనూ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా దేశంలోని వివిధ కేంద్రాల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. గవర్నర్లు, ముఖ్యమంత్రులు వంటివారు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఇస్రోకు విస్తృత ప్రచారం కల్పించారు.




**ఎన్నెన్నో పరిశోధనలు:** ఒకవైపు రాకెట్ ప్రయోగాలతో పాటు మరోవైపు పరిశోధనలలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు 2022లో యమాబిజీగా గడిపారు. ముఖ్యంగా గగన్‌యాన్ ప్రయోగంపై ముందస్తు పరిశోధనలు, పరీక్షలు జరుగుతూనే ఉన్నాయి. భవిష్యత్‌లో వివిధ గ్రహాల పరిశోధనలకు ఉపగ్రహాలను రూపొందిస్తున్నారు. రన్‌వే ల్యాండింగ్‌కు సిద్ధమవుతున్నారు. పునర్వినియోగ ప్రయోగాలకు శ్రీకారంచుడుతున్నారు.

మొత్తంమీద భారత్ తొలి సౌండింగ్ రాకెట్ ప్రయోగాన్ని జరిపి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సమయాన 2022లో రెట్టించిన ఉత్సాహంతో ఇస్రో దూసుకెళ్లింది. జయహో ఇస్రో.

## మహిళల విద్యపై తాలిబన్ నిబంధనలు..
# లైవ్‌లో డిగ్రీ పట్టాలను చింపిన ప్రొఫెసర్

**కాబూల్, డిసెంబరు 28:** అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ల ప్రభుత్వం మహిళల హక్కులకు అడుగడుగునా అడ్డుతగులుతోంది. ఇప్పటికే ఉద్యోగినులు, పాఠశాలలకు వెళ్లే బాలికలపై ఆంక్షలు పెట్టిన తాలిబన్లు, కొద్దిరోజుల క్రితం విశ్వవిద్యాలయాల్లో మహిళల ప్రవేశంపై నిషేధం విధించారు. దీనిపై అంతర్జాతీయ స్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై కాబుల్ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక ప్రొఫెసర్ బహిరంగంగా తన నిరసన వ్యక్తంచేశారు. టివి లైవ్‌లో తన డిగ్రీ పట్టాలను చింపేశారు.' ఈ రోజు నుంచి నాకు ఈ డిగ్రీలు అవసరం లేదు. ఎందుకంటే ఈ దేశంలో విద్యకు స్థానం లేదు. నా తల్లులు, సోదరీమణులు చదవలేకపోతే, ఈ విద్యను నేను అంగీకరించను' అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో అక్కడి ప్రభుత్వంలో విధాన సలహాదారుగా పనిచేసిన షబ్నమ్ నాసిమి దీనికి సంబంధించిన దృశ్యాలను ట్వీట్ చేశారు. లైవ్‌లో ఆయన తన పట్టాలను చించడం ఆశ్చర్యపర్చిందన్నారు. గత యేడాది ఆగస్టులో అఫ్ఘానిస్థాన్‌లో పౌరప్రభుత్వాన్ని కూల్చి తాలిబన్లు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. తమ విధానాల్లో కఠిన ఆంక్షలు ఉండవని హామీ ఇచ్చిన వారు, తర్వాత ఆ మాట నిలబెట్టుకోవడం లేదు. ఆంక్షలతో మహిళల అభ్యున్నతికి అడ్డుతగులుతున్నారు. వారం క్రితం వారిని విశ్వవిద్యాలయ స్థాయి విద్యకు దూరం చేస్తూ అక్కడి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీనిపై స్థానికంగా, అంతర్జాతీయంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



# టిక్‌టాక్ యాప్‌పై అమెరికా నిషేధం!

**వాషింగ్టన్, డిసెంబరు 28:** భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందంటూ అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో టిక్‌టాక్‌ను బ్యాన్ చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే నిషేధం దేశం మొత్తం కాకుండా కేవలం అమెరికా ప్రభుత్వ డివైజ్‌లలో వినియోగించకూడదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అందుకు సంబంధించి మార్గదర్శకాల్ని విడుదల చేసింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు టిక్‌టాక్ వినియోగించే అవకాశం కోల్పోనున్నారు. చైనా దేశం బైట్ డ్యాన్స్ సంస్థకు చెందిన టిక్‌టాక్ వినియోగించడంతో సెక్యూరిటీ సమస్యలు ఉత్పన్నమవుతాయని అమెరికా ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేసింది. ముందస్తు చర్యల్లో భాగంగా అమెరికా కాంగ్రెస్‌లో హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ టిక్ టాక్‌ను వినియోగించకుండా నిషేధం విధిస్తూ హౌస్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చట్టసభ సభ్యులు, ఇతర సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే వారు టిక్ టాక్‌ను వినియోగించేందుకు అనువుగా ఉండే అన్నీ డివైజ్‌లలో యాప్‌ను డిలీట్ చేయాలని కోరారు. ఇప్పటికే గత వారం టిక్ టాక్ యాప్ సాయంతో అమెరికన్లు, ఇతర అంతర్గత సమాచారాన్ని ట్రాక్ చేస్తుందని 19 రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నమెంట్‌కు చెందిన డివైజ్‌లలో మాత్రమే యాప్‌ను వినియోగించకుండా తాత్కాలికంగా బ్లాక్ చేశాయి.

కొద్ది రోజుల క్రితం అమెరికా ప్రభుత్వం సెప్టెంబరు 30, 2023 వరకు ఫెడరల్ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్ విభాగాల నిర్వహణ కోసం 1.66 లక్షల కోట్ల డాలర్ల నిధులు విడుదల చేసేందుకు ఆమోదించింది. దీంతో పాటు టిక్ టాక్‌పై నిషేధం విధించాలని నిర్ణయం తీసుకుంది. సంబంధిత ఫైల్స్ మీద దేశాధ్యక్షుడు జోబైడెన్ సంతకం చేస్తే నిషేధం వెంటనే అమల్లోకి రానుంది.

# జమ్ముకాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ ముగ్గురు ఉగ్రవాదులు మృతి

**శ్రీనగర్, డిసెంబరు 28:** జమ్మూకశ్మీర్‌లోని సిద్రాలో బుధవారం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భారత జవాన్లు మట్టుబెట్టారు. సంజ్‌తీర్థ్-సిద్రా రహదారిపై వెళ్తున్న ట్రక్కులో ఉగ్రవాదులు దాక్కున్నారని జమ్మూకశ్మీర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు భద్రతా బలగాలను రంగంలోకి దింపాయి. ట్రక్కును అడ్డుకొని తనిఖీలు చేస్తుండగా, డ్రైవర్ పారిపోగా, అందులో దాక్కున్న ఉగ్రవాదులు సిబ్బందిపై కాల్పులు జరిపారు. వెంటనే సైనిక బలగాలు టెర్రరిస్టులపై ఎదురుకాల్పులు జరిపాయి. ఉదయం 7.30 గంటలకు కాల్పులు జరిగాయని, ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారని అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ముఖేష్ సింగ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ స్థలంలో నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకి చెందిన ఒక కోడెడ్ షీట్, ఒక లెటర్ ప్యాడ్ పేజీ కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా జమ్మూకశ్మీర్‌లోని ఉదంపూర్ జిల్లాలో 15 కిలోల ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌ను బలగాలు పసిగట్టి నిర్వీర్యం చేసిన తర్వాత ఎన్‌కౌంటర్ జరిగింది.



# యుపిలో ఐదుగురి సజీవదహనం

**మవు, డిసెంబర్ 28:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మవు జిల్లాలో విషాద సంఘటన జరిగింది. ఇంట్లో మంటలు చెలరేగడంతో ఓ కుటుంబానికి చెందిన ఐదుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో ఓ మహిళ, పురుషుడు, ముగ్గురు చిన్నారులున్నారు. మవు జిల్లా షాపూర్ గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లోని స్టవ్ నుంచి మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టు మార్టం కోసం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌కుమార్ మృతులకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# చైనాలో పొగమంచు 200కుపైగా వాహనాలు ఢీ

**బీజింగ్, డిసెంబర్ 28:** చైనాలోని జెంగ్‌జువా నగరంలో పొగమంచు కారణంగా భారీ ప్రమాదం జరిగింది. నగరంలోని ఓ వంతెనపై బుధవారం ఉదయం 200కుపైగా కార్లు, ఇతర వాహనాలు ఒకదానికికొకటి ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా,వారిలో ఒకరు మృతి చెందారు. మిగతావారిని స్థానిక ఆస్పత్రులకు తరలించినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. ఘటనా స్థలానికి పదుల సంఖ్యలో అగ్నిమాపక యంత్రాలు, రెస్క్యూ సిబ్బంది చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. హెనాన్ ప్రొవిన్స్ కొన్ని రోజులుగా మంచు గుప్పిట్లో మునిగిపోయింది. ఉదయంవేళ పొగమంచుతో దారి కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం జెంగ్‌జువా నగరంలో జెంగ్‌జిన్ హువాంగే వంతెన ప్రాంతాన్ని పొగమంచు తీవ్రంగా కప్పేసింది. దాంతో ముందున్న వాహనాలు కనిపించక వందల సంఖ్యలో వాహనాలు ఒకదానికొకటి ఢీకొట్టుకున్నట్లు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. ఈ ఘటనతో రోడ్డుపై 400 వరకూ వాహనాలు ఇరుక్కుపోయాయని తెలిపింది. కార్లు, ట్రక్కులు ఒకదానిపై ఒకటి పేరుకుపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. మంచు ప్రభావంతో వంతెనపై భయానక పరిస్థితి ఏర్పడిందని కొందరు వాహనదారులు వాపోయారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి సంక్రాంతి పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ప్రతియేటా ఆనందోత్సాహాలతో, అత్యంత వైభవంగా జరుపుకునే సంక్రాంతి పండుగ సంబరాలను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్07067 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు, జనవరి 03, 05, 07, 10, 12, 14, 17 తేదీల్లో ప్రతి శని, మంగళ, గురు వారాల్లో మచిలీపట్నం నుంచి సాయంత్రం 5:00 గంటలకు బయల్దేరి, మరుసటిరోజు ఉదయం 6:30 గంటలకు కర్నూలుకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 04, 06, 08, 11, 13, 15, 18 తేదీల్లో ప్రతి ఆది, బుధ, శుక్రవారాల్లో కర్నూలు నుంచి రాత్రి 8:00 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 7:05 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. కాకినాడ టౌన్ నుంచి హైదరాబాద్ లింగంపల్లి వెళ్లే నెంబర్ 07445 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02, 04, 06, 09, 11, 13, 16, 18 తేదీల్లో కాకినాడ టౌన్ నుంచి రాత్రి 8:10 గంటలకు బయల్దేరి, హైదరాబాద్ లింగంపల్లికి 9:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07446 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 03, 05, 07, 10, 12, 14, 17, 19 తేదీల్లోప్రతి సోమ, బుధ, శుక్ర వారాల్లో హైదరాబాద్ లింగంపల్లి నుంచి సాయంత్రం 6:25 గంటలకు బయల్దేరి, కాకినాడ టౌన్‌కు మరుసటి రోజు ఉదయం 7:10 గంలకు చేరుకుంటుంది. మచిలీపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07185 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 01, 08, 15 తేదీల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:15 గంటలకు మచిలీపట్నం నుంచి బయల్దేరి, తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07186 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 01, 08, 15 తేదీల్లో ప్రతి ఆదివారం రాత్రి 11:55 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. మచిలీపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07095 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు జనవరి 01, 02, 04,06, 08, 09, 11, 13, 15, 16 తేదీల్లో త్రపి ఆది, సోమ, బుధ, శుక్ర వారాల్లో మచిలీపట్నం నుంచి సాయంత్రం 5:40 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు తెల్లవారు జామున 4:00 గంటలకు తిరుపతికు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07096 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02, 03,05, 07, 09, 10, 12, 14, 16, 17 తేదీల్లో ప్రతి సోమ, మంగళ, గురు, శనివారాల్లో తిరుపతి నుంచి రాత్రి 9:00 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 7:45 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. విజయవాడ నుంచి నాగర్సోల్ వెళ్లే నెంబర్ 07698 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 06, 13 తేదీల్లో ప్రతి శుక్రవారం సాయంత్రం 4:15 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 2:10 గంటలకు నాగర్సోల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నాగర్‌సోల్ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 07699 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 7, 14 తేదీల్లో ప్రతి శనివారం రాత్రి 10 :00 గంటలకు నాగర్‌సోల్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు సాయంత్రం విజయవాడకు 5:50 గంటలకు చేరుకుంటుంది. పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07607 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02, 09, 16 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 12:40 గంటలకు పూర్ణా నుంచి బయల్దేరి, మరుసటి రోజు సాయంత్రం 05:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచిపూర్ణావెళ్లే నెంబర్ 07608 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 03, 10, 17 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 3:00 పూర్ణా చేరుకుంటుంది. తిరుపతి నుంచి అకోల వెళ్లే నెంబర్ 07605 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 06, 13 తేదీల్లోప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి మరుసటిరోజు మధ్యాహ్నం 12:15 గంటలకు అకోల చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో అకోలా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07606 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 08, 15 తేదీల్లో ప్రతి ఆదివారం ఉదయం 7:10 గంటలకు అకోలా నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 06:25 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి కటక్ వెళ్లే నెంబర్07165 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జనవరి 06, 13 తేదీల్లో ప్రతి శుక్రవారం రాత్రి 8:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు సాయంత్రం 5:45 గంటలకు కటక్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కటక్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07166 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 07, 14 తేదీల్లో ప్రతి శనివారం రాత్రి 10:30గంటలకు కటక్ నుంచి బయల్దేరి మరుసటి రోజు రాత్రి 8:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. నాందేడ్ నుంచి బరంపురం వెళ్లే నెంబర్ 07431 జనవరి 07, 14 తేదీల్లో ప్రతి శనివారం మధ్యాహ్నం 3:25 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం బరంపురంకు 2:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరం పురం నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07432 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 08, 15 తేదీల్లో ప్రతి ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు బరంపురం నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 3:45 గంటలకు నాందేడ్ చేరుకుటుంది. నాందేడ్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07093 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02, 09 తేదీల్లో ప్రతి సోమవారం నాందేడ్ నుంచి బయల్దేరి మరుసటి రోజు నాందేడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 07094 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 03, 10 తేదీల్లో మంగళవారం యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు నాందేడ్ చేరుకుంటుంది. హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 03, 10, 17 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 9:05 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, మరుసటిరోజు ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 04, 11, 18 తేదీల్లో ప్రతి బుధవారం మధ్యాహ్నం 03 : 50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు తెల్లవారు జామున 4:45 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07233 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 05, 12, 19 తేదీల్లో ప్రతి గురువారం రాత్రి 9:45 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07234 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 06, 13, 20 తేదీల్లోప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మరుసటిరోజు తెల్లవారు జామున 4:15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.



# ప్రగతి పథంలో విద్యుత్ రంగం

## విద్యుత్ సంస్థల విజయాల్లో సిబ్బంది కీలక పాత్ర

## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సచివాలయం, డిసెంబర్28, ప్రభాతవార్త:** ప్రతి రంగం అభివృద్ధి చెందాలంటే విద్యుత్ రంగం ద్వారానే సాధ్యపడుతుందని రాష్ట్ర ఇంధన, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఏపీ పవర్ యుటిలిటీస్ డైరీ 2023 ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ మూడవ వార్సికోత్సవ వేడుకల్లో పాల్గొని పైవిధంగా తెలిపారు. విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ పనిచేస్తుందన్నారు. విద్యుత్ రంగానికి తోడు వ్యవసాయ, పారిశ్రామిక, ప్రగతికి జీడీపీ ఆర్థికంగా దోహదపడుతుందన్నారు. విద్యుత్ సంస్థలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ఆర్థికంగా పారిశ్రామికంగా పురోగతి సాధిస్తుందన్నారు. వ్యవసాయానికి పగటిపూట 9 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. తద్వారా వ్యవసాయ దిగుబడులు పెరిగేందుకు సహకారం అందిస్తున్నామన్నారు. 66 వేల మంది ఆక్వా రైతులకు యూనిట్ కేవలం రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్‌తో పాటు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమగ్ర వినియోగంలో భారత రాష్ట్రపతి చేతులు మీదుగా జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులు ఏపీకి దక్కిందన్నారు. విద్యుత్ రంగంపై కొందరు చేస్తున్న విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల్లో భాగంగా రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందింస్తున్నామన్నారు. 30 సంవత్సరాలు దాటిని సబ్ స్టేషన్‌లలో ఏజెన్సీల ద్వారా మరమ్మత్తులు చేస్తుమని.. ప్రజలు, ఉద్యోగ భద్రత కోసం పోల్ టు పోల్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీని అత్యవసరంగా ఉపయోగిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖలో క్షేత్రస్థాయి అధికారి నుంచి ఉన్నతాధికారి వరకు టెక్నాలజీపై నిరంతరం శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ శ్రీధర్, ఏపీ ఈపీడీసీఎల్ ఎండీ సంతోష్‌రావు, ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమంతో తెలుగుదేశం అడ్రస్ గల్లంతు

## - చంద్రబాబు తో జత కడితే అంతే సంగతులు

## - ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,డిసెంబర్28,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి 2024 ఎన్నికలే చివరి ఎన్నికలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన వైయస్సార్ జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికల్లోనే ప్రజలు తెలుగుదేశానికి 23 సీట్లతో చరమగీతం పాడినా ఆ పార్టీకి ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. 2024 ఎన్నికల్లో ఆ 23 సీట్లు కూడా రావని, ఆ ఎన్నికలే తెలుగుదేశానికి చివరి ఎన్నికలని పేర్కొనా న్నరు. వైకాపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఇక టిడిపి అడ్రస్ గల్లంతు ఖాయమన్నారు. ఈ విషయం ముందే తెలుసు కాబట్టే తెలుగుదేశం అధినేత చంద్రబాబే స్వయంగా ఇవే తనకు చివరి ఎన్నికలని చెబుతున్నారని, సైకిల్ పోవాలని స్వయంగా ఆయనే సభలు పెట్టి మరీ చెబుతున్న విషయాన్ని మనం గుర్తించాలన్నారు. అలాగే ఆయన తనయుడు లోకేష్ కూడా ఒక సభలో మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలోనే కొన్ని కులాలకు న్యాయం జరిగిందని బాహాటంగానే చెబుతున్నారన్నారు. తెలుగుదేశానికి ఇక పుట్టగతులు లేవని తెలిసినా కొన్ని స్వార్థపర శక్తులు తమ స్వప్రయోజనాల కోసం ఎలాగైనా సరే తిరిగి తెలుగుదేశం పార్టీని బ్రతికించాలని ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పేదవాడిని బాగుచేయాలని ముఖ్యమంత్రి జగన్ ధర్మతలంపు తో ఉంటే పేదవాడు బాగుపడకూడదని ప్రతిపక్ష తెలుగుదేశం రాక్షస బుద్ధిని ప్రదర్శిస్తుందన్నారు. వచ్చే ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి జరిగే యుద్ధమని, దేవతలకు, రాక్షసులకు జరిగే పోరాటమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అభివర్ణించారు. పేదవాడికి మంచి చేయాలని ధర్మం పక్షాన నిలబడిన ముఖ్యమంత్రి జగన్ కు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. సంక్షేమ పథకాలతో పేదవాడు బాగుపడుతుంటే చూసి తట్టుకోలేకపోతున్న చంద్రబాబును, తెలుగుదేశం పార్టీని అందరూ తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ధర్మాన్ని వదిలేసి అధర్మం పక్షాన చేరినవాడు మంచివాడైనా దుర్మార్గుడే అవుతాడని, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పరిస్థితి ఇలాగే ఉందని మంత్రి కొట్టు పేర్కొన్నారు. జగన్ సంక్షేమ పథకాలతో పేదవాడికి మంచి జరుగుతుంటే ధర్మం పక్షాన నిలబడడం పోయి ధర్మాన్ని ఓడించడానికి అధర్మంతో జనసేన జత కట్టేందుకు తాపత్రయపడుతోందని విమర్శించారు.

ధర్మం కావాలో, అధర్మం కావాలో, దేవతలు కావాలో, రాక్షసులు కావాలో వచ్చే ఎన్నికల్లో ప్రజలు తేల్చుకోవాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కోరారు. ఉదాహరణకు భారత యుద్ధంలో దుర్యోధనుడి పక్షాన నిలిచిన కర్ణుడు, భీష్ముడు, ద్రోణుడు తదితర మహామహులు విషయంలో ఏం జరిగిందో, ఇప్పుడు తెలుగుదేశం పార్టీతో జత కట్టే వారి పరిస్థితి కూడా అంతే అని ఆయన స్పష్టం చేశారు.



# సంక్షేమ మహాయజ్ఞం నిర్విఘ్నంగా సాగాలి

## తిరుమలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల

**తిరుమల,డిసెంబర్ 28ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల సంతోషం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ మహాయజ్ఞం నిర్విఘ్నంగా సాగాలని, ఇందుకు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులుండాలని వేడు కున్నట్లు రాష్ట్రప్రభుత్వ సలహా దారుడు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పట్ల చూపుతున్న ప్రేమ ఆదరణలు మరింత రెట్టింపయ్యేలా చూడాలని స్వామివారిని ప్రార్థించా నన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలనపై దుష్టచతుష్టాయాలు లేనిపోని కుట్రలు పన్నుతున్నాయని, వీటన్నిటీనీ జగన్ తిప్పికొట్టే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నానని సజ్జల తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి బుధవారం ఉదయం తిరుమల ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు . 2023 నూతన సంవత్సర క్యాలండర్,డైరీలు బహుకరించారు.

# 'హోదా' ఇవ్వండి

≫ బకాయిలు తదితరంశాలపై చర్చించారు. బుధవారం సిఎం జగన్ ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీని ఆయన నివాసగృహంలో కలుసుకున్నారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవెంకటేశ్వరుని విగ్రహాన్ని ఇచ్చారు.ఆయనను సత్కరించారు.అనంతరం ప్రధానితో ఆయన రాష్ట్ర ఆర్ధిక, సామాజిక పరిస్దితులపై చర్చించారు.పోలవరం నిర్వాసితులకు డిబిటి ద్వారా నష్ట పరిహారం చెల్లించాలన్నారు.దీని వలన సమయం ఆదా అవుతుందన్నారు.ఇందులో 41.15 మీటర్ల వరకు నిర్వాహితులను తరలించాల్సి వుందన్నారు.ఇందుకు రూ.10,485.28 కోట్లు అవసరం ఉందన్నారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి అందాల్సిన అనేక ప్రయోజనాలు,అంశాలను వివరించారు.ఈ సందర్భంలో పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసారు.ప్రాజెక్ట్ నిర్మాణానికి 2019 ఫిబ్రవరిలో సాంకేతిక సలహాకమిటి పోలవరం కోసం సవరించిన అంచనాలు రూ.55,548.87కోట్లు చెల్లించాలని కోరారు. ప్రాజెక్ట్ నిర్మాణ దశలో ఉందని,పూర్తి కావాలంటే ఇంకా 31,188కోట్లు కావాల్సి వుందని,ఈ నిధులు విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర విభజన సమయంలో 58శాతం జనభా ఏపీకి రాగా, కేవలం 45శాతం రెవెన్యూ దక్కిందని వివరించారు,.2015-16లో తెలంగాణా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.,15,454 ఉంటే,ఏపీకి రూ.8,979 మాత్రమే ఉందన్నారు.,తమ ఆర్దిక పరిస్దితి ఏ విధంగా ఉందో తెలియజేసేందుకు ఈ గణాంకాలు చాలునన్నారు.రా ష్ట్రంలో అనేక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంలో సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్రంలో పరిష్కరించాల్సిన అంశాలు,సమస్యలపై విజ్ఞాపన పత్రం అందజేసారు.ఈ వినతి పత్రం ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి,2013 నాటి భూసేకరణ చట్టం వల్ల పోలవరం ప్రాజెక్టు ఖర్చు గణనీయంగా పెరిగింది. ఏప్రిల్ 1, 2014 అంచనాల మేరకే పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థిక శాఖ 2016లో తెలియచేసింది. 2014 తర్వాత పెరిగిన ప్రాజెక్టు వ్యయాన్ని ఇక్కడ పరిగణలోకి తీసుకోలేదు. అంతేకాకుండా అప్పటి వరకు ఇరిగేషన్ కాంపోనెంట్ రూపంలో చేసిన ఖర్చులను మినహాయించారు. దీని వల్ల పెరిగిన ప్రాజెక్టు అంచనాల భారం అంతా రాష్ట్ర ప్రభుత్వం మీదే పడుతోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సెక్షన్-90లో పేర్కొన్న స్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధం. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో వ్యయం కూడా పెరుగుతుంది. ప్రాజెక్టు ఖర్చులో అధిక భాగం 2013 నాటి భూసేకరణ చట్టం అమలుకే వ్యయం చేయాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం ముంపు ప్రాంతాల నుంచి తరలించాల్సిన కుటుంబాలకు ప్యాకేజీలను కూడా విస్తరించాల్సి ఉంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర భారం. భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ రూపేణా సవరించిన అంచనాలకు కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆ మేరకు నిధులు ఇచ్చేందుకు తిరస్కరించడం ప్రాజెక్టుకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టులో కేవలం ఇరిగేషన్ భాగానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్రం చెబుతోంది. ఏ నీటి ప్రాజెక్టులోనైనా రెండు రకాల భాగాలు ఉంటాయి. ఒకటి ఇరిగేషన్ కాగా, రెండోది విద్యుత్ ఉత్పత్తి. తాగునీరు అనేది ఇరిగేషన్‌లోనే ఒక అంతర్భాగం. దేశంలో ఏ జాతీయ ప్రాజెక్టు నిర్మాణంలోనైనా ఇప్పటి వరకు దీన్నే పాటిస్తున్నారు. ఈ విషయాల్లో మీరు జోక్యం చేసుకుని తగిన ఆదేశాలు ఇవ్వాలి. ప్రాజెక్టు పూర్తి ఆలస్యం అయితే ఖర్చు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. 2017-18 ధరల సూచీ ప్రకారం పోలవరం అంచనా వ్యయాన్ని రూ.55,657 కోట్లుగా నిర్ణయించాలి. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన రూ.2100 కోట్ల పెండింగ్ బిల్లులను మంజూరు చేసేలా ఆర్థిక శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. అవశేష ఆంధ్రప్రదేశ్‌కు రెవిన్యూ లోటును పూడుస్తామంటూ అప్పటి ప్రధానమంత్రి ఫిబ్రవరి 20, 2014న రాజ్యసభలో ప్రకటన చేశారు. రాష్ట్ర విభజన జరిగే తేదీ నాటికి, 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలు తేదీకి మధ్యనున్న రిసోర్స్ గ్యాప్‌ను 2014-15 కేంద్ర బడ్జెట్ ద్వారా భర్తీ చేస్తామని పేర్కొన్నారు. 2014 జూన్ నుంచి మార్చి 31, 2015 వరకు ఉన్న రీసోర్స్ గ్యాప్ మొత్తం రూ.16,078.76 కోట్లని కాగ్ నిర్ధారించింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రామాణిక వ్యయం (స్టాండర్డ్‌డైజ్డ్ ఎక్స్‌పెండేచర్) పేరిట కొత్త పద్దతిని తీసుకొచ్చింది. రీసోర్స్ గ్యాప్‌ను కేవలం రూ.4,117.89 కోట్లకు పరిమితం చేసింది. దీంతో నిధుల కొరత వల్ల 2014-15 ఆర్థిక సంవత్సరంలో చాలా బిల్లులను, పిఆర్సీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేకపోయింది. 2014-15లో చెల్లించాల్సిన బిల్లులను, పిఆర్సీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేకపోయింది. 2014-15లో చెల్లించాల్సిన బిల్లులను, ఇతర బకాయిలను పరిగణలోకి తీసుకుంటే రెవిన్యూ లోటు రూ.22,948.76 కోట్లకు చేరింది. కానీ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది కేవలం రూ.4,117.89 కోటుల మాత్రమే చాలా కాలంగా పెండిగులో ఉన్న మిగలిన రూ.18,830.87 కోట్లు చెల్లించి రాష్ట్రానికి అండగా నిలవాలని కోరుతున్నాను.. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏపిజెన్‌కో విద్యుత్‌ను సరఫరా చేసింది. జూన్ 2, 2014 నుంచి జూన్ 10, 2017 వరకు విద్యుత్‌ను అందించింది. కేంద్ర ప్రభుత్వ నిర్దిష్ట ఆదేశాల మేరకు ఆ విద్యుత్ పంపిణీ జరిగింది. దీనికోసం రూ.6,284 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ డిస్కంలు కూడా గుర్తించాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే సమయంలో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ఏపి విద్యుత్ సంస్థలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ బిల్లులను చెల్లించేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం. దీనివల్ల ఏపి విద్యుత్ సంస్థలు బలపడతాయి. బిల్లుల చెల్లింపులకు ఆ డబ్బులు ఉపయోగపడతాయి. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల గుర్తింపులో హేతుబద్దత లేని విధానం వల్ల రాష్ట్ర తీవ్ర సమస్యలను ఎదుర్కొంటోంది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రజా పంపిణీ వ్యవస్థలో 61శాతం మంది, పట్టణ ప్రాంతాల్లోని జనాభాలో 41శాతం మంది లబ్దిదారులు ఉన్నారు.

# రాష్ట్రంలో తగ్గిన నేరాల సంఖ్య

## డిజిపి కె.రాజేంద్రనాథ్‌రెడ్డి

విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో మెరుగైన పోలీసింగ్‌తో అన్ని రంగాల్లో నేరాల సంఖ్యలో గణనీయంగా తగ్గుముఖం పట్టిందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేసారు.మహిళలకు వ్యతిరేక నేరాలతో సహా క్రైమ్‌రేటు అదుపులో ఉందన్నారు.పోలీసు వ్యవస్ద రాష్ట్రంలో సమర్దవంతంగా పనిచేస్తోందన్నారు.ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పూర్తి సహకారం లభించడం,పోలీసింగ్‌లో వినూత్న ఒరవడిని సృష్టించడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు.మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2023లో మరింత మెరుగైన పోలీసింగ్‌ను అందిస్తామన్నారు. గణనీయంగా నేరాలు తగ్గ్గదల వెనుక పోలీసు సత్యశోధకత,ఆధునీకత సాంకేతిక ఉన్నాయన్నారు. విజబుల్ పోలీసింగ్, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, మహిళా పోలీసు సేవల సమర్ధవంత నిర్వాహణ, పీడి యాక్ట్ ప్రయోగం, నాటు సారాపై ఉక్కు పాదం మోపడం తదితర చర్యల వల్ల నేరాలు తగు గ్గముఖం పట్టాయని డీజీపీ తెలిపారు.2020లోనమోదైన కేసులు 2.92,565గా ఉంటే,2021లో 2,84753గా ఉన్నాయన్నారు.2022లో ఇప్పటి వరకు 2.31.359 కేసులు నమోదైనట్లు డీజీపీ తెలిపారు. హత్యలు,కొట్లాలు,విజిబుల్ పోలీసింగ్, అసాంఘిక శక్తులపై నిఘా.పీడీ యాక్ట్‌లు,తక్షణ అరెస్ట్‌లు,బైండ్ ఓవరు తదితర చర్యలు హత్యలు,కొట్లాటలు, దొమ్మిలు తగ్గుముఖం పట్టాయన్నారు.2020లో 846 హత్యలు జరుగగా,2021లో 945 హత్య కేసులు నమోదైనట్లు తెలిపారు.2022లో ఇప్పటి వరకు 85 హత్య కేసులు నమోదైనట్లు వారు తెలిపారు. అదే విధంగా 2021లో 562 దొమ్మి కేసులు నమోదైతే,2022లో 442 దొమ్మి కేసులు నమోదైనట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాలు 2021లో 19203 జరిగితే 2022లో ఇప్పటి వరకు 1879 జరిగాయన్నారు.పోలీసుల పర్యవేక్షణ తదితర చర్యల ద్వారా మహిళలపై జరిగే తీవ్ర నేరాలు తగ్గాయన్నారు. 2021లో 1456 మానభంగాల కేసులు నమోదు కాగా,2022ఓ 1419 మా త్రమే కేసులు నమోదయ్యాయన్నారు.

# టిటిడి ఛైర్మన్ కుర్చీ ఎవరిని వరించేనో?

## - ఉత్తరాంధ్ర వైఎస్సార్సీ ఇన్‌ఛార్జిగా వైవి పూర్తి బాధ్యతలు

## - 2024 ఎన్నికలకు ముందే జగన్ కీలక నిర్ణయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ పాలన వ్యవహారాలు పర్యవేక్షించే పాలకమండలి ఛైర్మన్ పదవి కోసం పలువురు తమతమ స్థాయిలో ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ పదవిలో ప్రస్తుతం కొనసాగుతున్న ఒంగోలు మాజీ ఎంపి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బాబాయి అయిన వైవి సుబ్బారెడ్డికి 2024 ఎన్నికలకు ముందే ఉత్తరాంధ్ర వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ పూర్తిబాధ్యతలు అప్పగించేయోచనలో ఉన్నారు. ఇందుకు తగ్గట్లు ఇప్పటికే ఉత్తరాంధ్ర వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్న సుబ్బారెడ్డి ఆ ప్రాంతంపైపూర్తిగా దృష్టి సారించడానికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసుకోవాల్సి ఉంది. ఇందుకు టిటిడి ఛైర్మన్ పదవి కొంత ఆధ్యాత్మిక భావనతో ముడిపడటంతో సుబ్బారెడ్డిని ఆ కుర్చీ నుంచి తప్పించి పార్టీలో విశ్వాసంగా ఉంటున్న సమర్ధుడైన నాయకునికి అప్పగించాలని జగన్ మదిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టిటిడి ఛైర్మన్ పదవి ఆశిస్తున్న వారిలో పలువురు వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నా ప్రధానంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి దగ్గరగా ఉన్న ,గతంలో టిటిడి పాలకమండలి ఛైర్మన్‌గా సమర్ధవంతంగా, వివాదాలకు తావులేకుండా సేవలందించిన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నెల్లూరుజిల్లాకు చెందిన మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, గుంటూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిపేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే వీరిలో అధికంగా భూమన కరుణాకర్‌రెడ్డికే అవకాశం ఉందని ఆపార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రెండురోజుల క్రిందట భూమన కరుణాకర్‌రెడ్డి స్వయంగా తాడేపల్లికి వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలవడం మరింత బలాన్ని చేకూరుస్తోంది. భూమనతో టిటిడి ఛైర్మన్ పదవి విషయంగా చర్చించినట్లు తెలుస్తోంది. తిరుపతిలో కరుణాకర్‌రెడ్డి వర్గీయులు మాత్రం సౌమ్యుడు, ప్రజలకు చేరువగాఉన్న ఎమ్మెల్యే భూమనకే మళ్ళీ టిటిడి ఛైర్మన్ పదవి లభించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. మరీ జనవరి 16వతేదీ తరువాత టిటిడి ఛైర్మన్ పదవి భర్తీపై ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయం తీసుకుంటారనేది కూడా చర్చ మొదలైంది.

-2024 ఎన్నికలే కీలకంగా...:!

ఆంధ్రప్రదేశ్‌లో 2019 ఎన్నికల్లో 151 స్థానాలు గెలుచుకుని అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి 2024 ఎన్నికల్లోనూ బలంపుంజుకుని అధికారం చేజిక్కించుకోవాలనే ఆశయంతో ముందుకు కదులుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడమేగాక మళ్ళీ అధికారంలోకి రావాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పావులు కదుపుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే పలు దఫాలుగా 151మంది ఎమ్మెల్యేలతో ,మంత్రులతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేల పనితీరుపై, ప్రజల మద్దతుపై ఖరాఖండిగా కొన్ని విషయాలు చర్చించారు. ఈ నేపథ్యంలో 2024ఎన్నికల నాటికి ఉత్తరాంధ్రలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవడమేగాక పూర్తిస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలను కార్యోన్ముఖుల్ని చేసే దిశగా వైవి సుబ్బారెడ్డి అవసరం ఎంతైనా వుందనేది జగన్ భావించారు. ఇందుకు టిటిడి ఛైర్మన్ పదవిని తప్పించి ఉత్తరాంధ్ర పార్టీ ఇన్‌ఛార్జి బాధ్యతలు సమర్ధవంతంగా చేపట్టేందుకు టిటిడి ఛైర్మన్ కుర్చీలో మరొకరిని కూర్చోబెట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరో రెండు వారాల్లో టిటిడి బోర్డు నూతన ఛైర్మన్‌తో బాటు కొందరు సభ్యులను కూడా కొత్తగా తీసుకునే అవకాశం లేకపోలేదనేది టిటిడి వర్గాల అంచనా. ఇదిలా వుండగా 2020లో రెండవసారి టిటిడి బోర్డు ఛైర్మన్‌గా తిరిగి బాబాయి వైవి సుబ్బారెడ్డి పేరునే ముఖ్యమంత్రి జగన్ ఖరారుచేసినా టిటిడిలో అప్పటి పరిస్థితుల్లో ఆయన సుముఖత చూపలేదు. రెండవసారి పేరు ఖరారుచేసిన తరువాత కూడా నెలరోజుల వరకు బాధ్యతలు చేపట్టడానికి ముందుకు రాలేదు.

# రానున్న ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అన్ని స్థానాలకు పోటీ

**గుంటూరు విద్య, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

రానున్న అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలకు దళిత బహుజన పార్టీ సిద్దమవుతుందని,రాష్ట్రంలోని అన్ని స్థానాలకు అభ్యర్థులను పోటీకి నిలబెడుతుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ తెలిపారు.బుధవారం స్థానికంగా జరిగిన కార్యకర్తల నాయకుల సమావేశంలో కృష్ణస్వరూప్ మాట్లాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సందేశ్‌యాత్ర కార్యక్రమంలో భాగంగా గుంటూరు విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాధికారంతోనే దళితులకు సమానమైన రాజ్యాంగ ఫలాలు దక్కుతాయని తెలిపారు.ఆధిపత్య కులాల మనువాద పార్టీలకు దళితులు ఈసారి ఓటువేస్తే ఆయా అభివృద్ధి రంగాల్లో దళితులు వెనుకబడిపోవడం ఖాయమని,మరింత బానిసత్వం పెరుగుతుందని తెలిపారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ దళితజాతికి ఇచ్చిన ఓటుహక్కును గుర్తెరిగి,దళిత ప్రజానీకం దళిత మేధావులు దళిత బహుజన పార్టీకే రానున్న ఎన్నికల్లో ఓటువేసి గెలిపించాలని కోరారు.రాజ్యాధికారం దిశగా నడిపించడంలో ప్రతి దళిత మేధావి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంబేడ్కర్ వాదులను చట్టసభలకు పంపాలి ్సన ఆవశ్యకత ఓటున్న ప్రతి దళిత మేధావిపై ఉందని,అలా కానీ పక్షంలో మరింతగా దళిత ప్రజానీకం బానిసత ్వంలో మగ్గిపోవడం ఖాయమని కృష్ణ స్వరూప్ పేర్కొన్నారు.సమావేశంలో పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి గుమ ్మడి మహాలక్ష్మి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ జిలాని,జిల్లా ఇన్‌చార్జ్ కి ఆనంద్‌బాబు,జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు షేక్ ఖాదర్ వలి,జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం.హేమలత తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# కలల సాకారంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్ర గణనీయం

## --స్టైమ్ స్కూల్ డైరెక్టర్ ఫాదర్ వైజెఆర్ భరత్‌రెడ్డి

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** గ్లోబలీకరణ నేపథ్యంలో అనంతమైన విజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవడంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సహకారం ఎంతైనా అవసరమని స్టైమ్ స్కూల్ డైరెక్టర్ ఫాదర్ వైజెఆర్ భరత్‌రెడ్డి పేర్కొన్నారు.స్థానిక అమరావతిరోడ్డు గోరంట్ల నెక్ ్ట ్స జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ యూత్ ఫెస్ట్ నెక్స్ట సి యువజన ఉత ్సవాల్లో భాగంగా రెండోరోజు వెస్ట్రన్ డ్యాన్స్ మరియు బృందగాన పోటీల్లో బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను చాటి



చెప్పారు.విద్యార్థుల్లో మానసిక వికాసానికి యూత్ ఫెస్ట్ కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు.టాక్ షో కార్యక్రమంలో భాగంగా 11వ తరగతి విద్యార్థి ఆదిత్య "డ్రీమ్ బిగ్,డ్రీమ్ రైట్" అంశంపై తన అద్భుతమైన ప్రసంగం ద్వారా ఆకట్టుకున్నాడు."పిల్లల కలలను సాకారం చేసుకోవడానికి తల్లిదండ్రులు ఎందుకు బలపరచాలి?" అంశంపై 9వ తరగతి విద్యార్థిని కావ్య ప్రసంగం రంజింప చేసింది.అనంతరం ముఖ్యఅతిథి భరత్‌రెడ్డి,డైరెక్టర్లు కోగంటి శ్రీకాంత్‌బాబు,డాక్టర్ శ్రీవిద్య,కొలసాని శ్రీకాంత్‌ల చేతుల మీదుగా బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేశారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సుధీర్ కృష్ణన్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వడ్డీ లేకుండా పన్ను చెల్లింపుకు 3రోజులే గడువు

**గుంటూరు నగరపాలక సంస్థ, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

వడ్డీ లేకుండా ప్రస్తుత అర్థ సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లించే అవకాశం 3రోజులు మాత్రమే (29,30,31 తేదీలు) మాత్రమే గడువుకలదని,పన్ను చెల్లింపుదార్లకు అనుకూలంగా క్యాష్ కౌంటర్లు ఉదయం 8నుంచి రాత్రి 8గంటల వరకు పనిచేస్తాయని నగర కమీషనర్ కీర్తి చేకూరి బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా కమీషనర్ నగర ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ 2022-23రెండో అర్థ సంవత్సరానికి వడ్డీ లేకుండా పన్ను చెల్ల్లింపుకు ఈ నెలాఖరు వరకే గడువుందని,నగరపాలకసంస్థ ప్రధాన కార్యాలయం,సర్కిల్ కార్యాలయాల్లోని క్యాష్ కౌంటర్లతోపాటు అదనంగా నగరంలోని బారత్‌పేట 140,వసంతరాయపురం 148, పెద్దపలకలూరు రోడ్డులోని 106 సచివాలయాల్లో కూడా పన్ను చెల్లించడానికి ప్రత్యేక క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.కావున నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తిపన్ను,నీటిపన్ను,ఖాళీ స్థలం పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.సచివాలయ కార్యదర్శులు పన్ను బకాయిదార్లకు ప్రత్యేక స్లిప్‌ల ద్వారా బకాయిదార్లకు అందించాలని ఫోన్‌ల ద్వారా ప్రత్యేక కౌంటర్ల గురించి సమాచారం ఇవ్వాలన్నారు.31తర్వాత బకాయిదార్లకు నీటి కుళాయిలు,అత్యావసర సేవల నిలుపుదల నోటీసులు,ఆర్ఆర్ యాక్టు ద్వారా బకాయిల వసూళ్ళకు నోటీసులు సిద్ధం చేయాలన్నారు.ఇప్పటికి పన్ను 50శాతం వసూళ్ళు చేయని అడ్మిన్ కార్యదర్శులు,ఆర్ఐ,ఆర్ఓలను టెలి కాన ్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తామని తెలిపారు.

# జాతీయ సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులు

**గుంటూరు స్పోర్ట్స్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

శ్రీకాకుళంలో ఇటీవల జరిగిన ఏపి స్టేట్ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో గుంటూరులోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియానికి చెందిన టెన్నిస్ క్రీడాకారులు వై.తేజిత్,నవలక్ష్మి,అబరా ్నర్ అహ్మద్‌లు అండర్-17 కేటగిరిలో బంగారుపతకాలు సాధించారని ఎన్టీఆర్ స్టేడియం టెన్నిస్ కోచ్ జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. కె.ఆర్.అహ్మద్,నెహల్‌లు అండర్-14 కేటగిరిలో రన్నర్స్ టైటిల్‌ను సాధించారు.తేజిత్,నవలక్ష్మి,ఆహ్మద్‌లు అండర్-17 కేటగిరిలో జాతీయ స్కూల్‌గేమ్స్ సాఫ్ట్‌టెన్నిస్ పోటీలకు ఏపి స్టేట్ నుంచి ఎంపికైయ్యారు.జాతీయ పోటీలకు ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులు ఎంపికైనందుకు గాను స్టేడియం సభ్యులు,సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.



# కోటంరాజు అపర్ణ సీతారాంకు డాక్టరేట్

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**



ప్రభుత్వ మహిళా కళాశాల కెమిస్ట్రీ విభాగాధిపతి,జవహర్ నాలెడ్జ్ సెంటర్ కో-ఆర్డినేటర్ కోటంరాజు అపర్ణ సీతారామ్ కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ద్వారా "ఏ స్టడీ ఆఫ్ మాలిక్యులర్ ఇంటరాక్షన్స్ ఆఫ్ ఈస్టర్స్ విత్ ఫ్యూ డెరివేటివ్స్ ఆఫ్ పాపులర్ ఆలా ్కహాల్స్" అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) ప్రధానం చేశారు.ఈ సందర్భంగా అపర్ణ సీతారామ్ మాట్లాడుతూ ఏఎన్యూ విశ్రాంత ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్యాంసుందర్ మార్గదర్శకంలో డాక్టర్ పి.కిరణ్మయి సహకారంతో పిహెచ్‌డి సాధించానని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రమా జోత ్స్న కుమారి,సహ అధ్యాపకులు అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.

# ఫింఛన్‌దారుల ఆందోళనకు సమాధానం చెప్పండి

## --ప్రభుత్వ అధికారులకు అవగాహన సంస్థ విజ్ఞప్తి

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

సామాజిక పెన్షన్లలో పెద్దఎత్తున కోత పెట్టాడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతుందన్న వార్తలు కలవరం సృష్టిస్తు‌_న్నాయని,ఫించనుదారుల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తూన్నాయని అవగాహన సంస్థ విమర్శిస్తుంది."ఆడిట్ కోసమో,సర్వే ్వకోసమో నోటిసులిస్తుంటే పెన ్షన్లు తీసివేస్తున్నారని ఆరోపణ చేయటం సరికాదని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించినా పెన్షనర్లకు నమ్మకం కుదరడం లేదని అవగాహన సంస ్థ ప్రకటిస్తుంది.తమ పెన్షన్ల విషయమై ఆందోళన చెందుతున్న ఫించనుదార్లకు అధికార్లు తగు సమాధానం చెప్పాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# పీజీ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు28, ప్రభాతవార్త:** వర్సిటీలో ఎం.ఏ, ఎం.ఎస్సీ, ఎం.కాం, ఎంయిడి, ఎంపిఇడి వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ ఆచార్య బి.హరిబాబు తెలిపారు. ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఎం.ఏ, ఎంకాం, ఎంపియిడి కోర్సులకు జనవరి 2,3 తేదీల్లో, ఎం.ఎస్సీ కోర్సులకు జనవరి 3వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 0863-2346171/138, 9440258822 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు నిజమైన ఆస్తి చదువే

## - ఎంపీపీ గాయం సావిత్రి

**హనుమంతునిపాడు, డిసెంబరు 28, ప్రభాతవార్త**

విద్యార్థులకు నిజమైన ఆస్తి చదువేనని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మహమ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ గాయం సావిత్రి పాల్గొన్నారు. ఆమె చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డిజిటల్ టెక్నాలజీతో చదువును అందించే వ్యవస్థకు మన ముఖ్యమంత్రి జగనన్న శ్రీకారం చుట్టారని, పేద విద్యార్థులకు నిజమైన ఆస్తి చదువేనని సంకల్పించి, ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను రాష్ట్రంలోని విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రైవేటు ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్లేయర్ బైజూస్ ప్రీ లోడెడ్ కంటెంట్ పొందే అవకాశం ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దేశం గర్వించేలా సీఎం జగన్ విద్యా రంగంలో పెను మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ట్యాబ్‌ల ద్వారా పాఠ్యాంశాలను చాలా సులువుగా అర్థం చేసుకోవచ్చున్నారు. కేవలం పాఠ్యాంశాలు మాత్రమే ఉండేలా ప్రత్యేక టెక్నాలజీ రూపొందించిన ట్యాబ్‌ల మూలంగా ఏ విధమైన పెడత్రోవకు అవకాశం లేదని అన్నారు. రానున్న రోజుల్లో పూర్తిగా డిజిటల్ క్లాస్ రూమ్‌ల దిశగా విద్యావ్యవస్థను జగనన్న నడిపించబోతున్నారని అన్నారు. విజ్ఞానాన్ని పెంచుకునేందుకు ఈ సాంకేతిక పరికరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండలకన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ కొదుముల బెంజిమెన్, మహమ్మదాపురం సర్పంచ్ పి.రత్న, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి.శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతునిపాడు సర్పంచ్ కత్తి రాజారావు,మండల విద్యాశాఖాధికారి గుర్రం పెద్దిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

**హనుమంతునిపాడు, డిసెంబరు 28, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ముప్పళ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కలవ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పగ్గాల రామయ్య 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన ట్యాబ్‌లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంవి నారాయణ, జి.స్వప్న, కే.రామ్‌మోహన్‌రావు, పీవీ నారాయణ, నజీరున్నీసాబేగం, సీఆర్పీ కే.బాదుర్ల తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభ్యున్నతికి సీఎం పెద్దపీట

**సంతనూతలపాడు, డిసెంబరు 28, ప్రభాతవార్త**

విద్యారంగ అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేసినట్లు సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల స్థాయి హైస్కూల్ విద్యార్థుల ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ శనత్‌కుమార్ అధ్యక్షత వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాఠశాలలు, విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వెల్లడించారు. విద్యార్థులకు ఒక పక్క అమ్మ ఒడి, మరో పక్క స్కాలర్ షిప్‌లు, పాఠశాలలో మౌలిక వసతుల పెంపు, విద్యార్థులకు బ్యాగ్‌లు, పుస్తకాలు తదితర అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వీడియో రూపంలో పాఠాలను రూపొందించేందుకు ఈ ట్యాబ్‌లు ఎంతగానో విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. రూ.29వేలు విలువ చేసే ట్యాబ్‌లను విద్యార్థులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని అన్నారు. విద్య, వైద్య రంగం అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్పోరేట్ శక్తుల నుంచి విద్యారంగాన్ని ప్రభుత్వం విముక్తి చేసిందన్నారు. సమాజ నిర్మాణం విద్యారంగంతో ముడిపడిందని అన్నారు. మానవ వనరుల అభివృద్దే సమాజ అభివృద్ధి అని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 13యూపీ, హైస్కూల్‌కు సంబంధించి 528మంది 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఈ ట్యాబ్‌లను ఎమ్మెల్యే, ఎంఈఓ శనత్‌కుమార్, మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ విజయ, జడ్పీటీసీ దుంపా రవణమ్మ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణితదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు పి.రామారావు, వెంకటేశ్వరరెడ్డి, రామాంజనేయులు, సుధాకర్, దనమ్మ, ఐఈఆర్టీ వెంకటేశ్వరరెడ్డి, పదో వార్డుమెంబరు ఆర్.నెహేమియా, రిటైర్డు హెచ్‌ఎం జి.ఓబులరెడ్డి, ఎండ్లూరు ఎంపీటీసీ కే.వెంకటేశ్వర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోటారు సైకిల్ ఢీకొని మహిళ మృతి

**సంతనూతలపాడు, డిసెంబరు 28, ప్రభాతవార్త**

మద్దిపాడు మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ సమీపంలో గురువారం వేగంగా వస్తున్న మోటారు సైకిల్‌ను రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టడంతో సదరు మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ప్రమాదంలో మద్దిపాడు ఇందిరమ్మ కాలనీకి చెందిన ఎం.ఆదెమ్మ(70) మృతిచెందింది. పొగాకు పనులకు వెళ్ళి సదరు మహిళ ఆదెమ్మ మద్దిపాడులో రోడ్డు దాటుతుండగా ఒంగోలు నుండి మేదరమెట్ల వైపు వెళు_న్న మోటారు సైకిలిస్టు వేగంగా వస్తూ సదరు మహిళను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆదెమ్మ అక్కడికక్కడే మృతిచెందారు. మద్దిపాడు ఎస్సై శ్రీరామ్ ఆదేశాల మేరకు హెడ్‌కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు దీనిపై కేసు నమోదు చేశారు.

# హైస్కూల్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

**సంతనూతలపాడు, డిసెంబరు 28, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం గుళ్ళాపల్లి హైస్కూల్‌లో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ ట్యాబ్‌ల ద్వారా విద్యార్థులకు మరింతగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి మద్దిపాడు ఎంఈఓ ఎంవీఆర్ ఆంజనేయులు అధ్యక్షత వహించారు. మొదట ఎంఈఓ ఆంజనేయులు, ఎంపీపీ వి.అరుణకోటిరెడ్డి, జడ్పీటీసీ తేళ్ళ భాగ్యలక్ష్మిలు ఎమ్మెల్యే సుధాకర్‌బాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తేళ్ళ భాగ్యలక్ష్మి, ఎంపీపీ వి.అరుణకోటిరెడ్డి, ఎంపీడీఓ వై.శ్రీనివాసరావు, గుళ్ళాపల్లి సర్పంచ్ ఆంజనేయులు, హెచ్‌ఎం శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎల్.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ ప్రాజెక్టులో చేపలు పెంపకం ప్రారంభం

**సంతనూతలపాడు, డిసెంబరు 28, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం గుండ్లకమ్మ ప్రాజెక్టులో మినోత్సవంలో భాగంగా మత్స్యశాఖ ఆధ ్వర్యంలో చేపల పెంపకాన్ని మద్దిపాడు ఎంపీపీ వి.అరుణకోటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గుండ్లకమ్మప్రాజెక్టు నందు చేప పిల్లలను ప్రాజెక్టు నందు వదిలారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి.అరుణకోటిరెడ్డి, జడ్పీటీసీ తేళ్ళ భాగ్యలక్ష్మి, ఫిషరీస్ జేడీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎఫ్‌డీఓలు రవికుమార్, వర్షిణి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**సంతనూతలపాడు, డిసెంబరు 28, ప్రభాతవార్త** సంతనూతలపాడులోని మాగుంట సుబ్బరామిరెడ్డి జూనియర్ కళాశాలలో బుధవారం గురువారం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు జరిగాయి. ఎస్‌జీఎఫ్ అండర్-14 క్రికెట్ సెలక్షన్స్ చేశారు. జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ సెక్రటరీ సీహెచ్ సుబ్బారావు, జిల్లా పీడీ, పీఈటీ అసోసియేషన్ కార్యదర్శి వై.శీనయ్య, పీడీ మాలకొండయ్య, పీఈటీ బాబి, టెన్నీస్‌బాల్ క్రీడా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రవికుమార్ పాల్గొన్నారు.

# సాంకేతిక విద్య వైపు రాష్ట్రం అడుగులు

**వెలిగండ్ల, డిసెంబరు 28, ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత ్వం విద్యకు సాంకేతికతను జోడించడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా అడుగులు వేస్తుందని జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామణ మహాలక్ష్మి, జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా రాష్ట్రముఖ్యమంత్రి పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దాస్ ప్రసాద , ప్రధానోపాధ్యాయులు చింతా విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్, సొసైటీ అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, వైసీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వైసీపీ నాయకులు నాగూర్ యాదవ్, వెంకటరామయ్యలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు మరింత చేరువ చేయాలి

## ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,డిసెంబరు 28 ప్రభాతవార్త:** ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను రూపకల్పన చేసి తద్వారా అవినీతికి తావులేకుండా...వివక్షకు చోటు ఇవ్వకుండా కోట్లాది రూపాయలను గడసిన మూడు సందత్సరాల కాలంలో పేద ప్రజల ఖాతాల్లో జమ చేయటం జరిగిందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర పాల ఉత్పత్తిదారుల కళ్యాణ మండపంలో సచివాలయ కన్వినర్లుతో జరిగిన అవగాహానా సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు .నియోజకవర్గ పరిశీలకుడు శోంఠిరెడ్డి నరిసిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శివకుమార్ మాట్లాడుతూ సచివాలయాల్లో



వలంటీర్లు ఏర్పాటుతో పేద ప్రజలకు న్యాయం జరిగిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వినర్లను నియమించిందని చెబుతూ కన్వినర్లు కూడా బాధ్యతగా పనిచేయాలన్నారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,మండల ఉపాద్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,వైసీపీ మండల కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,సర్పంచ్ పిల్లి రాధిక,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్ని రంగాలలో ప్రాతినిద్యం దక్కాలి

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షుడు కేశన శంకరరావు

**కొల్లిపర,డిసెంబరు 28 ప్రభాతవార్త:**

బీసీలకు విద్య..ఉద్యోగ..సామాజిక..ఆర్థిక..రాజకీయ రంగాలలో దామాషా పద్ధతిలో ప్రాతినిద్యం దక్కాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో బీసీ సంఘ నాయకులతో కలసి శంకరరావు బీసీ హక్కులకు సంభందించిన కరపత్రాలను విడుదల చేసారు.ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ జనవరి 7 వ తేదీన తెనాలిలో బీసీ హక్కుల కోసం నిర్వహించే చైతన్య ర్యాలీని విజయవంతం చేయాలన్నారు.



బీసీలకు కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర యువజన సంఘం అద్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ జనవరి 7 వ తేదీ ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ వ్యవసాయమార్కెట్ యార్డు నుండి చినరావూరు పార్కు వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో బీసీ నాయకులు ఉప్పాల రాజశేఖర్,కొల్లూరు హనుమత్,సింహాద్రి,అశోక్,మేడిబోయిన గంగాయాదవ్,కందుల సాంబశివరావు,మోర్ల శ్రీను,పరిశా వెంకటరమణ,పరిచా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ట్యాబులను సక్రమంగా వినియోగించుకుని పరిజ్ఞానాన్ని పెంపోందించుకోవాలి

**కొల్లిపర,డిసెంబరు 28 ప్రభాతవార్త:**


విద్యార్థులు తల్లిదండ్రులను..గురువులను గౌరవించటం అలవర్చుకోవటంతో పాటు ట్యాబులను సక్రమంగా వినియోగించుకుని సబ్జెక్టులపై మరింత పరిజ్ఞానాన్ని పెంపోందించుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయుడు గణేష్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో



పెట్టుకుని నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌళిక వసతులు కల్పించనునట్లు చెప్పారు.ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు.గ్లోబలైజేషన్ ద్వారా అన్ని రంగాల్లో పోటీ పెరిగిందని..సాంకేతికతతో కూడిన విద్య అవసరమన్నారు.ప్రభుత్వం సాంకేతికత పరిజ్ఞానంతో విద్యనందించాలనే ఉద్దేశంతో ఎనిమిదో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి రూ.33 విలువైన ట్యాబ్‌లను అందిస్తున్నట్లు చెప్పారు.ట్యాబ్ విలువ రూ.15 వేలు 500 ఉండగా అందులో సుమారు రూ.16 వేలు 500 విలువ చేసే బైజూస్ యూప్ ఇన్‌స్టాల్ చేసి ఉందన్నారు.తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.పిల్లలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు.అనంతరం మండలంలో 8 వ తరగతి చదువుతున్న 341 మంది విద్యార్థులకు,50 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను స్థానిక నేతలతో కలసి పంపిణీ చేస్తారు.కార్యక్రమంలో ఎంఇఓ వెంకటేశ్వర్లు,ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ రాధిక,మండల ఉపాద్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాద్యక్షుడు అన్నవరపు రమేష్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపియుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**అచ్చంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** యుటిఎఫ్ అచ్చంపేటశాఖ ఆధ్వర్యంలో స్దానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం ఏపియుటిఎఫ్ నూతన సంవత్సర డైరీ,



క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండల విద్యాశాఖాధికారి వి.రాజశేఖర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి యు.రాజశేఖర్, గౌరవ అధ్యక్షులు టి.శౌరిరెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ప్రకాష్‌రావు, ఎస్.కె.ఖాజావలి, సహాధ్యక్షులు కృపాసాగర్, సీనియర్ యుటిఎఫ్ కార్యకర్తలు రాజారావు, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, గౌసియాబేగం, నాగదుర్గా, ఝాన్సీరాణి, తనూజ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# వివిఐటి అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రదానం

**పెదకాకాని, డిసెంబర్28, ప్రభాతవార్త:**

వివిఐటి కళాశాలలోని సైన్స్ అండ్ హ్యుమానిటీస్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకురాలు చల్లా మాధవి లైబ్రరీ అండ్ ఇన్‌ఫర్మేషన్ సైన్స్ నందు చేసినపరిశోధనలుకుగాను ద్రవిడియన్ యూనివర్శిటీ కుప్పం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్



తెలిపారు,ఇంజనీరింగ్ కళాశాలలకుచెందిన గ్రంధాలయాలలో వసతులు,సేవలు వినియోగదారులు అంచనా మరియు అవగాహన అను అంశంపై ద్రవిడియన్ యూనివర్శిటిలో ప్రొఫెసర్ డా॥ఎమ్ దొరస్వామి పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనా పత్రాలకుగానుడాక్టరేట్ పోందినట్లు తెలిపారు.మాధవి ని వివిఐటి అధ్యాపకులు అభినందిచారు.

## వన్డే ప్రపంచకప్ జట్టును నడిపించేది

# రోహిత్, పాండ్యలే



### సీనియర్ క్రికెటర్ దినేశ్ కార్తిక్

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో టి20, వన్డే సిరీస్‌లతో టీమిండియా 2023వ సంవత్సరాన్ని ప్రారంభించనుంది. ఇప్పటికే భారత జట్టును బిసిసిఐ ప్రకటించిన విషయం తెలిసిందే. టి20లకు హార్దిక్ పాండ్యా నాయకత్వం వహిస్తాడు. రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ గాయం కారణంగా పొట్టి సిరీస్‌కు అందుబాటులో ఉండటం లేదు. అయితే లంకతో వన్డే సిరీస్‌కు మాత్రం రోహిత్ వచ్చేస్తాడు. అసలే వచ్చే ఏడాది భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2023 టోర్నమెంట్ జరగనుంది. కెప్టెన్ రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా ప్రతి మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకోకుండా ఆడనుంది. ఈ క్రమంలో వరల్డ్ కప్‌లో పోటీపడే భారత జట్టుకు రోహిత్ శర్మ డిప్యూటీగా హార్దిక్ ఉంటాడని సీనియర్ క్రికెటర్ దినేశ్ కార్తిక్ అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే కెప్టెన్సీ సామర్థ్యం ఏంటో హార్దిక్ పాండ్య నిరూపించుకొన్నాడని, తప్పకుండా రోహిత్ తర్వాత అతడే సారథి అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కార్తిక్ తెలిపాడు. ఈ ఏడాది చాలామంది ఆటగాళ్లు కెప్టెన్లుగా వ్యవహరించారు. అయితే అందరిలోకెల్లా పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య తానేంటో నిరూపించుకొన్నాడు. ఐపిఎల్‌లో గుజరాత్‌ను విజేతగా నిలిపాడు. అందుకే రోహిత్ శర్మ తర్వాత వైట్‌బాల్ క్రికెట్‌కు నాయకుడిగా అయ్యే అవకాశాలు కెఎల్ రాహుల్ కంటే హార్దిక్ పాండ్యకే ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే వైస్ కెప్టెన్సీ రేసులో కెఎల్‌తో పాండ్య పోటీ పడుతున్నాడు. ప్రపంచకప్ జట్టుకు తప్పకుండా రోహిత్‌కు డిప్యూటీగా పాండ్యనే ఉంటాడు. హార్దిక్ ప్రదర్శన కూడా అత్యుత్తమ స్థాయిలో ఉంది అని డికె వెల్లడించారు. రాహుల్ ద్రవిడ్ ప్రధాన కోచ్‌గా వచ్చిన తర్వాత భారత్ జట్టుకు చాలా మంది కెప్టెన్లుగా వ్యవహరించారు. రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడం లేదా ఒకేసారి రెండు సిరీస్‌లు ఉన్న సందర్భంలో ఇలా జరిగింది. ఆసియాకప్, టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో రోహిత్ ఎక్కువగా టి20 సిరీస్‌లకు నాయకత్వం వహించాడు. శ్రీలంక వంటి జట్టుతో వన్డేలు ఆడినప్పుడు శిఖర్ ధావన్ సారథ్యం చేపట్టాడు. ఇలా ఒకే ఏడాది ధావన్, హార్దిక్, రిషభ్ పంత్, కెఎల్ రాహుల్ కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తించారు. అయితే విభిన్నంగా ప్రయోగాలు చేయడం పెద్ద టోర్నీల్లో టీమిండియా విఫలం కావడానికి ప్రధాన కారణమైందని క్రీడా విశ్లేషకులు అంచనా వేశారు. దీంతో రాబోయే ఆసియా కప్, వన్డే ప్రపంచకప్ వరకు ఎలాంటి ప్రయోగాలు చేపట్టకూడదని అభిమానులు ఆశిస్తున్నారు.

## ఐపిఎల్‌లో రాణించినా ట్రోఫీ నెగ్గని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

### జట్టు ముందున్న ప్రధాన సమస్య బౌలింగ్: ఆకాష్ చోప్రా

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో ఎంత బాగా రాణించినా ఇప్పటివరకు ట్రోఫీ నెగ్గని జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. ఈ జట్టు ముందు ఇప్పుడు కూడా ఒక ప్రధాన సమస్య కనిపిస్తోంది. అదే బౌలింగ్. గత మూడు సీజన్లలలో వరుసగా ఐపిఎల్ నాకౌట్స్ చేరిన ఆర్సీబి ఒక్కసారి కూడా ట్రోఫీ నెగ్గలేదు. గతేడాది చాలా మంది ఆటగాళ్ల ఫామ్‌లో లేకున్నా క్వాలిఫైయర్ 2 చేరింది. కానీ ఆ మ్యాచ్‌లో రాజస్థాన్ చేతిలో ఓడింది. వచ్చే యేడాది ఆర్సీబీ ముందు ఉన్న ప్రధాన సమస్య బౌలింగ్ విభాగంలో లోపమేనని మాజీ దిగ్గజంఆకాష్ చోప్రా చెప్పాడు. ఆర్సీబి హోం గ్రాండ్ అయిన చిన్నస్వామి స్టేడియం పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ రాణించే బౌలర్లు బెంగళూరు వద్ద లేరని చోప్రా అభిప్రాయపడ్డాడు. ఆర్సీబి దగ్గర ఆరో బౌలింగ్ ఆప్షన్ ఉండాలి. లేదంటే చిన్నస్వామి స్టేడియంఅ జట్టు బౌలింగ్ విభాగంపై దయ చూపించదు. అక్కడ చాలా కష్టపడాల్సి వస్తుంది. గతంలో దుబాయ్, యూఎఇ మైదానాల్లో ఆర్సీబికి ఇది పెద్ద సమస్య కాలేదు. కానీ చిన్నస్వామి స్టేడియంలో ఇది చాలా పెద్ద సమస్య అని స్పష్టం చేశాడు. అలాగే ఆసీస్ స్టార్ పేసర్ జోష్ హాజీల్‌వుడ్ ఈ సారి ఐపిఎల్ ఆరంభంలో కొన్ని మ్యాచ్‌లకు దూరం అవుతున్నాడు. ఈ విషయాన్ని గుర్తుచేసిన ఆకాష్ చోప్రా అతని స్థానాన్ని తాజాగా కొనుగోలు చేసిన రీస్ టాప్లేతో ఆర్సీబీ భర్తీ చేయడానికి ప్రయత్నించాలని చెప్పాడు. అంతేకానీ డేవిడ్ విల్లేతో హాజిల్‌వుడ్ స్థానాన్ని భర్తీ చేయడం, అదీ ముఖ్యంగా చిన్నస్వామి స్టేడియంలో సాధ్యం కాదని అభిప్రాయపడ్డాడు. పేసర్లతో పాటు షాబాజ్ అహ్మద్, వానిందు హసరంగ మీదనే ఆధారపడినా కూడా ఆర్సీబీకి కష్టాలు తప్పవన్నాడు. హర్షల్ పటేల్, మహ్మద్ సిరాజ్‌కు కూడా చిన్నస్వామి స్టేడియంలో అంత గొప్ప రికార్డు లేదు. లంక ప్రీమియర్‌లీగ్ చూస్తే హసరంగ కూడా భారీగా పరుగులు సమర్పించుకుంటాడని కనిపిస్తోంది. ఇక చిన్నస్వామి వంటి స్టేడియంలో షాబాజ్ తన కోటా ఓవర్లు వేస్తాడా? అనేది అనుమానమే. అప్పుడు ఈ సమస్యను తీర్చడం కోసం మహిపాల్ లోమ్రోర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే గ్లెన్ మాక్స్‌వెల్ చేత కూడా బౌలింగ్ చేయించాలి. అయితే చిన్నస్వామి స్టేడియంలో బౌలర్లు ఎక్కువ లెంగ్త్ డెలివరీలు వేసే అవకాశం ఉండదు. ఎందుకంటే అది పూర్తిగా బ్యాటింగ్ పిచ్ అని చప్రా వివరించాడు.

ఆట




# సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌కు కెప్టెన్సీ

### ఐసిసి రూల్స్ తెలియక మరోసారి నవ్వుల పాలైన పాక్ ఆటగాళ్లు!

**కరాచీ:** ఐసిసి రూల్స్ తెలియక పాకిస్థాన్ ఆటగాళ్లు మరోసారి నవ్వుల పాలయ్యారు. సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌తో కెప్టెన్సీ చేయించబోయి పరువు తీసుకున్నారు. న్యూజిలాండ్‌లో జరుగుతున్న తొలి టెస్ట్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ మూడో రోజు ఆటలో పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ అనారోగ్యం కారణంగా మైదానంలోకి రాలేదు. ఈ టెస్టుకు పాక్ వైస్ కెప్టెన్‌ను ప్రకటించకపోవడంతో జట్టును ఎవరు నడిపించాలనే విషయంలో సందిగ్ధత నెలకొంది. బాబర్ స్థానంలో జట్టులోకి వచ్చిన సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. కానీ ఎంసిసి రూల్ 24.1.2 ప్రకారం సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ మైదానంలో అధికారిక కెప్టెన్‌గా వ్యవహరించలేడు. దీంతో పాకిస్థాన్ తాత్కాలికంగా కెప్టెన్సీ బాధ్యతలను సర్ఫరాజ్ ఖాన్‌కు అప్పగించింది. నౌమన్ అలీ బౌలింగ్‌లో డెవాన్ కాన్వే ఎల్బీ కోసం అప్పీల్ చేయగా అంపైర్ తిరస్కరించాడు. దీంతో డిఆర్‌ఎస్ కోసం రిజ్వాన్‌తో మాట్లాడకుండానే సర్ఫరాజ్ థర్డ్ అంపైర్‌కు అప్పీల్ చేశాడు. బాబర్ గైర్హాజరీలో జట్టును సర్ఫరాజ్ ముందుకు నడిపాడని రిజ్వాన్‌కు పగ్గాలు అప్పగించలేదని ఈ విధంగా పాక్ మేనేజ్‌మెంట్ క్లారిటీ ఇచ్చింది. టీ20 ప్రపంచకప్‌లోనూ ఇలానే రూల్స్ తెలియక పాక్ ఆటగాళ్లు మూల్యం చెల్లించుకున్నారు. భారత్‌తో జరిగిన మ్యాచ్ ఆఖరి ఓవర్లో అంపైర్ నోబాల్ నిర్ణయాన్ని తప్పుబట్టడం తర్వాత డెడ్ బాల్ ఇవ్వాలని కోరడం దాని కోసం నానా యాగీ చేయడం అందరిని విస్మయానికి గురి చేసింది. నోబాల్ అనంతరం కోహ్లీ క్లీన్ బౌల్డ్ అవ్వగా భారత ఆటగాళ్లు పరుగు తీయగా పాక్ ఆటగాళ్లు వ్యతిరేకించారు. చివరకు తప్పు తెలుసుకుని సైలెంట్ అయిపోయారు. కరాచీ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్, అఘా సల్మాన్ శతకాలు చేయడంతో పాకిస్తాన్ 438 పరుగులు చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ ధీటుగా బదులిస్తోంది. టామ్ లాథమ్ సెంచరీతో చెలరేగగా డేవాన్ కాన్వే తృటిలో శతకం చేజార్చుకున్నాడు. క్రీజులో కేన్ విలియమ్సన్‌తో పాటు టామ్ బ్లండెల్ ఉన్నాడు. టీ బ్రేక్ సమయానికి 101 ఓవర్లలో 4 వికెట్లకు న్యూజిలాండ్ 356 పరుగులు చేసింది. కివీస్ ఇంకా 82 పరుగుల వెనుకంజలో ఉంది.

## ధోనీ కూతురు జీవాకు లియోనల్ మెస్సీ స్పెషల్ గిఫ్ట్!





**న్యూఢిల్లీ:** ఫుట్‌బాల్ దిగ్గజం, ఫిఫా ప్రపంచకప్ విజేత, ఆల్‌టైమ్ గ్రేట్ లియోనెల్ మెస్సీ టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ కూతురు జీవాకు ప్రత్యేక బహుమతి అందచేశాడు. ఖతర్ వేదికగా జరిగిన ఫిఫా ప్రపంచకప్‌ను గెలిచి కెరీర్‌ను సార్థకం చేసుకున్న మెస్సీ ప్రస్తుతం ఆ సంతోషంలో మునిగి తేలుతున్నాడు. ఈ సంతోషంలో మెస్సీ తన అభిమానులు, ఫాలోవర్లను మాత్రం మరచిపోలేదు. ఇక భారత్‌లోనూ అతనికి పెద్ద సంఖ్యలో ఫ్యాన్స్ ఉన్న విషయం తెలిసిందే. ధోనీ, కోహ్లీ లాంటి క్రికెటర్లు కూడా అతన్ని ఫాలో అవుతుంటారు. ఈ నేపథ్యంలో ధోనీ కూతురు జీవాకు మెస్సి తాను సంతకం చేసిన అర్జెంటీనా జెర్సీని పంపి తన ప్రేమను చాటుకున్నాడు. ఆ జెర్సీని ఇన్‌స్టాలో పోస్టుచేసిన జీవా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యింది. ఆ జెర్సీపై జీవా కోసం' అని రాసి దాని కింద మెస్సీ సంతకం చేశాడు. గతంలో కూడా మెస్సీ బిసిసిఐ సెక్రటరీ జైషాకు ఇలాంటి జెర్సీనే పంపిన విషయాన్ని స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారుతున్నాయి. ధోనికి క్రికెట్‌తో పాటు ఫుట్‌బాల్ అంటే కూడా చాలా ఇష్టం. క్రికెట్ ప్రారంభించడానికంటే ముందు ధోనీ ఫుట్‌బాల్ ఆడేవాడని గతంలో స్వయంగా అతడే పలు ఇంటర్వ్యూలలో తెలిపాడు. తండ్రి వలె జీవాకు కూడా ఫుట్‌బాల్ అంటే ఇష్టమేనట. ఇక ఫిఫా ప్రపంచకప్ విషయానికొస్తే ఫైనల్లో మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనా 4,2 తేడాతో ఫ్రాన్స్‌ను షూటౌట్‌లో చిత్తు చేసింది. నిర్ణీత సమయం, ఎక్స్‌ట్రా టైమ్‌లో ఇరు జట్లు 3,3తో గోల్స్ సమం చేయడంతో మ్యాచ్ ఫలితాన్ని షూటౌట్ ద్వారా తేల్చారు. షూటౌట్‌లో అర్జెంటీనా నాలుగు గోల్స్ చేయగా ఫ్రాన్స్ రెండు గోల్స్ మాత్రమే చేసింది. దీంతో మెస్సీ అండ్ కో. విశ్వ విజేతగా నిలిచింది. కెరీర్‌లో లోటుగా ఉన్న ప్రపంచకప్ మెస్సీ ఖాతాలో చేరింది.

## వాణిజ్యం

# బ్యాంకుల్లో తగ్గిన మొండి బకాయిలు

**ముంబై, డిసెంబరు 28:** భారత్ బ్యాంకుల స్థూల మొండిబకాయిలు సెప్టెంబర్ 2022 నాటికి 5శాతానికి తగ్గాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నివేదిక ఒకటి తెలిపింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో గరిష్టస్థాయికి చేరిన స్థూల మొండి బకాయిలు అటు తర్వాత క్రమంగా దిగి వచ్చాయి. 2022 మార్చిలో ఇది 5.8 శాతానికి తగ్గింది. చెల్లింపుల్లో వైఫల్యాలు తగ్గడం, రికవరీలు మెరుగు పడడం, బకాయిల మాఫీ వంటి అంశాలు స్థూల మొండి బకాయిలు తగ్గడానికి కారణం. ప్రస్తుతం బ్యాంకింగ్ ఒడుదుడుకులను తట్టుకొని నిలబడుతోంది. రుణ నాణ్యత పెరిగింది. మూలధన నిల్వలు పటిష్టంగా ఉన్నాయి. అయితే వడ్డీరేట్ల పెరుగుల, ఆర్థిక మందగమనం వంటి అంశాలు బ్యాంకింగ్ రంగంపై కొంత ప్రతికూల ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. రుణ వృద్ధిరేటు మరెంతో మెరుగుపడాల్సి ఉంది. రుణ పునర్వ్యవస్థీకరణ మొత్తంగా 1.1శాతం పెరిగితే, బడా రుణ గ్రహీతలకు సంబంధించి ఇది 0.5శాతంగా ఉంది. వ్యక్తిగత రుణాలు, చిన్న వ్యాపారాలకు సహాయం చేయడానికి సంబంధించి ప్రవేశపెట్టిన రుణ పునర్వ్యవస్థీకరణ స్కీమ్‌ల వల్ల తగిన ప్రయోజనాలు ఒనగూరుతున్నాయి. దేశీయంగా బ్యాంకుల స్థూల 2020-21లో ప్రైవేట్ బ్యాంకుల జీఎన్‌పిఎలు 0.2శాతం ఉంటే, 2021-22లో 0.5శాతానికి చేరాయి.



బ్యాంకింగ్‌లో 2021-22 నుంచి యూ టర్న్ తీసుకుంది. 2015-16 నుంచి 2019-20 వరకూ వరుసగా ఐదు సంవత్సరాలలో బ్యాంకింగ్ మొత్తంగా నష్టాలను నమోదు చేసుకుంది. 2017-18లో అత్యధికంగా రూ.85,370 కోట్ల నష్టం చోటు చేసుకుంది. తర్వాత స్థానాల్లోకి వెళితే, 2018-19లో రూ.66,636 కోట్లు, 2019-20లో రూ.25,941 కోట్లు, 2015-16లో రూ.17,993 కోట్లు, 2016-17లో రూ.11,389 కోట్లు బ్యాంకింగ్ నష్టాల బాట నడిచింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల మొత్తం లాభం రూ.66,539కోట్లు. 2020-21 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ.31,816 కోట్లు ఈ పరిమాణం రెట్టింపునకుపైగా పెరిగింది. 2022-23 మొదటి ఆరు నెలల్లో బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్‌లో మంచి పురోగతి నెలకొంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల మొండి బకాయిల కట్టడికి తీసుకున్న చర్యల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల నికర లాభంతో పోలిస్తే ఇది 50శాతం పెరిగి రూ.25,685 కోట్లుగా నమోదయింది. తొలి త్రైమాసికంలో మొత్తం 12ప్రభుత్వరంగ బ్యాంకుల బ్యాంకింగ్ రంగం లాభాలు గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 9.2 శాతం పెరిగాయి.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం తీవ్ర ఒడుదుడుకుల్లో కొనసాగి, చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే కోలుకు న్నాయి. కానీ వెంటనే కొనుగోళ్ల ఒత్తిడితో మళ్లీ పతనదిశలో కొనసాగాయి. ఇలా రోజంతా లాభనష్టాల మధ్య సూచీలు ఊగిసలాడాయి. గత రెండు రోజుల లాభాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారు. చివరికి సెన్సెక్స్ 17.15 పాయింట్ల నష్టంతో 60,910.28 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 9.80 పాయింట్లు నష్టపోయి 18,122.50 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొ రేషన్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, విప్రో, ఐటిసి, నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, హెడిఎఫ్‌సి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, యాక్సిస్‌బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటాస్టీల్, టాటామోటార్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.82 వద్ద నిలిచింది. శీలా ఫోమ్ తమ ప్రత్యర్థి సంస్థ కర్లాన్‌ను రూ.2వేల కోట్లకు కొనుగోలు చేయనుంది. దీంతో కంపెనీ షేరు బుధవారం 1.51శాతం పెరిగి 1,294 రూపాయల వద్ద నిలిచింది. బెస్ట్ స్మార్ట్ మీటరింగ్ పేరిట అదానీ ట్రాన్స్‌మిషన్ అనుబంధ సంస్థలను ప్రారంభించింది.

## టెలికం యూజర్లపై సైబర్ నేరగాళ్ల పంజా

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఇటీవలి కాలంలో వొడాఫోన్ ఐడియా యూజర్లకు 5జి సేవల పేరుతో మోసపూరిత ఎస్‌ఎంఎస్‌లు వస్తున్నాయి. ఇవి కంపెనీల నుంచి వచ్చాయనుకుంటే మోసపోవడానికి ఆస్కారం ఉంది. ఇప్పటి వరకు మన దేశంలో రిలయన్స్ జియో, భారతీఎయిర్‌టెల్ కంపెనీలే 5జి సేవలను అందిస్తున్నాయి. వొడాఫోన్ ఐడియా, బిఎస్ఎన్ఎల్ నుంచి ఈసేవలు ఇంకా మొదలు కాలేదు. జియో, ఎయిర్‌టెల్ కూడా కొన్ని పట్టణాల్లోనే 5జి సేవలను ఆఫర్ చేస్తున్నాయి. ఆయా పట్టణాల్లోని యూజర్లకు 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయంటూ జియో, ఎయిర్‌టెల్ సంక్షిప్త సందేశాలు పంపిస్తున్నాయి. అచ్చం ఇదే మాదిరి ఎస్ఎంఎస్‌లు వొడాఫోన్ ఐడియా యూజర్లకు కూడా వస్తున్నాయి.



వాట్సాప్‌కు కూడా ఈ సందేశాలు వస్తున్నాయి. ఈ లింక్ పంపించి, దానిపై క్లిక్ చేయడం ద్వారా 5జి సేవలను పొందవచ్చనే సమాచారం ఉంటోంది. ఆ లింక్‌పై క్లిక్ చేస్తే ఫోన్‌లోకి మాల్వేర్‌ను జొప్పించి సున్నితమైన సమాచారాన్ని నేరగాళ్లు తస్కరిస్తారు. బ్యాంకు ఖాతా తదితర వివరాలు వారి చేతికి వెళ్లాయంటే ఉన్నదంతా వేగంగా ఊడ్చేసే ప్రమాదం లేకపోలేదు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఎయిర్‌టెల్, జియో యూజర్లకు కూడా ఇలాంటి సందేశాలను పంపిస్తున్నారు. ఇప్పటి వరకు 5జి సేవలు ఇంకా చేరని పట్టణాల్లోని వారిని సందేశాలతో మోసగించేందుకు సైబర్ నేరస్థులు ప్రయత్నిస్తున్నారు. కనుక వొడాఫోన్ ఐడియా యూజర్లుకానీ, మరే ఇతర నెట్‌వర్క్ యూజర్లు అయినా సరే ఫోన్‌కు వచ్చే సందేశాలకు స్పందించకుండా ఉండడమే మేలు. అది అధికారికంగా కంపెనీ పంపించినసందేశమే అయినా పట్టించుకోవచ్చు. ఫక్షన్ సెట్టింగ్స్‌లోని నెట్‌వర్క్ ఆప్షన్‌లో ప్రిఫర్డ్ నెట్ వర్క్ టైప్ వద్ద 3జి, 4జి, 5జి ఆప్షన్లు కనిపిస్తాయి. 5జి సెలక్ట్ చేసుకుంటే కంపెనీ సేవలు అందుబాటులో ఉన్నదీ, లేనిదీ తెలుస్తుంది.

## స్టార్టప్స్‌లో విదేశీ పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఔత్సాహిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు, స్టార్టప్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో దేశీయ అంకుర సంస్థల్లోకి కొత్త యేడాదిలో భారీగా విదేశీ పెట్టుబడులు రాగలవని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పరిశ్రమలు, అంతర్గత వాణిజ్యం ప్రోత్సాహ విభాగం కార్యదర్శి అనురాగ్ జైన్ ఈ విషయం తెలిపారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా ఉందని, మన అంకుర సంస్థల పనితీరును బట్టి చూస్తే త్వరలోనే అంతర్జాతీయగా అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గుర్తింపు పొందిన స్టార్టప్స్ సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. స్టార్టప్స్ ఫండ్ ఆఫ్‌ఫండ్స్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ పథకాలను మంచి ఆదరణ ఉంటోంది అని జైన్ పేర్కొన్నారు. ప్రభుత్వం సరళతరమైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానాన్ని పాటిస్తుండడం కూడా అంకుర సంస్థల్లోకి మరిన్ని పెట్టుబడులు రావడానికి దోహదపడనుందని ఆయన చెప్పారు. మరోవైపు ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని వినియోగించుకునేందుకు అంతర్జాతీయ సంస్థలు కూడా ఆసక్తిగా ఉన్నాయని జైన్ తెలిపారు. పలు గ్లోబల్ సంస్థలు తమ తయారీ కార్యకలాపాలను భారత్‌కు మార్చుకునే యోచనలో ఉన్నాయని ఆయన వివరించారు. 14 రంగాల్లో పిఎల్ఐ స్కీములతో రూ.2.74 లక్షల కోట్ల పెట్టుబడులు రాగలవని అంచనా వేస్తున్నట్లు జైన్ చెప్పారు. ఎలక్ట్రానిక్స్ తయారీ, ఫార్మా, టెలికం, ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైన రంగాలు పెట్టుబడులు, ఉత్పత్తి, విక్రయాలు, ఉద్యోగాల కల్పనలో కీలకంగా ఉంటున్నాయని ఆయన తెలిపారు. దేశీయంగా నవకల్పనలు, అంకుర సంస్థలు, స్టార్టప్ వ్యవస్థలోకి ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం 2016 జనవరి 16న స్టార్టప్ ఇండియా ప్రణాళికను ఆవిష్కరించింది. గణాంకాల ప్రకారం నవంబరు 30 వరకూ దీని కింద 84వేలకుపైగా అంకుర సంస్థలు గుర్తింపు పొందాయి. ఇక స్టార్టప్‌లకు వివిధ దశల్లో అవసరమైన ఆర్థిక తోడ్పాటును అందించేందుకు కేంద్రం ఎఫ్ఎఫ్ఎస్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్, రుణ హామీ పథకం మొదలైనవి అమలు చేస్తోంది. ఎఫ్ఎఫ్ఎస్ కింద 93 ప్రత్యామ్నాయ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ 773 స్టార్టప్స్‌లోకి పెట్టుబడులు పెడుతున్నాయి.



## బ్యాంకు లాకర్ నిబంధనల్లో మార్పులు

**ముంబై, డిసెంబరు 28:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం కొత్త యేడాది నుంచి లాకర్ల నిబంధనలను బ్యాంకులు మార్చేస్తున్నాయి. ఇప్పటికే లాకర్ సదుపాయం ఉపయోగించుకుంటున్న ఖాతాదారులకు బ్యాంకులు సందేశాలు పంపుతున్నాయి. లాకర్ ఒప్పందాన్ని మార్చుకోవాలని అందులో సూచిస్తున్నాయి. వాస్తవానికి ఈ యేడాది ప్రారంభంలోనే లాకర్ నిబంధనల్లో ఆర్‌బిఐ పలు మార్పులు సూచించింది. వాటి ప్రకారం నిబంధనల్లో మార్పులు చేసి, వచ్చే యేడాది ఫస్ట్ నుంచి అమల్లోకి తీసుకురావాలని బ్యాంకులు నిర్ణయించాయి. లాకర్ ఒప్పందంలో బ్యాంకులు ఎలాంటి అనైతిక షరతులు చేర్చడానికి వీల్లేదు. అదే సమయంలో బ్యాంకుల ప్రయోజనాలు దెబ్బ తీసేంత ఉదారత్వమూ పనికిరాదు. స్టాంప్ పేపర్‌పై లాకర్ ఒప్పందం జరగాలి. ఇందులో లాకర్ నియమ నిబంధనలు పొందుపరిచి, నకలు కాపీని వినియోగదారుడికి అందించాలి. ఒప్పందం తప్పకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఉండాలి. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకు బిల్డింగ్ కూలిపోవడం, తదితర ప్రమాదాలు జరిగినప్పుడు లాకర్‌కు వసూలు చేసిన ఫీజుకు వంద రెట్లు ఎక్కువ మొత్తాన్ని వినియోగదారుడికి చెల్లించాలి. లాకర్‌రూమ్‌లో కచ్చితంగా సిసిటివి కెమెరాలను అమర్చాలి. వాటి డాటాను 180 రోజుల పాటు జాగ్రత్త చేయాలి. లాకర్ తెరిచిన ప్రతిసారీ వినియోగదారుడికి ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ పంపాలి. మోసాలను అరికట్టేందుకు ఇది ఉపయోగపడుతుంది. కొత్తగా లాకర్ తీసుకునే వినియోగదారుడికి నుంచి మూడేళ్ల అద్దె, ఇతర ఖర్చులకు సమానమైన మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని బ్యాంకులు కోరవచ్చు. అయితే ఇది తప్పనిసరి కాదు. ఇప్పటికే లాకర్ సదుపాయం ఉపయోగిస్తున్న వినియోగదారుడి నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. లాకర్ తీసుకున్న వినియోగదారుడు మరణించిన సందర్భంలో మరణ ధ్రువీకరణ పత్రం తీసుకుని, నామినీకి లాకర్‌లోని వస్తువులను అప్పగించవచ్చు.



## ప్రభుత్వ రుణ భారం రూ.147 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** కేంద్ర ప్రభుత్వ మొత్తం రుణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికం చివరి నాటికి రూ.147.19 లక్షల కోట్లకు పెరిగిందని ఆర్థిక శాఖ తాజా గణాంకాలు వెల్లడించాయి. జూన్ త్రైమాసికం ముగిసేనాటికి ఈ పరిమాణం 145.72 లక్షల కోట్లు. అంటే మొదటి త్రైమాసికం నుంచి రెండవ త్రైమాసికానికి ప్రభుత్వ రుణభారం ఒకశాతం పెరిగింది. మొత్తం రుణ భారంలో సెప్టెంబర్ ముగిసే నాటికి పబ్లిక్ డెట్ వాటా 89.1 శాతం. జూన్ 30 నాటికి ఈ విలువ 88.3 శాతం. దీని పరిధిలోకి వచ్చే డేటెడ్ సెక్యూరిటీల్లో 29.6శాతం మేర ఐదు సంవత్సరాల కన్నా తక్కువ కాల పరిమితిలో మెచ్యూర్ అవడానికి సంబంధించినది. డేటెడ్ సెక్యూరిటీల ద్వారా ప్రభుత్వం రెండవ త్రైమాసికంలో సమీకరించాల్సిన నోటిఫై మొత్తం రూ.4,22,000 కోట్లు కాగా, సమీకరించింది రూ.4,06,000 కోట్లు. రీపేమెంట్లు రూ.92,371.15 కోట్లు. కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీల్లో కమర్షియల్ బ్యాంకుల వెయిటేజ్ సెప్టెంబర్ 38.3 శాతం ఉంటే, జూన్ త్రైమాసికానికి ఈ రేటు 38.04 శాతంగా ఉంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో బ్యాంకుల్లో ప్రభుత్వం చేసిన మొత్తం రీకేపిటలైజేషన్ పరిమాణం మొత్తం రూ.2,90,600 కోట్లు. ప్రైవేట్ రంగ బ్యాంకుగా వర్గీకరణ జరిగిన ఐడిబిఐ బ్యాంకుకు రీకేపిట లైజేషన్ విలువ రూ.4,557 కోట్లు. 2021 సెప్టెంబరు 24 నాటికి భారత్ విదేశీ మారకద్రవ్య నిల్వల పరిమాణం 638.64 బిలియన్ డాలర్లు అయితే, 2022 సెప్టెంబర్ 30 నాటికి ఈ విలువ 532.66 బిలియన్ డాలర్లకు తగ్గాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14